కొమ్ము శ్రీనివాస్ 9666 023180, 8096 660656

తెలంగాణ

# తెలుగు-వెలుగు

తెలుగు జాతీయ దినపత్రిక

ప్రతిక్షణం ప్రజల పక్షం




సంపుటి :03, సంచిక :15 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, సోమవారం ఏప్రిల్ 28, 2025, పేజీలు -12, వెల -5/-

%Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur



## తెలంగాణకు విలన్ నంబర్-1

# కాంగ్రెస్సే

- ఆపరేషన్ కగార్‌ను ఆపండి - కేంద్రానికి కేసీఆర్
- వచ్చేది బీఆర్ఎస్సే - వేధిస్తున్న ప్రతి పోలీస్ లెక్క తెలుస్తాం: కెసిఆర్
- బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు జన ప్రభంజనం
- నాడైనా, నేడైనా తెలంగాణకు నంబర్ వన్ విలన్ కాంగ్రెస్ : కెసిఆర్
- ఏడాది దాటినా ఏం చేస్తున్నారు.. సర్కారుపై కేసీఆర్ ఫైర్
- రేవంత్ రెడ్డి పేరు ఎత్తకుండా కేసీఆర్ ప్రసంగం

**ఎల్కతుర్తి, వరంగల్,ఏప్రిల్ 27(తెలుగు వెలుగు):** తెలంగాణ రాష్ట్రానికి కాంగ్రెస్ పార్టీ విలన్ నంబర్ 1 అని భారాస అధినేత కేసీఆర్ అన్నారు. 1956లో బలవంతంగా ఆంధ్రతో కలిపింది జవహర్‌లాల్ నెహ్రూ అయితే, 1969లో తెలంగాణ ఉద్యమం వస్తే..మళ్లీ కాంగ్రెస్ పార్టీ నిరంకుశంగా అణచివేసిందని విమర్శించారు. అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడైనా తెలంగాణకు మొదటి విలన్ కాంగ్రెస్ పార్టీయేనని వ్యాఖ్యానించారు. భారాస రజతోత్సవ వేడుకల సందర్భంగా హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో కేసీఆర్ పాల్గొన్నారు. తొలుత జమ్ముకశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపంగా నిమిషం పాటు మౌనం పాటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... వలసవాదుల విషకౌగిలిలో నలిగిపోతున్న నా భూమికి విముక్తి కల్పించాలనే లక్ష్యంతో ఒక్కడినే బయల్దేరానని అన్నారు. ప్రత్యేక తెలంగాణ కోసం బయల్దేరిన సమయంలో కొందరు వెటకారం చేశారని, అన్నింటినీ అధిగమించి పోరాడి తెలంగాణను సాధించానని చెప్పారు. ప్రజలు దీవిస్తే పదేళ్లపాటు ధగధగలాడే తెలంగాణను తయారు చేసుకున్నామన్నారు. ''1969లో మూగబోయిన తెలంగాణ ఉద్యమానికి మళ్లీ జీవం పోశాను. కొండా లక్ష్మణ్ బాపూజీ నివాసమైన జలదృశ్యం వేదికగా తెరాస ఆవిర్భావం జరిగింది. ఉద్యమ జెండాను దించితే నన్ను రాళ్లతో కొట్టి చంపమని ఆనాడు చెప్పాను. 60 ఏళ్ల సమైక్య పాలనలో తెలంగాణ ప్రజలు ఎన్ని బాధలు పడ్డారో నాకు తెలుసు. ఆనాడు కాంగ్రెస్, తెదేపాలో ఉన్న నేతలు పదవుల కోసం పెదాలు మూసుకొని కూర్చున్నారు. శాసనసభలో తెలంగాణ అనే పదమే ఉపయోగించవద్దని రూలింగ్ ఇచ్చారు. తెరాస ఏర్పాటు తర్వాత మలిదశ ఉద్యమం ఉద్ధృతమైంది. సాగరహారం, వంటావార్పు, సకలజనుల సమ్మె వంటి కార్యక్రమాలతో ఉద్యమాన్ని ఉద్ధృతం చేశాం''' సాధించుకున్న తెలంగాణలో ప్రజలు దీవించి పదేళ్లపాటు అవకాశమిస్తే.. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాం.

వివరాలు 2లో



## ప్రతీ భారతీయుడి రక్తం మరిగిపోతుంది: ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 27(తెలుగు వెలుగు):** పహల్గామ్ ఉగ్రదాడిపై మరోసారి ప్రధాని మోడీ కీలక వ్యాఖ్యలు చేశారు. మన్ కీ బాత్ 121వ ఎపిసోడ్‌లో ఉగ్రదాడిని ప్రస్తావిస్తూ.. దేశాన్ని, ప్రపంచాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. కాశ్మీర్ లో జరుగుతున్న అభివృద్ధిని ఓర్వలేక.. దాన్ని నాశనం చేయడానికి శత్రువులు ప్రయత్నించారని చెప్పారు. ఉగ్రదాడిపై అంతా అగ్రహంతో రగిలిపోతున్నారని అన్నారు. ప్రతీ భారతీయుడి రక్తం మరిగిపోతుందని.. ఉగ్రవాదులకు ధీటైన సమాధానం ఇస్తామని హెచ్చరించారు. ఉగ్రవాదంపై పోరాటంలో అన్ని పౌరుల ఐక్యత అత్యంత ముఖ్యమైందని.. కష్టకాలంలో దేశం మొత్తం ఏకతాటిపై నిలిచిందన్నారు. ఈ పోరాటంలో భారత లోని 1.4 బిలియన్ల ప్రజలకు ప్రపంచం అండగా నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కాశ్మీర్‌లో శాంతి తిరిగి వస్తోందని, పర్యాటకుల సంఖ్య పెరుగుతోందని, అభివృద్ధి పనుల్లో పురోగతి ఉందని మోడీ అన్నారు. కాగా, ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిలో 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయారు.

## స్మితా సబర్వాల్‌తో సహా 20 మంది ఐఏఎస్‌లకు స్థానచలనం




## కాల్పుల విరమణకు కేంద్రాన్ని

# ఒప్పించండి

### - రేవంత్‌ను కోరిన శాంతి చర్చల కమిటీ



**హైదరాబాద్,ఏప్రిల్ 27(తెలుగు వెలుగు):** మావోయిస్టులతో కేంద్రం చర్చలు జరిపేలా చొరవ తీసుకోవాలని సీఎం రేవంత్రెడ్డికి శాంతి చర్చల కమిటీ నేతలు విజ్ఞప్తి చేశారు. కాల్పుల విరమణకు కేంద్రాన్ని ఒప్పించాలని సీఎంను కోరారు. ఈ మేరకు శాంతిచర్చల కమిటీ కన్వీనర్ జస్టిస్ చంద్రకుమార్ సీఎంకు వినతిపత్ర అందజేశారుదీనిపై స్పందించిన సీఎంరేవంత్రెడ్డి.. నక్సలిజాన్ని తమ ప్రభుత్వం సామాజిక కోణంలోనే చూస్తుందన్నారు. శాంతి భద్రతల అంశంగా పరిగణించదని చెప్పారు.గతంలో నక్సలైట్లతో చర్చలు జరిపిన అనుభవం సీనియర్ నేత జానారెడ్డికి ఉంది.. ఈ అంశంపై సీనియర్ నేత జానారెడ్డి సలహాలు, సూచనలు తీసుకుంటాం.. మంత్రులతో చర్చించి ఒక నిర్ణయాన్ని తీసుకుంటామని తెలిపారుసిఎంను కలిసిన శాంతి చర్చల కమిటీ లో కన్వీనర్ జస్టిస్ చంద్రకుమార్, ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ అన్వర్ ఖాన్, దుర్గాప్రసాద్, జంపన్న, రవి చందర్ ఉన్నారు ముఖ్యమంత్రి ని కోరారు శాంతి చర్చల కమిటీ నేతలు. ముఖ్యమంత్రికి వినతిపత్రం అందజేశారు .

## రాష్ట్ర నూతన సీఎస్‌గా

# రామకృష్ణారావు



**హైదరాబాద్,ఏప్రిల్ 27(తెలుగు వెలుగు):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శిగా కె. రామకృష్ణా రావు నియమితుల య్యారు. దీనికి సంబంధించి ఉత్తర్వులు జారీ అయ్యాయి. కాగా, 1989 బ్యాచ్‌కు చెందిన ప్రస్తుత సీఎస్ శాంతికుమారి 2021 జనవరి నుంచి సీఎస్‌గా

వివరాలు 2లో

## తెలంగాణకు వర్ష సూచన..

### - 22 జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్..!



**హైదరాబాద్,ఏప్రిల్ 27(తెలుగు వెలుగు):**తెలంగాణలో ఆదివా రం తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు 22 జిల్లాలకు ఆరెంజ్, ఏడు జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

వివరాలు 2లో

## కర్రెగుట్టల్లో భారీ సొరంగం



**ములుగు,ఏప్రిల్ 27(తెలుగు వెలుగు):** ఛత్తీస్‌గఢ్–తెలంగాణ సరిహద్దు కర్రెగుట్టల్లో ఆరోరోజూ భద్రతా దళాల కూంబింగ్ కొనసాగుతోంది. మావోయిస్టుల కోసం ఇక్కడి అడవుల్లో ముమ్మరంగా గాలింపు చేపడుతున్నారు. బలగాలు కర్రెగుట్టలను అన్నివైపుల నుంచి చుట్టుముట్టాయి. ఈక్రమంలో భద్రతా బలగాలు భారీ సొరంగాన్ని గుర్తించాయి. వెయ్యి మంది తలదాచుకు నేందుకు వీలుగా దీని నిర్మాణం ఉంది. లోపల పెద్ద మైదానంతో విశాలంగా ఉన్న సొరంగాన్ని గుర్తించారు. ఇందులో నీటి వసతి, ఇతర సౌకర్యాలు ఉన్నట్లు సమాచా రం. కొన్ని నెలల పాటు మావోయిస్టులు ఈ సొరంగంలోనే ఉన్నట్లు భద్రతా బలగాలు గుర్తించాయి. కొండల్లో పెద్ద సంఖ్యలో ఉన్న మావోయిస్టులు కూడా డీహైడ్రేషన్‌కు గుర య్యారని, వారి పరిస్థితి విషమంగా మారుతోందని భద్రతా బలగాలు అనుమానిస్తున్నాయి. మరోవైపు నిరంతరం జరుగుతున్న ఈ ఆపరేషన్ కారణంగా మావోయిస్టులు ఇప్పుడు ఆహారం కోసం ఇబ్బందులు పడుతూ ఉండొచ్చని చెబుతున్నారు.మావోయిస్టులు

వివరాలు 2లో

## రాష్ట్ర నూతన సీఎస్‌గా రామకృష్ణారావు

(మొదటి పేజీ తరువాయి)

వ్యవహరిస్తున్నారు. అయితే ఆమె పదవీ కాలం ఈ నెల 30న ముగియనుంది. తదుపరి సీఎస్‌గా రామకృష్ణారావు నియమితులయ్యారు. 1991 బ్యాచ్‌కు చెందిన రామకృష్ణ రావు ఆర్థికశాఖ స్పెషల్ సీఎస్ గా ఉన్నారు. 2016 ఫిబ్రవరి నుంచి ఆర్థిక శాఖలో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఆయన పదవీ కాలం ఈ ఏడాది ఆగస్టుతో ముగియనుంది.

## తెలంగాణకు వర్ష సూచన..

(మొదటి పేజీ తరువాయి)

ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలు వీస్తాయని హైదరాబాద్ ప్రాంతీయ వాతావరణ కేంద్రం హెచ్చరించింది.అలాగే, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని వాతావరణ కేంద్రం పేర్కొంది. సోమవారం నుంచి రాష్ట్రంలో రెండురోజుల పాటు పొడి వాతావరణం ఏర్పడుతుందని.. బుధవారం నుంచి రెండురోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వివరించింది.

## కర్రెగుట్టల్లో భారీ సొరంగం

(మొదటి పేజీ తరువాయి)

ప్రస్తుతం దాక్కున్న అన్ని కొండలను చుట్టుముట్టే వరకు ఈ ఆపరేషన్ కొనసాగించాలని ప్రభుత్వం, భద్రతా బలగాలు భావిస్తున్నాయి. ములుగు జిల్లా, వెంకటాపురం సరిహద్దును కేంద్రంగా చేసుకొని ఛత్తీస్‌గఢ్‌లోని కొత్తపల్లి మొదలు కొని భీమారంపాడు, కస్తూరిపాడు, చినఉట్లపల్లి, పెదఉట్లపల్లి, పూజారికాంకేర్, గుంజపర్తి, నంబి, ఎలిమిడి, నడిపల్లి, గల్గంలో ప్రధానంగా ఆపరేషన్ కొనసాగు తోంది. రుద్రారం పొడవునా ఉన్న కర్రెగుట్టలను తమ ఆధీనంలోకి తెచ్చుకునేందుకు వేల సంఖ్యలో బలగాలు జల్లెడపడుతూ కొండలపైకి చేరుకునే ప్రయత్నం చేస్తున్నాయి. అతి కష్టం మీద శనివారం సాయంత్రం కొంతమేరకు ఎక్కగలిగిన బలగాలు మావోయిస్టులు తలదాచుకున్నట్లు భావిస్తున్న సొరంగాన్ని గుర్తించాయి. ఇప్పటివరకు ముగ్గురు మహిళా మావోయిస్టుల మృతదేహాలను, ఆయుధాలను, పెద్దఎత్తున పేలుడు సామగ్రిని స్వాధీనం చేసుకున్నామని పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించారు. భారీ సంఖ్యలో మావోయిస్టులు మృతి చెందినట్లుగా విస్తృత ప్రచారం సాగినప్పటికీ అధికారులు నిర్ధారించలేదు.

## కొడంగల్‌లో ఘోర రోడ్డు ప్రమాదం.. ముగ్గురు మృతి




**కొడంగల్,ఏప్రిల్ 27(తెలుగు వెలుగు):** వికారాబాద్ జిల్లా కొడంగల్‌లో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ఐనన్‌పల్లి వద్ద రెండు కార్లు కార్లు ఢీకొన్న ఈ ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. హైదరాబాద్‌లోని కూకట్‌పల్లికి చెందిన ముగ్గురు వ్యక్తులు కర్ణాటకలోని గనుగాపూర్ దత్తాత్రేయ స్వామి ఆలయానికి కారులో వెళ్లి తిరిగి వస్తుండగా.. చిట్టపల్లి–యాలమద్ది గ్రామాల మధ్య రహదారిపై బొలెరో వాహనం ఎదురుగా వచ్చి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురు మృతి చెందగా.. మృతదేహాలను కొడంగల్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## అత్యుత్సాహం.. బీఆర్ఎస్ సభకు వస్తున్న జనాలను అడ్డుకుంటున్న పోలీసులు

**ఎల్కతుర్తి, వరంగల్,ఏప్రిల్ 27(తెలుగు వెలుగు):**ఓరుగల్లు గడ్డ మీద ఎల్కతుర్తి వేదికగా కొనసాగుతున్న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు పోలీసులు ఆటంకాలు సృష్టిస్తున్నారు. అత్యుత్సాహం ప్రదర్శిస్తూ.. గులాబీ పండుగకు తరలివస్తున్న జనాలను పోలీసులు అడ్డుకుంటున్నారు. ఎల్కతుర్తికి వచ్చే నలు వైపులా దారులను పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ఎల్కతుర్తికి చేరుకునే మార్గాల్లో లారీలను అడ్డం పెట్టి.. బీఆర్ఎస్ సభకు తరలివస్తున్న ప్రజలకు ఆటంకం కలిగిస్తున్నారు. పోలీసుల వైఖరితో ఎటు చూసినా దాదాపు 12 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. దీంతో పోలీసుల తీరుపై తెలంగాణ ప్రజలు మండిపోతున్నారు. బీఆర్ఎస్ పార్టీకి వస్తున్న ఆదరణను చూసి కాంగ్రెస్ ప్రభుత్వం తట్టుకోలేకపోతుందని ప్రజలు మండిపడుతున్నారు.

# తెలంగాణకు విలన్ నంబర్-1 కాంగ్రెస్సే

(మొదటి పేజీ తరువాయి)

ప్రాజెక్టులు నిర్మించి సాగుభూమిని గణనీయంగా పెంచాం. మూడేళ్లలోనే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించాం. అద్భుతమైన తెలంగాణను నిర్మించుకున్నాం. పంజాబ్‌ను తలదన్నేలా పంటలు పండే రాష్ట్రాన్ని నిర్మించుకున్నాం. షేర్‌షా కాలం నుంచి స్వాతంత్ర్యం వచ్చే వరకు రైతుల నుంచి ఎన్నో పన్నులు వసూలు చేశారు. వారి నుంచి పన్నులు వసూలు చేసిన వారే తప్ప.. వారికి మేలు చేసిన వాళ్లు లేరు. రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే పట్టించుకున్న నాథుడు లేడు""రైతులను ఆర్థికంగా ఆదుకునేందుకు రైతుబంధు పథకం తీసుకొచ్చాను. రైతుబీమా అమలు చేసి రైతు కుటుంబాలను ఆదుకున్నాం. భారాస హయాంలో రైతుబంధు పథకం నిరాటంకంగా అమలైంది. వానాకాలం, యాసంగి పంటలకు సకాలంలో రైతుబంధు జమచేశాం. ఎన్నికల అజెండాలో చెప్పని ఎన్నో పథకాలను అమలు చేశాం. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, కల్యాణలక్ష్మి, చేపల పెంపకం వంటివి అమలు చేశాం. రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించి ఉద్యోగ అవకాశాలు పెరిగేలా చేశాం. రాష్ట్రంలో 3 మాత్రమే ఉన్న వైద్య కళాశాలల సంఖ్యను 33కి పెంచాం"

### తెలంగాణకు ఏం బీమారి వచ్చింది?

"ఎన్నో అద్భుతాలు సాధించుకున్న తెలంగాణకు ఇవాళ ఏం బీమారి వచ్చింది. కాంగ్రెస్ నేతలు ఎన్నికల ముందు ఎన్నెన్నో చెప్పారు. దిల్లీ నుంచి వచ్చిన నకిలీ గాంధీలు ఎన్నో హామీలిచ్చారు. పింఛను రూ.2 వేలు ఉంటే కాంగ్రెసోళ్లు రూ.4 వేలు వేస్తామన్నారు. మేం రైతుబంధు రూ.10వేలు ఇస్తే.. రూ.15 వేలు ఇస్తామని కాంగ్రెస్ చెప్పింది. చదువుకునే విద్యార్థినులకు స్కూటీలు ఇస్తామన్నారు. రూ.2 లక్షల రుణమాఫీని ఒక్క సంతకంతో రద్దు చేస్తామని చెప్పారు. కల్యాణలక్ష్మి పథకంలో రూ.లక్షతోపాటు తులం బంగారం ఇస్తామన్నారు. ఇప్పటికీ పింఛన్లు పెరగలేదు, రుణమాఫీ పూర్తి కాలేదు. ఎన్నో మాటలు చెప్పి ప్రజలను ఏమార్చారు""ఉచిత బస్సులు పెట్టి మహిళలు జుట్లు పట్టుకొని కొట్టుకునే పరిస్థితి తెచ్చారు. ప్రతి చెడు విషయానికి కేసీఆర్ కారణమని చెబుతున్నారు. మమ్మల్ని ఎవరూ నమ్మడం లేదు.. అప్పు పుడతలేదని దివాలా మాటలు మాట్లాడుతున్నారు. హామీల గురించి అడిగితే.. సంక్రాంతి, మార్చి అంటూ గడువులు చెబుతున్నారు. నా కళ్లముందే తెలంగాణ ఇలా అయిపోతుంటే దుఃఖం వస్తోంది. మళ్లీ కరెంట్ కోతలు, మోటార్లు కాలిపోయే రోజులు వచ్చాయి. కేసీఆర్ మంచిగా ఇచ్చిన కరెంట్‌కు ఇవాళ ఏమయిందని అడుగుతున్నాం. భూముల ధరలు ఎందుకు తగ్గాయి? నీళ్లు ఎక్కడికి పోయాయి? వడ్లు కొనే దిక్కులేదు.. కల్లాల్లో రైతులు ఏడుస్తున్నారు. 2014కు ముందున్న పరిస్థితులు మళ్లీ వచ్చాయి" భారాస అధినేత కేసీఆర్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

# స్మితా సబర్వాల్‌తో సహా 20 మంది ఐఏఎస్‌లకు స్థానచలనం




**హైదరాబాద్,ఏప్రిల్ 27(తెలుగు వెలుగు):** తెలంగాణలో భారీగా ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు ఆదివారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణారావును ప్రభుత్వం నియమించింది. శాంతికుమారి ఈ నెల 30న పదవీ విరమణ చేయనుండడంతో ఆమె.. స్థానంలో రామకృష్ణారావుకు బాధ్యతలు అప్పగించింది.గుడ్ గవర్నెన్స్ వైస్ చైర్మన్‌గా శశాంక్ గోయల్‌ను నియమించింది. ఇండస్ట్రీ, ఇన్వెస్ట్‌మెంట్ సెల్ సీఈవోగా జయేశ్ రంజన్, పరిశ్రమలు, వాణిజ్యం ప్రత్యేక ముఖ్య కార్యదర్శిగా సంజయ్‌కు మార్‌కు బాధ్యతలు అప్పగించింది.ఫైనాన్స్ కమిషన్ మెంబర్ సెక్రెటరీగా స్మితా సబర్వాల్, కార్మికశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీగా దాన కిశోర్, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి (హెచ్‌ఎండీఏ వెలుపల) టీకే శ్రీదేవి, పట్టణాభివృద్ధిశాఖ కార్యదర్శిగా (హెచ్‌ఎండీఏ పరిధి) ఇలంబర్తి, జీహెచ్‌ఎంసీ కమిషనర్‌గా ఆర్వీ కర్ణన్‌ను నియమించింది. ఫ్యూచర్ డెవలప్‌మెంట్ అథారిటీ కమిషనర్‌గా కే శశాంక, జెన్‌కో సీఎండీగా ఎస్ హరీశ్, రాష్ట్ర మానవహక్కుల కమిషనర్ సెక్రటరీ–సీఈవోగా నిఖిల, ఆరోగ్యం–కుటుంబ సంక్షేమశాఖ డైరెక్టర్‌గా సంగీత సత్యనారాయణ, దేవాదాయశాఖ డైరెక్టర్, యాదగిరిగుట్ట దేవస్థానం ఈవోగా ఎస్ వెంకటరావు, సెర్ప్ అదనపు సీఈవోగా పీ కాత్యాయనీదేవి, ఇండస్ట్రీ–ఇన్వెస్ట్‌మెంట్ సెల్ అదనపు సీఈవోగా ఈవీ నర్సింహారెడ్డికి బాధ్యతలు అప్పగించింది.జీహెచ్‌ఎంసీ జోనల్ కమిషనర్ హేమంత్ సహదేవ్‌రావు, టీజీఎంఎస్‌ఐడీసీ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఫణీంద్రారెడ్డి, పంచాయతీరాజ్ – గ్రామీణాభివృద్ధిశాఖ జాయింట్ కమిషనర్‌గా కధివరన్, హైదరాబాద్ అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)గా విద్యాసాగర్, పీ ఉపేంద్రారెడ్డి (నాన్‌కేడర్)ని హెచ్‌ఎండీఏ సెక్రెటరీగా నియమిస్తూ సీఎస్ ఉత్తర్వులు జారీ చేశారు.

# భారత్ పై అణుబాంబులతో విరుచుకుపడుతాము..హెచ్చరిన పాకిస్థాన్

**పాకిస్థాన్,ఏప్రిల్ 27(తెలుగు వెలుగు):** భారతదేశంపై అణు బాంబులతో విరుచుకుపడుతామని పాకిస్థాన్ హెచ్చరించింది. ఆదివారం పాకిస్థాన్ మంత్రి హనీఫ్ అబ్బాసీ భారత్‌పై ఇక బహిరంగ అణ్వాయుధ ప్రతీకార దాడికి దిగుతామని హెచ్చరించారు. ఇప్పటికే తమ వద్ద ఉన్న 130 అణ్వాయుధ వ్యవస్థలను మహరించినట్లు వీటికి తోడుగా ఘోరి, షహీన్, గజ్నవి వంటి క్షిపణులను సిద్ధం చేశామని, ఇక భారతదేశం దారికి రాకపోతే వీటిని ప్రయోగించి తీరుతామని ఆయన హెచ్చరించారు. పాకిస్థాన్‌కు భారతదేశం నీటి సరఫరా నిలిపివేసి చూస్తే ఇక పరిస్థితి ఎంత తీవ్రస్థాయికి వెళ్లుతుందో తాము చెప్పలేమని అన్నారు. ఇక కాబోయే చర్యలు తమ దేశ సైనిక వర్గాలు చూసుకుంటాయి. తమ వద్ద ఉన్న ఆయుధాలకు తిరుగులేదు, ఇక ప్రత్యేకించి అణుబాంబుల గురించి చెప్పాల్సిన పనిలేదని మంత్రి వివరించారు. భారత్‌పై ఇక తమది పూర్తి స్థాయి యుద్ధం అని ప్రకటించారు. ఈ మంత్రి ప్రకటన పలువిధాలుగా కలవరం లేవనెత్తింది. తమ దేశంలో పలు చోట్ల అత్యంత వ్యూహాత్మకంగా అణ్వాయుధాలను నిలిపి ఉంచినట్లు ఆయన తెలిపారు. పాకిస్థాన్ గగనతలంపై వైమానిక యానం నిషేధాన్ని అమలు చేస్తే అది భారత్‌కు పిడుగుపాటు అవుతుందని, వెంటనే భారత్‌కు చెందిన పలు వైమానిక సంస్థలు కుప్పకూలుతాయి.ఇండియన్ ఎయిర్‌లైన్స్ పతనం కేవలం భారత ప్రభుత్వ చేతల్లో ఉందని తెలిపారు. తాము అణ్వాయుధాలను కేవలం ప్రదర్శనలకు సిద్ధం చేసుకోలేదని , వీటికి పనిచెప్పే క్షణం ఇప్పటికే వచ్చిందని వ్యాఖ్యానించారు. బెదిరిస్తే బెదిరిపోం, రెచ్చగొడితే చూస్తూ ఊరుకునేది లేదని, ఏరిపారేస్తామని తెలిపారు. తమ అణ్వాయుధ శక్తి పాటవం గురించి భారత్‌కు సరియైన అవగావహన లేదన్నారు. భారతదేశంపైకి తమ ఆయుధాలు ఏ దిక్కు నుంచి ఎప్పుడు ఏ విధంగా వచ్చిపడుతాయనేది ఎవరికి తెలియదని తెలిపారు. ఇక్కడి



ఖండాంతర భీకర క్షిపణుల గురిని పూర్తిగా భారత్ వైపు నిలిపివుంచామని ,ఇక ట్రిగ్గర్ నొక్కడమే తరువాయి అని, విధ్వంసానికి బాధ్యులు ఎవరు? అనేది తరువాత తెలుసుకుని ప్రయోజనం ఉండదని వ్యాఖ్యానించారు. ఉగ్రదాడుల సాకుతో పాకిస్థాన్‌కు ఏకపక్షంగా నదీ జలాల పంపిణి నిలిపివేస్తారా? గగనతల రాకపోకలకు వీలు కల్పించకుండా ఉంటారా? వీసాల రద్దుకు దిగుతారా? దీని వల్ల నష్టం ఎవరికి తెలుసా? అని ప్రశ్నించారు. ఇప్పటికే ఈ రెండు రోజుల్లోనే భారతీయ వైమానిక రంగం కుదేలు అయింది. మరో పదిరోజులు పోతే పూర్తిగా దివాళాకు వెళ్లుతుందని హెచ్చరించారు పలు ప్రతీకార చర్యలతో భారత్ తనకు తాను శిక్ష విధించుకొంటోంది. ఇది ఓ విధంగా భారత్ స్వీయ లిఖిత మరణశాసనం కానుందని ఘాటుగా స్పందించారు.**పదే పదే ఉగ్ర దాడుల పసలేని వాదన...**ఎప్పుడు ఎక్కడ ఏ విధంగా ఉగ్రదాడులు జరిగినా వాటికి పాకిస్థాన్‌పై నిందలకు దిగడం భారత్‌కు అలవాటు అయింది. అసలు ఎందుకు దాడులు జరిగాయి? ఆ దేశ ఇంటలిజెన్స్ వర్గాల వైఫల్యం గురించి , డీలా పడ్డ భద్రతా బలగాల శక్తియుక్తుల గురించి విశ్లేషించుకోవడం లేదని మంత్రి మండిపడ్డారు. వాణిజ్యపరమైన ఆంక్షలకు దిగడం కేవలం భారత్‌కు తెలుసునా? ఇప్పటికే తమ దేశం పలు ప్రతిచర్యలకు దిగిందని గుర్తు చేశారు. ఇటీవలే పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖ్వాజా అసిఫ్ ఓ ప్రకటన చేశారు. ఇందులో ఆయన తమ దేశం పలు కారణాలతో ఉగ్రవాద సంస్థలకు నిధులు అందించడం ,మద్దతు నివ్వడం జరిగిందని , శిక్షణ కూడా సాగుతోందని అంగీకరించారు. గత మూడు దశాబ్దాలుగా ఇదే తంతు సాగుతోందని తెలిపి ఇందుకు ప్రధాన కారణం, తెరవెనుక సూత్రధారులు అమెరికా, యూరప్ దేశాలు, బ్రిటన్ అని విమర్శించారు.ఈ చెత్త పనిని తాము ఇతర దేశాలతో కలిసి సాగిస్తున్నామని , అయితే ఈ తప్పిదంతో తమ దేశం పూర్తిగా కోలుకోలేని రీతిలో దిగజారిందని గుర్తించి చింతిస్తున్నామని కూడా ఓ ఇంటర్వ్యూలో ఈ మంత్రి తెలిపారు. తమ దేశం సోవియల్ యూనియన్ వ్యతిరేక యుద్ధంలో చేరకపోయి ఉంటే, తరువాత 9/11 దాడుల అనంతరం అమెరికాకు అనుకూల ధోరణి అవలంభించకుండా , స్వతంత్రంగా ఉండి ఉంటే ఈ రోజు ఈ పరిస్థితి రాకపోయేదని, తిరుగులేని విజయపథంలో సాగేవారిమని చెప్పారు. అసలు పాకిస్థాన్‌లో ఇప్పుడు లష్కరే తోయిబా అనవాళ్లే లేవు. దాడులకు ఇక్కడి నుంచి వ్యూహ రచన సాగిందని, ఉగ్రవాదులు సరిహద్దులుదాటి వెళ్లి దాడులకు దిగుతున్నారని చెప్పడం కేవలం భారతదేశ వైఫల్యం తప్పితే మరోటి కాదని పాకిస్థాన్ మంత్రులు ఇప్పుడు ఎదురుదాడులకు దిగుతున్నారు.

# పహల్‌గామ్ ఉగ్రదాడి కేసులో కీలక మలుపు..

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 27(తెలుగు వెలుగు):** ప్రకృతి అందాల నడుమ అత్యంత సౌందర్యంగా ఉండే పహల్‌గామ్‌లో ఈ నెల 22వ తేదీన ఉగ్రవాదులు మారణహోమం సృష్టించారు. పర్యాటకులపై విచక్షణరహితంగా కాల్పులు జరిపి 28 మంది ప్రాణాలు తీశారు. ఈ ఘటన యావత్ భారతదేశాన్ని కుదిపేసింది. ఉగ్రవాదలకు వ్యతిరేకంగా అందరిని ఒక తాటిపైకి తెచ్చింది. ఉగ్రవాదులను, వారిని భారత్‌పైకి ఉసిగొల్పుతున్న పాకిస్థాన్‌పై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలో భారత ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.ఈ కేసును భారత భద్రత బలగాలు, జమ్ము కశ్మీర్ పోలీసులు సంయుక్తంగా దర్యాప్తు చేస్తున్నాయి. అయితే ఈ కేసును జాతీయ దర్యాప్తు సంస్థ(ఎన్ఐఎ)కి కేంద్ర హోం మంత్రిత్వ శాఖ అప్పగించింది. ఘటన జరిగిన సమయంలో ఉగ్రవాదులను చూసిన పర్యటకులను పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, ఉగ్రవాద నిరోధక సంస్థకు చెందిన పోలీస్ సూపరింటెండెంట్ పర్యవేక్షణలో విచారిస్తున్నట్లు ఎన్ఐఎ అధికారులు తెలిపారు.పహల్‌గామ్‌లోకి ప్రవేశించే, బయటకు వెళ్లే మార్గాలను ఫోరెన్సిక్ బృందం సహాయంతో తనిఖీలు చేస్తున్నట్లు ఎన్ఐఎ అధికారులు తెలిపారు. ఘటనస్థలంలో తీసుకున్న ఫోటోలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని.. ఎవరైనా అనుమానితులను గుర్తిస్తే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు.



## పారదర్శకంగా ఉచిత విద్యా పథకానికి టాలెంట్ టెస్ట్



**తెలుగు వెలుగు, తూ.గో. జిల్లా బ్యూరో (అనపర్తి) :** అనపర్తి జిబిఆర్ విద్యా సంస్థల్లో ఐఎమ్ఏ–జిబిఆర్ ఉచిత విద్యా పథకానికి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు.ఆదివారం నిర్వహించిన టాలెంట్ టెస్ట్ ప్రశ్నాపత్రాలను ఐఎంఏ డాక్టర్లు తాడి రామ గుర్రెడ్డి, జి ఎస్ ఎన్ రెడ్డి,తేతలి వెంకట రామిరెడ్డి ఆవిష్కరించారు.ఒకటవ తరగతి నుండి 10 వ తరగతి వరకు 1180 మంది విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేయించుకోగా 1029 మంది విద్యార్థులు హాజరైనట్టు ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ తాడి రామ గుర్రెడ్డి తెలిపారు. నిష్ణాతులైన ఐఎంఏ కమిటీ ద్వారా అత్యంత పారదర్శకంగా నిర్వహించబడిందని డాక్టర్ గుర్రెడ్డి చెప్పారు.నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ తరగతులకు రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారికి ఐఎంఏ డాక్టర్ల చేతులమీదుగా డ్రా తీసి ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. ఐఎంఏ పరీక్ష ద్వారా ప్రతి తరగతికి మొదటి ఐదు స్థానాలు సాధించిన విద్యార్థులను ఎంపిక చేసి 2025–26 విద్యా సంవత్సరం ఉచిత, నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని జిపిఆర్ఎస్ విద్యా సంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ తేతలి ఆదిరెడ్డి (కొండబాబు) తెలిపారు.

## పలువురు దేవతలను దర్శించిన ఎమ్మెల్యే నల్లమిల్లి





**తెలుగు – వెలుగు,తూ.గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** అనపర్తి నియోజకవర్గం పెదపూడి శ్రీ బల్లాలమ్మ అమ్మవారి తీర్థ మహోత్సవ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతులు అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆదివారం ఇంకా మండలంలోని రామేశ్వరంలో శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ఏపీ త్రయంలో శ్రీ పల్లాలమ్మ అమ్మవారు, పెద్దాడలో వనుములమ్మ అమ్మవారి తీర్థ మహోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి దర్శించుకుని అమ్మ వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సత్తి దేవదాన రెడ్డి, కర్రి చిన్నారెడ్డి,రావాడ నాగు, ఎన్ డి ఏ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.


## ప్రజల సంక్షేమమే మా ప్రభుత్వానికి మొదటి ప్రాధాన్యం

**- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్**



అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన షాద్ నగర్ నియోజకవర్గ పరిధిలోని చౌదర్ గుడెం, కొందుర్గ్, ఫరూఖ్ నగర్,కొత్తూర్,నందిగామ, కేశం పెట్ మండలం మరియు షాద్ నగర్ పట్టణానికి చెందిన 30 మంది లబ్ధిదారులకు దాదాపు రూ. 13.37,500 (పదమూడు లక్షల ముప్పై ఏడూ వేలు 500) విలువ గల సిమ్ఆర్ఎఫ్ చెక్కులను షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో స్థానిక నాయకులతో కలిసి చెక్కులను పంపిణీ చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ తదితరులు.

## NIA చేతికి పహల్గాం ఉగ్ర దాడి కేసు..




పహల్గాం ఉగ్ర దాడి కేసును జమ్మూ కశ్మీర్ పోలీసుల నుంచి ఎన్ఐఏ అధికారికంగా తీసుకుంది. ఈ ఘటనకు సంబంధించి విచారణను చేపట్టింది. కేంద్ర హోం శాఖ ఆదేశంతో ఎన్ఐఏ కేసు విచారణను స్వీకరించింది. ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం ఉగ్ర దాడిలో 26 మంది పర్యాటకులు మృతి చెందిన విషయం తెలిసిందే. ఘటనా స్థలంలో ఎన్ఐఏ బృందం ఆధారాలు సేకరిస్తోంది. ఈ బృందంలో ఉగ్రవాద వ్యతిరేక ఏజెన్సీకి చెందిన ఐజీ, డీఐజీ, ఎస్పీ ఉన్నారు. ఉగ్ర దాడిని చూసిన సాక్షులను అధికారులు ప్రశ్నించనున్నారు..

## గ్రామ గ్రామాన పార్టీ బలోపేతమే లక్ష్యం : గోవర్ధన్ రెడ్డి

**- బీఆర్ఎస్‌లో చేరిన బొంతపల్లి కాంగ్రెస్, ఎన్ఎంఆర్ యువసేన నాయకులు**



గ్రామ గ్రామాన బీఆర్ఎస్ పార్టీ బలోపేతమే తన ప్రధాన లక్ష్యమని రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి తెలిపారు. సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని బొంతపల్లి కి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎన్ఎమ్ఆర్ యువసేన సభ్యులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు.అనంతరం ఆయన మాట్లాడుతూ బొంతపల్లి నుంచి యువకులు నాయకులు బీఆర్ఎస్‌లో చేరడం పార్టీ బలానికి తోడ్పడుతోందన్నారు. ప్రజాసేవే తమ ప్రధాన లక్ష్యమని, ప్రతి గ్రామంలో పార్టీ ప్రభావాన్ని మరింత పెంచేందుకు కృషి చేస్తామని తెలిపారు.చేరిన వారిలో సుంకరి శంకర్ ముదిరాజ్,ఉప్పరి ఎల్లం, సుంకరి ఆంజనేయులు, మొగుళ్ళ బీరప్ప, తలారి శేఖర్, తలారి రాజు, సుంకరి సురేష్, బాలరాజు, సాయిబాబా, మహేష్, చంద్రయ్య, నిరుడి నరసింహ ఉన్నారు. గుమ్మడిదల గ్రామానికి చెందిన కల్పకూరి మల్లేష్ కూడా బీఆర్ఎస్ గూటికి వచ్చారు.ఈ కార్యక్రమంలో ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, ముద్దంగుల గోపాల్, నాగేష్ గౌడ్, వినోద్ గౌడ్, రమేష్, చక్రపాణి, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్త లోకాః సుఖినో భవంతు

- కోట మైసమ్మ దేవాలయంలో "అమావాస్య" ప్రత్యేక పూజలు
- ప్రముఖ వ్యాపారవేత్త శ్రీరామ వెంకటేశం, కృష్ణవేణి దంపతుల అన్నవితరణ
- విష్ణు సహస్ర నామ పారాయణ మండలిచే 41 రోజుల పారాయణం







భారతీయ సంస్కృతిలో ప్రతి పండుగలో ఎంతో అంతరార్థం దాగి ఉంది. మానవుణ్ణి ఉన్నత స్థాయికి తీసుకొని వెళ్లే పండుగలను, ఇతర ముఖ్యమైన దినాలను ఏ భావంతో జరుపుకోవాలి? మనం ప్రత్యేక రోజులను యథావిధిగా జరుపుకోవటమే కాదు, మన హృదయాన్ని పవిత్రం చేసుకోవాలి అంటారు పెద్దలు. అప్పుడే మన భారతీయ సంస్కృతిలో జరుపుకునే ప్రత్యేక రోజులకు ఒక పరిపూర్ణత ఉంటుందని అంటారు. "సమస్తలోకాః సుఖినో భవంతు" అంటూ ఈ యొక్క కళ్యాణం కోసం నిర్వహించే పూజలు అమ్మవారి నామస్మరణ ద్వారా మనలో ఆధ్యాత్మిక పరివర్తన వస్తుంది. షాద్ నగర్ పట్టణంలోని రైతు కలలో గల కోట మైసమ్మ దేవాలయంలో ప్రతి అమావాస్య సందర్భంగా జరిగి ప్రత్యేక పూజలు, హోమం కార్యక్రమాలు భక్తులను రక్తి కట్టించాయి. ఆదివారం అమావాస్య సందర్భంగా ఆలయంలో 41 రోజుల విష్ణు సహస్రనామ పారాయణ కార్యక్రమం కూడా కొనసాగుతుంది. ఈ కార్యక్రమాలు ఆలయంలో భక్తుల మధ్య అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా అన్నం వితరణ కార్యక్రమాన్ని పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త శ్రీ రామ వెంకటేశం, కృష్ణవేణి దంపతులు చేపట్టారు. రైతు సంక్షేమ సంఘం కోట మైసమ్మ సేవాసమితి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన విష్ణు సహస్రనామ పారాయణం అదేవిధంగా హోమం అమావాస్య ప్రత్యేక పూజలతో ఆలయం మారుమోగింది. కాలనీ పెద్దలు పటోళ్ల వెంకటేశ్వర్ రెడ్డి, శుక్రవర్ధన్ రెడ్డి, మల్లేష్ గౌడ్, రామ చంద్రయ్య, జర్నలిస్టు కెపి, డాక్టర్ బుచ్చయ్య, నారాయణరెడ్డి, గోపాల్ రెడ్డి, కార్తీక్ గౌడ్, సంపత్, మురళీమోహన్ అప్పి, ఆలయ పూజారి మొగలిగిద్ద విట్టల్ రావు, విష్ణు సహస్రనామ పారాయణ మండలి సభ్యులు రిటైర్డ్ ఎంఈఓ శివ నాగయ్య, స్వరాజ్ బాబు, నక్క నరసింహులు, గుబ్బ జనార్ధన్, మాణిక్యం, వెంకటేశం, సువర్ణ, సునీత, ధనలక్ష్మి, యాదయ్య, లక్ష్మీదేవి, బిసి సేన షాద్ నగర్ అధ్యక్షురాలు వరలక్ష్మి భాస గోపాల్, చౌదరిగుడ మండల అధ్యక్షురాలు జయ శ్రీకాంత్ పాల్గొన్నారు.

## అమరవీరుల స్థూపం మరియు కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి నివాళులర్పించిన బీఆర్ఎస్

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరియు మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు,ఎంపీలు
- పాల్గొన్న షాద్ నగర్ నేత, ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి



బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వరంగల్ లోని ఎల్కతుర్తి లో జరగబోయే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు వెళ్తున్న సందర్భంగా గన్ పార్కులోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద మరియు ట్యాంక్ బండ్ వద్ద ఉన్న ఆచార్య శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి నివాళులర్పించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరియు మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, షాద్ నగర్ నేత ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి మరియు పార్టీ నాయకులు తదితరులు నివాళులర్పించి వరంగల్ కి బయలుదేరారు.



## తెలంగాణ రజతోత్సవం సందర్భంగా తెలంగాణ ఉద్యమ నేత వెంకటేశం గౌడ్ పార్టీ జెండా ఆవిష్కరణ

- బి ఆర్ ఎస్ పార్టీ జెండా ఆవిష్కరించిన ఉద్యమ నేత వెంకటేశం గౌడ్
- వరంగల్ బహిరంగ సభకు బయలుదేరిన పార్టీ శ్రేణులు





ఈరోజు జిన్నారం మండల కేంద్రంలో జిన్నారం గ్రామ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఉద్యమ నేత జిన్నారం వెంకటేశం గౌడ్ చేతుల మీదుగా బి ఆర్ ఎస్ పార్టీ జెండా ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు భారీ ఎత్తున పాల్గొన్నారు వరంగల్ బహిరంగ సభకు భారీ ఎత్తున బయలుదేరడం జరిగింది ఉద్యమ నేత వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ పార్టీ జెండా ఆవిష్కరించడం చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒకరికి ధన్యవాదాలు తెలుపుతూ ఉద్యమంలో అమరులైన తెలంగాణ బిడ్డలకు ఘనంగా నివాళులర్పించడం జరిగింది అని ఆయన అన్నారు కెసిఆర్ పిలుపుమేరకు పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి చలో వరంగల్ సభకు బయలుదేరడం చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు పార్టీ నినాదాలు చేస్తూ భారీ ఎత్తున పార్టీ శ్రేణులు వరంగల్ సభకు బయలుదేరడం జరిగింది..

## కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరికి తెలియజేయండి

- అంత్యోదయ పథకం ద్వారా ఇచ్చే రేషన్ బియ్యం పూర్తిగా కేంద్రం నిదులే
- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, అందే బాబయ్య





బిజెపి రాష్ట్ర శాఖ ఇచ్చిన గావ్ చలో బస్తీ చలో కార్యక్రమం ఫరూఖ్ నగర్ మండలం అన్నారం గ్రామంలో బిజెపి మండల అధ్యక్షులు పిట్టల సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథి గా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, అందే బాబయ్య పాల్గొనడం జరిగింది. గావ్ చలో బస్తి చలో కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.కార్యక్రమంలో భాగంగా రేషన్ షాప్, అంగన్వాడీ కేంద్రాన్ని, ప్రాథమిక పాఠశాలను సందర్శించడం జరిగింది.విష్ణువర్ధన్ రెడ్డి, అందె బాబయ్య మాట్లాడుతూ రేషన్ షాప్ లో ఇచ్చే ఉచిత బియ్యం నరేంద్రమోదీ 5కిలోలు ఇస్తే రాష్ట్ర ప్రభుత్వం కేవలం ఒక కిలో ఇవ్వడం జరుగుతుందన్నారు. అంత్యోదయ స్కీమ్ ద్వారా 35 కిలోల బియ్యం పూర్తిగా కేంద్ర ప్రభుత్వం నిదులే అని అన్నారు కేంద్రం ప్రభుత్వం ద్వారా వచ్చే రేషన్ బియ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం మేమే ఇస్తున్నాం అని అనడం సిగ్గు చేటని అన్నారు. కాబట్టి ఈ విషయాలన్ని ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.అలాగే రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను కూడ ప్రజలకువివరించాలని అన్నారు.వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలవాలంటే నరేంద్రమోదీ గారి సంక్షేమ పథకాలను గడప గడప కు తీసుకుపోవాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని అన్నారు. ఈ కార్యక్రమలో బిజెపి నాయకులు, కుర్మయ్య,రఘు గౌడ్, ప్రశాంత్ గౌడ్, శివ శంకర్, వినోద్ నాయక్, పసుల ప్రశాంత్, విట్యాల నర్సింహా, విష్ణు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్‌కు కదిలిన గులాబీ దండు

- మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో తరలి వెళ్ళిన గులాబీ శ్రేణులు
- 60 బస్సులు, 310 కార్లలో వరంగల్ సభకుకు వెళ్లిన పార్టీ కార్యకర్తలు, నాయకులు



వరంగల్ కు నియోజకవర్గ దండు కదిలింది. మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు,నాయకులు, అభిమానులు వరంగల్ సభకు బారులు తీరారు. బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవల్లో భాగంగా వరంగల్ ఎల్కుర్తిలో నిర్వహిస్తున్న సభకు నియోజకవర్గం నుంచి వేలాది మంది కార్యకర్తలు తరలి వెళ్లారని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పేర్కొన్నారు. 60 ప్రత్యేక బస్సుల్లో, 310 కార్లలో తోపాటు ఇతర వాహనాలలో గులాబీ శ్రేణులు సభకు వెళ్లారని చెప్పారు. ఊహించని స్థాయిలో స్వచ్ఛందంగా పార్టీ అభిమానులు, కెసిఆర్ అభిమానులు సభకు తరలిరావడం సంతోషకరమని అభిప్రాయపడ్డారు. కేశంపేట, కొందుర్గు, చౌదరి గూడెం, కొత్తూరు, నందిగామ, ఫారుక్ నగర్ మండలాలలోని ప్రతి పల్లె నుంచి కార్యకర్తలు సభకు తరలివచ్చారని, రజతోత్సవ సభ తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవాన్ని మరోమారు నిలిపే విధంగా నిలుస్తుందని చెప్పారు. సభకు తరలి వెళ్లిన వారిలో అన్ని గ్రామాల కార్యకర్తలు,నాయకులు, అభిమానులు ఉన్నారు.



తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

## జర్నలిస్ట్ దన్నారం రమేష్‌ను పరామర్శించిన షాద్ నగర్ జర్నలిస్టులు



షాద్ నగర్ ప్రజా పక్షం తెలుగు దినపత్రిక సీనియర్ రిపోర్టర్ దన్నారం రమేష్ తండ్రి చాకలి ఉషయ్య మృతి చెందిన నేపథ్యంలో నందిగామ మండలం మామిడిపల్లి గ్రామంలో ఆయన భౌతిక కాయానికి షాద్ నగర్ సీనియర్ జర్నలిస్టులు ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా రిపోర్టర్ రమేష్ తో పాటు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎండి ఖాజాపాషా (కెపి) , టిడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మిద్దెల సత్యనారాయణ, షాద్ నగర్ మెయిన్ స్ట్రీమ్ మీడియా రాఘవేందర్ గౌడ్, శ్రీశైలం, సీఈఓ నల్గొండ శ్రీనివాస్, దిశా రమేష్, నవ తెలంగాణ నరేష్, తదితరులు జర్నలిస్ట్ రమేష్ ను పరామర్శించి ధైర్యం చెప్పారు.

## భారత్ పైకి అణ్వాయుధాలు ప్రయోగిస్తాం: పాక్ మంత్రి



సింధు జలాలను పాకిస్థాన్కు రాకుండా అడ్డుకుంటే, భారత్తో యుద్ధం చేస్తామని పాక్ మంత్రి హనీఫ్ అబ్బాసీ సంచలన ప్రకటన చేశారు. 130 అణ్వాయుధాలను భారత్ వైపే గురి పెట్టామని వాటితో దాడి చేస్తామని హెచ్చరించారు. పాక్ గగన తలం నుంచి భారత్ విమానాలపై నిషేధంతో 2 రోజుల్లోనే ఇబ్బందులు ఏర్పడ్డాయని, మరో పదిరోజులు పరిస్థితి ఇలానే కొనసా గితే అక్కడి విమానయాన సంస్థలు దివాళా తీస్తాయని జోస్యం చెప్పారు.

## శిల్పారంలో కూచిపూడి నృత్య ప్రదర్శన





**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరి లింగంపల్లి:** శిల్పా రామం మాదాపూర్‌లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా నృత్యోదయ కూచిపూడి డాన్స్ అకాడమీ గురువు డాక్టర్ ప్రసన్న రాణి గారి శిష్య బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. వినాయక కౌతం, శివ కౌత్వం, అభేరి తిల్లాన, గోవర్ధన గిరిధారి, కళింగ నర్తన తిల్లాన, రాజా రాజేశ్వరి అష్టకం, జనుత శబ్దం, భామాకలాపం, కాలభైరవాష్టకం , వర వీణ, అష్ట లక్ష్మి, ఆడెనమ్మా హరుడు, హనుమ చాలీసా, మహేశ్వరి మహంకాళి, నవ దుర్గాలు అంశాలను ధరణి, హిమాన్య, జ్యోతి, ఉన్నతి, హైందవి, కృతిక, సాన్విక, ఆనందిని, ప్రాధాన్య, తరుణి, తన్వి, ప్రాలేఖ్య, గాయత్రీ, పూరునిక, సుధీక్ష మొదలైనవారు ప్రదర్శించి మెప్పించారు. హంస అవార్డీ డాక్టర్ సరళ కుమారి, డాక్టర్ కోట్ల హనుమత రావు తెలుగు యూనివర్సిటీ రిజిస్ట్రార్ , శ్రీమతి ఉష డి సి పి, రాచకొండ కమిషనరేట్,డాక్టర్ ఎం శ్రీలక్ష్మి ముఖ్య అతిధులు గ విచ్చేసి కళాకారులను అభినందించారు.



# బీఆర్ఎస్ పార్టీ లేకుండా తెలంగాణను ఊహించలేం

- “నవీన్ రెడ్డి టీం” యువ నాయకుడు గుట్ట రాజ్
- మొగలిగిద్ద నుండి పెద్ద ఎత్తున వరంగల్ సభకు..



తెలంగాణ బానిస సంకెళ్లను తెంపి మనకు స్వేచ్ఛా స్వాతంత్రాన్ని సాధించిన పార్టీ బీఆర్ఎస్ అని “నవీన్ రెడ్డి టీం” యువ నాయకుడు గుట్ట రాజ్ అన్నారు. బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మొగలిగిద్ద గ్రామం నుండి ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు వరంగల్ సభకు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా.. చావు నోట్లో తలపెట్టి కేసీఆర్ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే కాదు, తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను సంరక్షించింది బీఆర్ఎస్ పార్టీయేనని స్పష్టం చేశారు. పదేండ్లు తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిలో నడిపి దేశానికి దిక్సూచిగా నిలిపింది బీఆర్ఎస్ పార్టీ. బీఆర్ఎస్ పార్టీ లేకుండా తెలంగాణను ఊహించలేమన్నారు. నేడు వరంగల్‌లో జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ప్రజల నుంచి వస్తున్న అపూర్వమైన ఆదరణను చూసి జడుసుకున్న కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఫేక్ ప్రచారాలకు ఒడిగట్టాయి. ఈ సభ తప్పకుండా విజయవంతం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. అరచేతిలో వైకుంఠం చూపించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను కూడా అమలు చేయలేకపోతున్నదని విమర్శించారు. ఎవరు అవునన్నా కాదన్నా వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో గుట్ట రాజ్ అనుమారి రాజు కావలి రవి సాయి కొత్తల అంజయ్య శరత్ రాములు ప్రశాంత్ నవీన్ రాజు జాంగిర్ అరుణ్ విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ సభకు బస్సులిచ్చిన ఆర్టీసీ !



భారత రాష్ట్ర సమితి అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రజతోత్సవ సభకు కాంగ్రెస్ ప్రభుత్వం సంపూర్ణంగా సహకరిస్తోంది. ఎక్కడా అడ్డుకున్నారన్న విమర్శలు రాకుండా జాగ్రత్త పడుతోంది. పార్టీ నాయకులు సభకు వెళ్లి వచ్చేందుకు ఆర్టీసీ బస్సులను అడిగితే.. లేవని చెప్పడం లేదు. ఎన్ని బస్సులు కావాలంటే అన్ని బస్సులు ఇస్తున్నారు. ఆదివారం కావడంతో కొన్ని సర్వీసులు, బస్సులు అందుబాటులో ఉంటాయి. అది కలసి వస్తోంది.రాజకీయ పార్టీల సభలకు బస్సులను కేటాయించడం ఆర్టీసీకి లాభదాయకమే. అయితే గత ఐదు సంవత్సరాల్లో రెండు తెలుగు రాష్ట్రాల్లో ఓ విచిత్రమైన రాజకీయం నడిచింది. బస్సులు అయినా ఏవైనా అధికార పార్టీ కార్యక్రమాలకే కేటాయిస్తారు. డబ్బులు ఇస్తామన్నా సరే.. ప్రతిపక్ష నేతల సభలకు కేటాయించరు. దాంతో అందరూ ప్రైవేటు వాహనాలనే వినియోగిచాల్సి వచ్చేది. ఏపీలో.. తెలంగాణలో అలాగే జరిగింది. కానీ ఇప్పుడు మాత్రం.. పరిస్థితి మారిపోయింది. ఆర్టీసీకి వచ్చే ఆదాయాన్ని ఎందుకు వదులుకోవాలని అన్ని పార్టీలుక కేటాయిస్తున్నారు.ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష పార్టీలు తమ కార్యకలాపాలు నిర్వహించుకునేందుకు ప్రభుత్వం సహకరించాలి. ఆ కార్యక్రమాల పేరుతో శాంతిభద్రతల సమస్యలు సృష్టిస్తే మాత్రం కఠినంగా అణిచివేయాలి. తెలంగాణలో ప్రతిపక్ష రాజకీయాలు నేరమయంగా లేవు. ఏపీతో పోలిస్తే చాలా బెటర్ గా ఉన్నాయి. అందుకే అధికార, ప్రతిపక్షాల మధ్య జోరుగా రాజకీయం నడుస్తోంది.

## గోవిందప్ప బాలాజీ దొరికితే భారతి సిమెంట్స్ సీజ్ ?

గోవిందప్ప బాలాజీ. ఇప్పుడీ పేరు తాడేపల్లిలో ప్రముఖంగా వినిపిస్తోంది. ఎవరు దొరికినా పర్వాలేదు ఆయన మాత్రం దొరకకూడదని.. తాడేపల్లిలోని అత్యున్నత వర్గాలు ఆయనను దాచి పెడుతున్నాయి. ఈ గోవిందప్ప బాలాజీ ఎవరో కాదు భారతి సిమెంట్స్ ఆర్థిక వ్యవహాలన్నీ చూసే వ్యక్తి. అలాగే వైఎస్ జగన్మోహన్ రెడ్డి సతీమణి భారతి ఆర్థిక వ్యవహారాల కార్యదర్శి కూడా ఆయనేనని చెబుతున్నారు. ప్రభుత్వం మారిన తర్వాత లిక్కర్ స్కాంలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చిన తర్వాత%ా%.సీఐడీ లాగుతున్న తీగ తమ దాకా వచ్చిందని తెలిసిన తర్వాత ఆయనను ఆజ్ఞాతంలోకి పంపేశారు.ఈ గోవిందప్ప బాలాజీ.. చాలా సొమ్మును భారతి సిమెంట్స్‌లోకి ప్రవహింప చేశారు. ఆ సొమ్ము ఎక్కడిది అన్నది రాబట్టాల్సి ఉంది. నిజానికి అసలు భారతి సిమెంట్స్ జగన్మోహన్ రెడ్డి కుటుంబానికి చెందినది కాదు. అందులో మెజార్టీ వాటాలు అంటే 51శాతం ఫ్రాన్స్ కు చెందిన వికాట్ అనే కంపెనీ కొనేసింది. కానీ ఆ కంపెనీకి చెందిన వాళ్లెవరూ పట్టించుకోరు. అన్నీ భారతి రెడ్డి కనుసన్నల్లోనే జరుగుతాయి. ఎప్పుడో పదిహేళ్ల క్రితమే రెండు వేల కోట్లు పెట్టి భారతి సిమెంట్స్ ను కైవసం చేసుకుని దాన్ని అమ్మినవారికే వదిలి పెట్టిపోయే మహానుభావులు ఎవరు ఉంటారు ?. ఇందులో ఏదో తిరకాసు ఉండకపోతే.అవన్నీ దొరికిపోతాయన్న భయంతోనే ఇప్పుడు గోవిందప్ప బాలాజీని హైడ్ చేసేశారు. ఎక్కడ దాచినా.. ఎప్పుడో ఒకప్పుడు దొరకాల్సిందే. గుట్టు బయటకు లాగాల్సిందే. అయితే ఈ వ్యవహారాలన్నీ జగన్ ను దాటి ఆయన సతీమణి వద్దకు వెళ్తాయనే ఎక్కువ మంది వైసీపీ పెద్దలు ఆందోళన చెందుతున్నారు. భారతి ఆర్థిక వ్యవహారాలు చూసే గోవిందప్ప బాలాజీ దొరికితే చాలా విషయాలను ఆయన చెప్పకూడదనుకున్నా బయటకు లాగేస్తారు. అదే అసలు టెన్షన్.




# రాష్ట్రాన్ని సాధించిన పార్టీ, తెలంగాణ ప్రజల ఇంటి పార్టీ బీఆర్ఎస్ పార్టీ

- కేసీఆర్ పాలనలో సకలజనులు సంతోషంగా ఉన్నారు
- మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్
- షాద్ నగర్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకలు
- పార్టీ జెండాను ఎగురవేసిన మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్
- వరంగల్ సభకు భారీగా తరలిన బీఆర్ఎస్ శ్రేణులు





తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెరవేర్చిన పార్టీ, తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిన పార్టీ, సకలజనులకు సంపూర్ణ సంక్షేమాన్ని అందించిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ అన్నారు. ఆదివారం షాద్ నగర్ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలను పురస్కరించుకొని పార్టీ కార్యాలయ ఆవరణలో గులాబీ జెండాను ఎగరవేసిన అనంతరం మాట్లాడారు. తెలంగాణ ప్రజల చిరకాల వంచను నెరవేర్చి, ప్రత్యేక రాష్ట్రాలు సాధించిన ఘనత విఆర్ఎస్ పార్టీకి దక్కిందని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ అన్నారు. స్వరాష్ట్రంలో కెసిఆర్ పాలనలో అభివృద్ధిలోనే రాష్ట్రాన్ని దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిపామని అన్నారు. కెసిఆర్ పాలన తీరు దేశానికి ఆదర్శంగా నిలిచిందని, సకలజనులకు సంక్షేమ అందించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కిందని అన్నారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రైతుబంధు, రైతు బీమా, దళిత బంధు, బీసీ బంధు, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, కెసిఆర్ కిట్లు వంటి ఎన్నో సంక్షేమ పథకాలు పేద ప్రజల అభివృద్ధికి దోహదపడ్డాయని అభిప్రాయపడ్డారు. కెసిఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని చెప్పారు. టిఆర్ఎస్ పార్టీ అంటేనే తెలంగాణ ప్రజల ఇంటి పార్టీ అని, ఎప్పటికైనా తెలంగాణ ప్రజల బాగోగులను చూచే ఏకైక పార్టీ గులాబీ పార్టీ అని అన్నారు. తెలంగాణ ప్రజల పార్టీ రజతోత్సవ వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉందని, రజతోత్సవాన్ని తెలంగాణ ప్రజలు పండుగల భావిస్తున్నారని చెప్పారు. ఇందులో భాగంగానే వరంగల్లో నిర్వహిస్తున్న రజోత్సవ వేడుకలకు నియోజకవర్గం నుంచి వేలాది మంది కార్యకర్తలు తరలి వెళ్లారు. సభకు వెళ్తున్న వాహనాలకు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ జెండాను ఊపి స్వాగతం పలికారు. ప్రతి పల్లె నుంచి గులాబీ దండు వరంగల్ సభకు తరలివచ్చారని పలువురు నాయకులు చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు. కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పట్టుబట్టి పహల్గామ్‌లో పెళ్లి రోజు జరుపుకున్న జంట

- పహల్గామ్‌లో పర్యాటకుల రాక కొనసాగింపు
- ఇటీవలి ఉగ్రదాడి.. టూరిజంపై చూపని ప్రభావం
- పహల్గామ్‌లో వివాహ వార్షికోత్సవ వేడుక జరుపుకున్న సుశాంత్, ప్రీతి
- ఇటీవలి ఉగ్రదాడి జరిగిన కొద్ది రోజులకే సందర్శన
- పహల్గామ్‌లో సాధారణ స్థితి నెలకొందని సందేశం




జమ్ము కశ్మీర్‌లోని ప్రఖ్యాత పర్యాటక కేంద్రం పహల్గామ్ వద్ద ఉగ్రదాడిలో 26 మంది మరణించి తీవ్ర విషాదం నెలకొన్నప్పటికీ, మహారాష్ట్రకు చెందిన ఓ జంట పట్టుబట్టి అదే ప్రాంతంలో తమ వివాహ వార్షికోత్సవాన్ని జరుపుకుంది. సుశాంత్, ప్రీతి అనే ఈ దంపతులు భయాన్ని వీడి పహల్గామ్‌ను సందర్శించి, ఇక్కడ సాధారణ పరిస్థితులు నెలకొన్నాయనే సందేశాన్ని చాటారు.కొద్ది రోజుల క్రితం జరిగిన ఉగ్రదాడి నేపథ్యంలో పర్యాటకులు కొంత ఆందోళనలో ఉన్నప్పటికీ, సుశాంత్, ప్రీతి మాత్రం తమ వార్షికోత్సవ వేడుకకు పహల్గామ్‌నే ఎంచుకున్నారు. ఇక్కడి పరిస్థితులు సాధారణ స్థితికి వస్తున్నాయని, ఎలాంటి భయాందోళనలు అవసరం లేదని దేశ ప్రజలకు తెలియజేయడమే తమ ముఖ్య ఉద్దేశ్యమని వారు వెల్లడించారు. “పహల్గామ్‌లో జీవితం సాధారణంగానే సాగుతోంది. ప్రజలు ఎంతో ఆప్యాయంగా ఉన్నారు. ఈ సందేశాన్ని అందరికీ చేరవేయాలనే మేము ఇక్కడికి వచ్చాం,” అని వారు పేర్కొన్నారు.కశ్మీర్ లోయలోని అపురూపమైన ప్రకృతి సౌందర్యాన్ని, స్థానిక ప్రజల స్నేహపూర్వక ఆతిథ్యాన్ని దేశ ప్రజలందరూ వచ్చి స్వయంగా అనుభవించాలని సుశాంత్, ప్రీతి పిలుపునిచ్చారు. ఉగ్రవాద ఘటనల వల్ల భయపడకుండా, ధైర్యంగా కశ్మీర్‌ను సందర్శించి, ఇక్కడి పర్యాటక రంగానికి చేయూతనివ్వాలని వారు కోరారు. జమ్మూ కాశ్మీర్‌లో చోటుచేసుకున్న ఉగ్రదాడి సంఘటన గురించి తెలిసినప్పటికీ, పర్యాటకులు పహల్గామ్ అందాలను ఆస్వాదించేందుకు వస్తూనే ఉన్నారు. ఈ క్రమంలో, కాన్పూర్‌కు చెందిన సంజయ్ అనే పర్యాటకుడు తన అనుభవాన్ని పంచుకున్నారు. “మేము 22వ తేదీన కాన్పూర్ నుంచి పహల్గామ్ వెళ్లేందుకు బయలుదేరాం. అదే రోజు జరిగిన సంఘటన (ఉగ్రదాడి) గురించి తెలిసి మేం తీవ్రంగా ప్రభావితమయ్యాం, ఏం చేయాలో పాలుపోలేదు. కానీ, మా ప్రభుత్వపై మాకు పూర్తి నమ్మకం ఉంది” అని ఆయన తెలిపారు.జరిగిన సంఘటన అత్యంత దురదృష్టకరమని పేర్కొంటూనే, ప్రభుత్వం దీనిపై సరైన రీతిలో స్పందిస్తుందన్న విశ్వాసాన్ని సంజయ్ వ్యక్తం చేశారు. “జరిగింది చాలా తప్పు. అయితే, దీనికి మా ప్రభుత్వం తగిన విధంగా బదులిస్తుందని మేము నమ్ముతున్నాం” అని ఆయన అన్నారు. ఈ నమ్మకంతోనే తాము తమ పర్యటనను కొనసాగించాలని నిర్ణయించుకున్నట్లు సంజయ్ వివరించారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
సోమవారం, 28 ఏప్రిల్ 2025



# బిజెపి, కాంగ్రెస్ పార్టీలు విష సర్పాలు

**● బిజెపి పాలనలో దేశంలో అస్సాం నుండి కచ్ వరకు కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు దళితులపై ఆదివాసీలపై హత్యలు, అత్యాచారాలు ● పేద కులాలకు సీఎం కుర్చీ దక్కాలంటే తెలుగు రాష్ట్రాల్లో మాల మాదిగల కలవాలి ● తెలంగాణలో రాబోయే ఎన్నికల్లో బిఎస్పిని ఏ శక్తి ఆపలేదు ● భారతదేశంలో ప్రజా ఉద్యమంగా నీలి విప్లవం ● జై భీమ్ నినాదం మన శక్తి ● నాగర్ కర్నూల్ లో మహనీయుల జయంతి సభలో బీఎస్పీ నేషనల్ కోఆర్డినేటర్ రాజ్యసభ ఎంపీ రాంజీ గౌతమ్ పిలుపు**



**నాగర్ కర్నూల్:** బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ లో నిర్వహించిన బహుజన మహనీయుల జయంతిని జిల్లా అధ్యక్షులు బోనాసి రామచంద్రం అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బహుజన్ సమాజ్ పార్టీ నేషనల్ కోఆర్డినేటర్ రాజ్యసభ ఎంపీ రాంజీ గౌతమ్ మరియు సెంట్రల్ స్టేట్ కోఆర్డినేటర్లు నిమిషాని రామచంద్రం దాగిళ్ళ దయానందరావు మరియు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు బందలి గౌతమ్ కుమార్ లు హాజరై, మహాత్మ జ్యోతిరావు పూలే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మాన్యశ్రీ కాన్షీరామ్ గార్ల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పిస్తూ ప్రసంగించినారు, ఈ సందర్భంగా నేషనల్ కోఆర్డినేటర్ రాజ్యసభ ఎంపీ రాంజీ గౌతమ్ మాట్లాడుతూ భారతదేశంలో దళితులపైన ఆదివాసుల పైన బీసీల పైన దాడులు జరుపుతూ బహుజనుల పట్ల బిజెపి కాంగ్రెస్ పార్టీలు విష సర్పాల కాటేస్తున్నాయి అన్నారు, ఆ విష సర్పాల నుండి కాపాడుటకు దేశవ్యాప్తంగా మహనీయులు మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అంబేద్కర్ల ఆలోచనతో మాన్యవర్ కాన్షీరామ్ పని విధానంతో బిఎస్పి పార్టీ బహుజనుల కోసం పనిచేస్తుందన్నారు, బిజెపి నాగుపాము లాంటిదని కాంగ్రెస్ పార్టీ కట్లపాము లాంటిదని విమర్శించారు, మన మధ్యనే ఉంటూ మనల్ని కాటేస్తున్నాయన్నారు, బిజెపి పాలనలో దేశంలో అస్సాం నుండి కచ్ వరకు కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు దళితులపై ఆదివాసీలపై హత్యలు అత్యాచారాలు రోజు పెరుగుతున్నాయని అందుకోసం బిఎస్పీ పార్టీ బెహన్ జి మాయావతి గారు నేతృత్వంలో దేశవ్యాప్తంగా పోరాటం చేస్తుందన్నారు, మధ్యప్రదేశ్లో ఇద్దరి యువకులను అంబేద్కర్ జయంతికి వెళ్లి వస్తున్న సందర్భంలో జై భీమ్ అని నినాదం పలికినందుకు ఆ యువకులను మనువాదులు చంపేశారని, అదేవిధంగా ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రంలో బరేలి జిల్లా దళిత వాడలో మురికి స్థలాన్ని శుభ్రం చేసుకుని ఆ ప్రాంతానికి అంబేద్కర్ పార్కు అని పేరు పెట్టినందుకు అక్కడి పోలీసులు తుపాకులచే ఆ యువకులను కాల్చి చంపివేశారన్నారు, అంతేకాకుండా దళిత మహిళలైన మన అక్కచెల్లెళ్లపై ప్రతి రోజు హత్యలు అత్యాచారాలు జరుగుతుంటే బిజెపి ,కాంగ్రెస్ పార్టీలు నిద్రలో జోగుతు నిర్లక్ష్యం చేస్తున్నాయన్నారు, అందుకోసమే బీఎస్పీ ఉద్యమం ప్రజా ఉద్యమంగా మారి, దేశంలో నీలి విప్లవంగా రాబోతుందన్నారు, బీఎస్పీ ఉద్యమంతో కాంగ్రెస్ బిజెపి పార్టీలకు భయం పట్టుకుందన్నారు, తెలంగాణ రాష్ట్రంలో గ్రూప్ -1 ప్రిలిమ్స్ పరీక్షలో రిజర్వేషన్లు తీసేసి కాంగ్రెస్ పార్టీ ఎస్సీ ఎస్టీ బీసీలకు అన్యాయం చేస్తూ పేద దళిత ఆదివాసి బిసి కులాల నుండి మన పిల్లలను కలెక్టర్లుగా డిఎస్పీలుగా కాకుండా కుట్ర కుట్ర చేస్తూ వారి అభివృద్ధిని అడ్డుకుంటుందన్నారు, బీహార్ లోని గోపాల్ గంజి ప్రాంతంలో దళిత ఐఏఎస్ ఆఫీసర్ జి కృష్ణయ్య గారిని హత్య చేస్తే కాంగ్రెస్ ఆర్జెడి జెడియు కూటమి పార్టీలు అధికారంలో ఉండి, నిందితులు బయటికి రావడానికి ఆ పార్టీలు పని చేశాయి అన్నారు, అణచివేయబడ్డ కులాలకు సీఎం కూర్చి దక్కాలంటే మాల మాదిగలు తెలుగు రాష్ట్రాల్లో ఏకం కావాలన్నారు, దేశంలో ఎస్సీ ఎస్టీ బీసీల గొంతుకగా బీఎస్పీ మారినందుకు, బిఎస్పి పార్టీని బలహీన పరచాలని దురుద్దేశంతో ఆయా రాష్ట్రాల్లో కుల పార్టీలను , కుల సంఘాలను ప్రోత్సహిస్తూ వాటి ఏర్పాటుకు కుట్ర పన్నుతున్నాయి అన్నారు, బిజెపి కాంగ్రెస్ పార్టీలు నీలి కాంతిని బలహీనపరచడానికి పూనుకున్నాయన్నారు, తెలంగాణ రాష్ట్రంలో బీఎస్పీ పార్టీ గత ఎన్నికల్లో సత్తా చాటేదని, కొందరి కుట్రల వల్ల ఆ పని జరగలేదని, ఆ కారణంగా బీసీ ఎస్టీలకు తీరని నష్టం వాటిల్లిందని, కానీ రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో బీఎస్పీ పార్టీని ఏ శక్తి అధికారంలోకి రాకుండా ఆపలేదన్నారు, జై భీమ్ నినాదం బహుజనుల యొక్క శక్తి అన్నారు, తెలంగాణ యువకులు జై భీమ్ నినాదంతో గ్రామ గ్రామాన బహుజన ఉద్యమాన్ని బలోపేతం చేస్తూ అధికారంలోకి రావాలన్నారు, దేశంలో బీఎస్పీ పార్టీ సామాజిక పరివర్తన ఆర్థిక విముక్తి తో పని చేస్తూ ఉచిత విద్య వైద్యం బహుజనులకు అందించడానికి నిరంతరం బీఎస్పీ పార్టీ పోరాటం చేస్తూ ఎస్సీ ఎస్టీ బీసీలను అధికారంలోకి రావడానికి నిరంతరం కృషి చేస్తుందన్నారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండెల ధర్మేందర్, గొల్ల సతీష్, అంతటి నాగన్న, గ్యార జగన్, బండి పృథ్వీరాజ్, ఏసోబు, కుమార్, గణపురం కృష్ణ, రంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్ దొడ్డి శ్రీనివాస్, మహబూబ్నగర్ జిల్లా ఇన్చార్జి గంగాధర్, ఆ జిల్లాల అధ్యక్షులు పల్నాటి రాములు, రామచంద్రం, బహుజన కళాకారులు రాష్ట్రం నలుమూలలు నుండి రాష్ట్ర కార్యదర్శులు జిల్లా ఇన్చార్జిలు జిల్లా అధ్యక్షులు అసెంబ్లీ అధ్యక్షులు,పార్టీ పదాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నికార్సైన సేవకుడికి నిజమైన పురస్కారం..

**● కేపీని ప్రశంసలతో ముంచెత్తిన వివిధ సంఘాల నాయకులు.. ● జర్నలిస్ట్ కె.పి, శ్యామల దంపతులకు ఘన సత్కారం.. ● రైతు కాలనీ కోట మైసమ్మ ఆలయం వద్ద ప్రత్యేక కార్యక్రమం.. ● అనంతరం ఆధ్యాత్మిక సేవకుడికి సన్మానం ● హాజరైన విష్ణు సహస్రనామ మండలి, రైతు కాలనీ సంక్షేమ సంఘం, కోట మైసమ్మ సేవ సమితి, బీసీ సేన, తదితర ఆధ్యాత్మిక సంఘాలు**





నికార్సైన సేవతో జన హృదయాలను గెలుచుకున్న షాద్ నగర్ సీనియర్ జర్నలిస్ట్ ఎండి ఖాజాపాషా (కేపీ) అని.. అందుకే నిజాయితీగా నిజమైన పురస్కారాన్ని అందుకోగలిగారని వివిధ సంఘాల నాయకులు ప్రశంసలతో ముంచెత్తారు. షాద్ నగర్ పట్టణంలోని కోట మైసమ్మ ఆలయంలో అమావాస్యను పురస్కరించుకొని హోమం, పల్లకి సేవ, అన్నదాన వితరణ వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరిగాయి. దాత శ్రీరామ వెంకటేశం దంపతులు ఈ సందర్భంగా అన్నవితరణ కార్యక్రమాన్ని ఆదివారం అమావాస్య రోజున చేపట్టారు. అనంతరం రైతు కాలనీ సంక్షేమ సంఘం, విష్ణు సహస్రనామ మండలి, కోట మైసమ్మ దేవాలయ సమితి, కాలనీ పెద్దలు పటోళ్ల వెంకటేశ్వర్ రెడ్డి, శుక్రవర్ధన్ రెడ్డి, మల్లేష్ గౌడ్, రామ చంద్రయ్య, జర్నలిస్టు కెపి, డాక్టర్ బుచ్చయ్య, నారాయణరెడ్డి, గోపాల్ రెడ్డి, కార్తీక్ గౌడ్, సంపత్, మురలీమోహన్ అప్పి, ఆలయ పూజారి మొగలిగిద్ద విట్టల్ రావు, విష్ణు సహస్రనామ పారాయణ మండలి సభ్యులు రిటైర్డ్ ఎంఈఓ శివ నాగయ్య, స్వరాజ్ బాబు, నక్క నరసింహులు, గుబ్బ జనార్ధన్, మాణిక్యం, వెంకటేశం, సువర్ణ, సునీత, ధనలక్ష్మి, యాదయ్య, లక్ష్మీదేవి, బిసి సేన షాద్ నగర్ అధ్యక్షురాలు వరలక్ష్మి భాస గోపాల్, చౌదరిగుడ మండల అధ్యక్షురాలు జయ శ్రీకాంత్ తదితరులు జర్నలిస్ట్ సన్మానం కార్యక్రమంలో పాల్గొన్నారు. కేపి, శ్యామల దంపతులను సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ సుప్రీంకోర్టు న్యాయమూర్తి ఎల్వి రమణ చేతుల మీదుగా ఇటీవల ఉత్తమ జర్నలిస్టుగా విజయవాడలో జరిగిన కార్యక్రమంలో పురస్కారం అందుకున్న నేపథ్యంలో ఈ సత్కారాన్ని నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా ఉంటూ ఆలయ ఆధ్యాత్మిక సేవలో పాల్గొంటూ, అదేవిధంగా కాలనీ సంక్షేమానికి కూడా జర్నలిస్ట్ కేపీ నిరంతర కృషి చేస్తున్నారని ప్రశంసించారు. హిందూ ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఏమి జరిగినా ఆ కార్యక్రమాలను విజయవంతం చేస్తూ ముందుకు సాగుతారు అన్నారు. ఆలయాల్లో అన్నదానం, పేదలకు ఆపద సమయాల్లో ఆర్థిక సాయం, మీడియా రంగంలో సేవలు గుర్తు చేశారు. అదేవిధంగా ఒక జర్నలిస్టుగా నియోజకవర్గంలో అందిస్తున్న అనేక రకాల సేవలు ఎంత విలువైనవని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఒకవైపు ముస్లిం సంప్రదాయాలను పాటిస్తూనే మరోవైపు హిందువుల సంప్రదాయాలను పద్ధతులను గౌరవిస్తూ ముందుకు సాగడం కేపీ ప్రత్యేకత అని కొనియాడారు. జర్నలిస్టుగా తన అక్షరాల ద్వారా సమాజం కోసం కృషి చేయడమే కాకుండా, కష్ట సమయాలలో దాతల సహకారంతో ఎందరో అభాగ్యులను ఆదుకున్న గొప్ప మనసని అన్నారు. కేపీ లాంటి వ్యక్తి నేటి సమాజానికి ఎంతో అవసరమని, ఇంకా నటుడిగా గాయకుడిగా జర్నలిస్టుగా కవిగా రచయితగా సామాజిక సేవకుడిగా ఆధ్యాత్మికంగా ఎన్నో రకాలుగా పట్టణంలో సేవలు అందిస్తున్న సందర్భంగా ఆయన సేవలను వారు పేర్కొనడం విశేషం. ఉత్తమ జర్నలిస్టు అవార్డులు ఎన్నో సాధించాలని ఇంకా ఎన్నో జాతీయ స్థాయి పురస్కారాలు అందుకున్నారని తాము సన్మానిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

# ఏపీ లిక్కర్ స్కాంలో అరబిందో ఫార్మా !

ఏపీ లిక్కర్ స్కాంలో అరబిందో ఫార్మా పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఆ సంస్థ నుంచి వంద కోట్ల రూపాయల లోన్ ఇతర కంపెనీలకు ఇప్పించానని విజయసాయిరెడ్డి ప్రకటించారు. అది లోన్ కాదు.. లోన్ రూపంలో లంచం అన్న ఆరోపణలు వస్తున్నాయి. అరబిందో కంపెనీలోకి లిక్కర్ స్కాం ప్రవహించినట్లుగా అనుమానిస్తున్నారు. ఆ కంపెనీ రుణాలు ఇచ్చిందో లేదో తెలియదు కానీ.. చెల్లింపులు మాత్రం జరిగాయని సీఐడీ అధికారులు గుర్తించారు.ఇప్పుడు అరబిందోను కాపాడటానికే విజయసాయిరెడ్డి రుణం అని కవర్ చేసే ప్రయత్నం చేశారు. సజ్జల శ్రీధర్ రెడ్డి కూడా 45 కోట్లు అరబిందో వద్ద రుణం తీసుకున్నానని చెబుతున్నారు. కానీ ఈ సజ్జల శ్రీధర్ రెడ్డి ఆ సంస్థలో బలవంతంగా చేరిన డైరక్టర్ మాత్రమే. ఆ డబ్బులు పెట్టుబడి పెట్టలేదు. అసలు ఎలా ఇచ్చారో.. ఎలా ఖర్చు పెట్టారో స్పష్టత లేదు. కానీ చెల్లింపులు చేశారు. లిక్కర్ స్కాంను వైట్ చేసే వ్యవహారంలో భారతి సిమెంట్స్, పీఎల్ఆర్ ప్రాజెక్ట్స్ తో పాటు అరబిందోను కూడా ఉపయోగించుకున్నారు.ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరబిందో ఫార్మా వారసుడు అయిన శరత్ చంద్రారెడ్డి అరెస్టు అయినప్పుడు ఆ సంస్థ షేర్లు భారీగా పతనం అయ్యాయి. అప్పుడు ఆయనను కంపెనీలోని బాధ్యతల నుంచి తప్పించారు. అరబిందో పేరుతో ఆ శరత్ చంద్రారెడ్డి చేస్తున్న ఇతర వ్యాపారాల పేర్లను మార్చాలని వాటాదార్లు ఒత్తిడి చేశారు. దాంతో ఆయనతో కంపెనీ పేరును ఔరో రియాలిటీ అని మార్చుకున్నారు. ఆ స్కాంతో నేరుగా అరబిందో ఫార్మాకు సంబంధం లేకుండా పోయింది. కానీ ఏపీ లిక్కర్ స్కాంతో మాత్రం నేరుగా సంబంధం ఏర్పడిపోయింది.లిక్కర్ స్కాం కంపెనీలకు అప్పుగా డబ్బులు ఇవ్వాల్సిన అవసరం ఏమిటి ? ఆ లిక్కర్ స్కాం డబ్బుల్ని మళ్లీ తమ ఖాతాల్లో వేసుకోవడం ఎందుకు అన్న ప్రశ్నలు వస్తాయి. ఏపీ దర్యాప్తు సంస్థలు అరబిందోపై దృష్టి పెట్టినప్పుడు.. ఒక వేళ ఐటీ,ఈడీలు రంగంలోకి దిగితే.. వాటి దర్యాప్తులు ప్రారంభమైనప్పుడు అరబిందోఫార్మాకు గడ్డు పరిస్థితి తప్పకపోవచ్చు.





# మైనంపల్లి రోహిత్... ధర్మపురి అర్వింద్ జంట కవులు !

రాజకీయాల్లో ఉన్నప్పుడు కాస్తంత హుందాతనం ఉండాలి. ఎంత రాజకీయ ప్రత్యర్థి అయినా సరే రాజకీయంగా విబేధించవచ్చు కానీ.. వ్యక్తిగతంగా, కుటుంబాల జోలికి వెళ్లకూడదు. కానీ కొంత మంది మాత్రం ఇలాంటి గీతల్ని అసలు పట్టించుకోరు. ఇతరుల్ని ఇష్టం వచ్చినట్లుగా తిట్టేస్తూ ఉంటారు. రాజకీయాల్లోకి కుటుంబాలను తీసుకు వస్తూ ఉంటారు. ఇలాంటివారిలో ఇప్పుడు మైనంపల్లి రోహిత్,ధర్మపురి అరవింద్ జంట కవులుగా మారిపోయారు. ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారు.మైనంపల్లి రోహిత్ కాంగ్రెస్ ఎమ్మెల్యే. తండ్రి మైనంపల్లి హన్మంతరావు పలుకుబడితో ఎమ్మెల్యేగా మెదక్ నుంచి గెలిచారు. పాతికేళ్లు నిండగానే ఆయనకు అవకాశం వచ్చింది. హుందాగా రాజకీయాలు చేయాల్సిన అయన..కేసీఆర్ పైనే విపరీత వ్యాఖ్యలు చేస్తున్నారు.ల వాడు , వీడు అంటూ దుర్భాషలాడుతున్నారు. ఆయన తీరు చూసి అందరూ ఆశ్చర్యపోతున్నారు. కేసీఆర్ వయసు ఎంత.. రాజకీయాల్లో ఆయన అనుభవం ఎంత.. ఈ రోహిత్ వయసు ఎంత అనే ప్రశ్నలు వస్తున్నాయి. ఎన్ని విమర్శలు వస్తున్నా ఆయన మాత్రం తన దారిలో తాను వెళ్తున్నారు.ఇక నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ కేసీఆర్ కుటుంబాన్నే టార్గెట్ చేస్తున్నారు. అందరూ కలిసి కేసీఆర్ ను చంపేస్తారన్న భయంతోనే ఆయన పోయి ఫామ్ హౌస్ లో ఉంటున్నారన్న విచిత్రమైన లాజిక్కులు చెబుతూంటారు. కవిత, కేటీఆర్ లకూ అపాయింట్ మెంట్ కావాలని ..లేకపోతే కలవరని తానేదో వెళ్లి చూసినట్లుగా చెబుతున్నారు. ఇలాంటి గాసిప్పులను ప్రచారంలో పెట్టి ఆ కుటుంబంలో ఏదో గొడవలు ఉన్నాయని అందరికీ తెలిసేలా చేయడమే అర్వింద్ టార్గెట్. కానీ కుటుంబాన్ని ఇలా రాజకీయాలకు వాడటం సరైనది కాదని ఆయన అనుకోవడం లేదు.వీరిని తిట్టి బీఆర్ఎస్ నేతలు వారికి పబ్లిసిటీ ఇవ్వాలనుకోవడం లేదు. ఎమ్మెల్యే రోహిత్ కు కౌంటర్ ఇచ్చినా పెద్దగా చేసినట్లేనని అనుకుంటున్నారు. అరవింద్ కు జిల్లా స్థాయి నేతలు బదులు చెబుతున్నారు. కానీ రాజకీయాల్లో ఇలా మాట్లాడటాన్ని ప్రజలు హర్షించకపోవచ్చు.

# గూగుల్ ప్లాట్స్‌లో క్యాండిల్ ర్యాలీ





**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరిలింగంపల్లి:** జమ్మూ కాశ్మీర్ పహాల్ గామ్మ్ అమాయక వ్యక్తులపై మారణ హోమం సృష్టించిన పాకిస్తాన్ ఉగ్రవాదులను మట్టుపెట్టాలని, అదేవిధంగా ప్రాణాలు కోల్పోయిన వ్యక్తులకు ఆత్మ శాంతి చేకూరాలని శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని గోకుల్ ప్లాట్స్ వెంకటరమణ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు పాకిస్తాన్ ముర్దాబాద్ అంటూ నినాదాలు చేశారు. కేంద్ర ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్న తామంతా ప్రభుత్వానికి మద్దతుగా నిలుస్తామని తెలిపారు. గోకుల్ ప్లాట్స్ వెంకటరమణ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సాంబయ్య, ఆవుల సంజీవరెడ్డి, ప్రకాష్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, ప్రభాకర్, పీతాని శ్రీను, దేవా హరిబాబు హరి శివాజీ ప్రకాష్ సుబ్బారావు నాగమణి లావణ్య కారు శివాని భవాని సుశీల దుర్గారావు గుమ్మడి శీను శాంతి ర్యాలీలో పాల్గొన్నారు

# ఉగ్రదాడి దోషులను వదిలిపెట్టం: నరేంద్ర మోదీ

**● పహల్గామ్ ఉగ్రదాడిపై ప్రధాని మోదీ తీవ్ర స్పందన ● దాడికి పాల్పడిన వారికి, కుట్రదారులకు కఠిన శిక్ష తప్పదని హెచ్చరిక ● బాధితుల కుటుంబాలకు తప్పక న్యాయం చేస్తామని హామీ ● కశ్మీర్‌లో శాంతి, అభివృద్ధిని చూసి శత్రువులు కుట్ర పన్నారు ● ఉగ్రవాదంపై పోరులో దేశ ఐక్యతే కీలకమని మోదీ ఉద్ఘాటన**




జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో అమాయక పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్రంగా ఖండించారు. ఈ అమానవీయ చర్యకు పాల్పడిన ఉగ్రవాదులకు, దీని వెనుకున్న కుట్రదారులకు అత్యంత కఠినమైన శిక్ష తప్పదని ఆయన గట్టిగా హెచ్చరించారు. బాధితుల కుటుంబాలకు తప్పకుండా న్యాయం జరుగుతుందని ప్రధాని భరోసా ఇచ్చారు. ఆదివారం తన నెలవారీ రేడియో కార్యక్రమం 'మన్ కీ బాత్' 121వ ఎపిసోడ్‌లో జాతినుద్దేశించి ప్రసంగిస్తూ మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు.ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి ప్రతి భారతీయుడినీ కలచివేసిందని ప్రధాని ఆవేదన వ్యక్తం చేశారు. "ఈరోజు మీతో నా మనసులోని మాట పంచుకుంటున్న వేళ, నా హృదయం తీవ్ర వేదనతో నిండి ఉంది. పహల్గామ్ ఉగ్రదాడి ప్రతి పౌరుడి హృదయాన్ని గాయపరిచింది. బాధితుల కుటుంబాల పట్ల ప్రతి భారతీయుడూ తీవ్ర సానుభూతి వ్యక్తం చేస్తున్నాడు. ఏ రాష్ట్రానికి చెందిన వారైనా, ఏ భాష మాట్లాడే వారైనా, ఈ దాడిలో తమ ఆత్మీయులను కోల్పోయిన వారి బాధను అనుభవిస్తున్నారు" అని మోదీ తెలిపారు.ఉగ్రవాద దాడి చిత్రాలను చూసిన తర్వాత ప్రతి భారతీయుడు ఆగ్రహంతో రగిలిపోతున్నాడని తాను అర్థం చేసుకోగలనని ప్రధాని అన్నారు. "ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే వారి నిరాశకు, పిరికితనానికి పహల్గామ్ దాడి అద్దం పడుతోంది" అని ఆయన పేర్కొన్నారు. కశ్మీర్‌లో శాంతియుత వాతావరణం నెలకొంటున్న తరుణంలో, పాఠశాలలు, కళాశాలలు తిరిగి కళకళలాడుతున్న వేళ, అభివృద్ధి పనులు ఊపందుకున్న సమయంలో, ప్రజాస్వామ్యం బలపడుతున్నప్పుడు, పర్యాటకుల సంఖ్య రికార్డు స్థాయిలో పెరుగుతున్నప్పుడు, యువతకు కొత్త అవకాశాలు లభిస్తున్నప్పుడు.. దేశ శత్రువులకు, జమ్మూకశ్మీర్ శత్రువులకు ఇదంతా నచ్చలేదని ప్రధాని విమర్శించారు. "కశ్మీర్‌ను మళ్లీ నాశనం చేయాలనే ఉద్దేశ్యంతోనే ఉగ్రవాదులు, వారి యజమానులు ఇంత పెద్ద కుట్ర పన్నారు" అని మోదీ ఆరోపించారు.ఉగ్రవాదంపై జరుగుతున్న ఈ యుద్ధంలో 140 కోట్ల మంది భారతీయుల ఐక్యతే దేశానికి అతిపెద్ద బలమని ప్రధాని నొక్కిచెప్పారు. "ఈ ఐక్యతే ఉగ్రవాదంపై మన నిర్ణయాత్మక పోరాటానికి ఆధారం. ఈ సవాలును ఎదుర్కోవడానికి మన సంకల్పాన్ని మరింత బలోపేతం చేసుకోవాలి. ఒక దేశంగా మనం బలమైన సంకల్ప శక్తిని ప్రదర్శించాలి. ఈ ఉగ్రదాడి తర్వాత యావత్ దేశం ఒకే గొంతుకతో మాట్లాడుతున్న విషయాన్ని నేడు ప్రపంచం గమనిస్తోంది" అని ఆయన అన్నారు.ఈ దాడి ఘటనపై ప్రపంచవ్యాప్తంగా వస్తున్న సంతాప సందేశాలను ప్రధాని ప్రస్తావించారు. "భారతీయులమైన మనం అనుభవిస్తున్న ఆగ్రహాన్నే యావత్ ప్రపంచం కూడా అనుభవిస్తోంది. ఉగ్రదాడి తర్వాత ప్రపంచవ్యాప్తంగా సంతాప సందేశాలు వెల్లువెత్తుతున్నాయి. ప్రపంచ నాయకుల నుంచి నాకు ఫోన్ కాల్స్, సందేశాలు అందాయి. వారంతా ఈ ఘోరమైన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించారు. ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు సంతాపం తెలిపారు. ఉగ్రవాదంపై మన పోరాటంలో 140 కోట్ల మంది భారతీయులతో యావత్ ప్రపంచం నిలుస్తోంది" అని మోదీ వివరించారు."బాధిత కుటుంబాలకు నేను మరోసారి హామీ ఇస్తున్నాను, మీకు న్యాయం జరుగుతుంది. కచ్చితంగా న్యాయం జరుగుతుంది. ఈ దాడికి పాల్పడిన వారు, కుట్రదారులు అత్యంత కఠినమైన ప్రతిస్పందనను ఎదుర్కోవాల్సి ఉంటుంది" అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పునరుద్ఘాటించారు.

## చేపలు పట్టడానికి వెళ్లి ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి...



**తెలుగు వెలుగు ఏప్రిల్ 27:** బుల్కాపూర్ గ్రామ శివారులో గల గూడెపు ఓడక కుంట లో (చెరువు) గడ్డం లక్ష్మయ్య (44) ఈ రోజు మధ్యాహ్నం అందాజ 12 గంటలకు శవంగా కనిపించడంతో, మృతుని భార్య గడ్డం జయమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృత దేహాన్ని చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి విచారణ చేస్తున్న పోలీసులు.భార్య జయమ్మ ఫిర్యాదు మేరకు, తన భర్త నిన్న ఉదయం 10 గంటల నుండి కనపడటం లేదని, చుట్టు పక్కల వెతకగా కనపడగా, తన భర్త కి మూర్ఛ లేదా ఫిట్స్ వస్తాయని, చేపల కోసం చెరువులోకి వెళ్ళగానే ఫిట్స్ వచ్చినట్లుగా కనపడుతుందని, గతంలో కూడా తన భర్త కి 4-5 సార్లు ఫిట్స్ వచ్చి కింద పడిపోయాడని తెలిపింది.మృత దేహాన్ని పోస్ట్ మార్టం చేసి కుటుంబ సభ్యులకు ఇచ్చి విచారణ చేస్తున్నామని శంకరపల్లి సీఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

## రాందేవ్ ఆసుపత్రిలో ఉచిత వైద్య శిబిరం...

**- ముఖ్య అతిథిగా పాల్గొని శిబిరాన్ని ప్రారంభించిన వడ్డేపల్లి...**



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లిలోని రాందేవ్ రావ్ ఆసుపత్రి వారు నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆసుపత్రి వర్గాల ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఉచిత వైద్య శిబిరంలో కూకట్ పల్లీ జోన్ యొక్క పారిశుధ్య కార్మికులకు అందిస్తున్న ఉచిత ఆరోగ్య తనిఖీ రక్త పరీక్షలు అతి తక్కువ ధరలో ఉచితంగా కార్మికులకు అందిస్తున్నందుకు ఆసుపత్రి యాజమాన్యాన్ని అభినందించారు. ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పారిశుద్ధ కార్మికులకు తెలియజేశారు. అనంతరం వారి ఆహ్వానాన్ని మన్నించి కార్యక్రమానికి విచ్చేసి వారిని సంతోషపరిచినందుకు రాందేవరావ్ సీఈఓ యోబు ఆధ్వర్యంలో హాస్పిటల్ యాజమాన్యం వారు వడ్డేపల్లి రాజేశ్వరరావుని ఘనంగా సన్మానించారు. ప్రజల సౌకర్యార్థం హాస్పటల్ అభివృద్ధికై భవిష్యత్తులో మా వంతు సహకారం హాస్పిటల్ యాజమాన్యం వారికి కచ్చితంగా ఉంటుందని వారితో కలిసి ప్రజలకు సేవలు అందిస్తామని రాజేశ్వరరావు తెలియజేశారు.

## బిజెపి నేత తూము శైలేష్ కుమార్ నివాసంలో మన్‌కి బాత్ కార్యక్రమం...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మన్ కి బాత్ 121'వ ఎపిసోడ్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా (అర్బన్) కార్యదర్శి తూము శైలేష్ నివాసంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు మూసాపేట్ డివిజన్ బిజెపి నాయకులు కార్యకర్తలతో కలిసి శ్రద్ధగా (హిందీలో) వీక్షించారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లికి చెందిన పలువురు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## మూసాపేటలో శాశ్వత అమావాస్య అన్నదాన కార్యక్రమం...

**● ప్రత్యేక పూజలు నిర్వహించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు...**





**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** శాశ్వత అమావాస్య అన్నదాన కార్యక్రమం లో భాగంగా ఆదివారం మూసాపేట్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మూసాపేట్ వినాయక మండపం వద్ద అన్న సమారాధన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి మూసాపేట్ ఆర్యవైశ్య సంఘం సభ్యుల ఆహ్వానం మేరకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. వారి ఆహ్వానాన్ని మన్నించి కార్యక్రమానికి విచ్చేసినందుకు రాజేశ్వరరావుని సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం సోదరులు అన్నదాన కార్యక్రమాన్ని రాజేశ్వరరావు చేతుల మీదగా ప్రారంభించి అన్న ప్రసాదాల వితరణ సుమారు 500 మంది వరకు అందజేశారు. అన్నదాన కార్యక్రమం ప్రతినెల నిర్వహించి ఎంతోమంది ఆకలి తీరుస్తున్నటువంటి ఆర్యవైశ్య సోదరులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని, అదేవిధంగా వారు చేపట్టిన ఈ కార్యక్రమం చాలా మంచిదని వారికి మా తరఫున ఎప్పుడు ఏ సహాయం కావాల్సి వచ్చినా పూర్తి సహకారం అందజేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు ఉప్పల చంద్రశేఖర్ గుప్త, జి కృష్ణమూర్తి గుప్తా, బి పూర్ణచంద్రరావు గుప్తా,మంచాల శ్రీనివాసరావు గుప్తా,పంచశీల శ్రీనివాస్ రావు, ఇలగల సాయి ప్రసాద్,నువ్వుల లక్ష్మణ్, మంచాల శ్రీధర్, బిజ్జాల నాగేందర్, ఈరంటి నవీన్, సత్యనారాయణ, శ్రీనివాస్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కూకట్పల్లి బిజెపి కార్యాలయంలో మన్‌కి బాత్ కార్యక్రమం..

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** ప్రతి నెల చివరి ఆదివారం నాడు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జాతిని ఉద్దేశిస్తూ 'మన్ కీ బాత్' (తన మనసులోనీ మాటను) టీవీ చానల్స్ సామాజిక మాధ్యమాల ద్వారా దేశ ప్రజలతో వ్యక్తపరుస్తూ వస్తున్నారు. ఈ సందర్భంగా ఈనెల చివరి ఆదివారం మన్ కి బాత్ 121 ఎపిసోడ్, కూకట్ పల్లి డివిజన్ బూత్ నెంబర్ 13 లో బూత్ అధ్యక్షుడు కట్ట శంకర్ రెడ్డి పోలింగ్ బూత్ లో కార్యకర్తలు, స్థానిక ప్రజలతో కలిసి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని కార్యక్రమన్నీ తెలుగులో వీక్షించారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా మోడీ బలమైన సందేశంఇచ్చారని ఐక్యతకు ప్రాధాన్యత ఇస్తూ ప్రపంచం మొత్తం భారతదేశంతో నిలిచిందనీ ఉగ్రవాదానికి వ్యతిరేకంగా బలమైన సందేశం మోడీ ఇచ్చారని రాజేశ్వర రావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాయినేని సూర్యప్రకాష్ రావు, అర్శనపల్లి సూర్యారావు, బిజెపి సీనియర్ నాయకులు జి. పాపరావు, రాష్ట్ర ఓబిసి మోర్చా నాయకులు శ్రీనివాస్ గౌడ్,డివిజన్ అధ్యక్షుడు అనంత నాగరాజు, డివిజన్ నాయకులు కట్ట శంకర్ రెడ్డి, కృష్ణప్రియ, ఫణీంద్ర శర్మ ,సంతోష్ గుప్తా, మంజునాథ్ ,విశాల్ సాగర్ ,శేఖర్, రమణారెడ్డి వివిధ మోర్చాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ అదిరింది గురూ



**తెలుగు - వెలుగు, తూ.గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** పంచాయతీలు, సచివాలయాలు,ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లో కొంతమంది అధికారులు లేదా కొద్దిమంది సిబ్బంది వ్యవహరిస్తున్న తీరుపై కొద్ది కాలంగా ప్రజలు అసంతృప్తితో ఉన్నారు.అనపర్తి సచివాలయం-4 లో కొద్దిమంది సిబ్బంది వ్యవహార శైలి పై ఎప్పటి నుండో ఆ ప్రాంత ప్రజలకు అసంతృప్తి, అసహనం ఉన్నప్పటికీ తమకు రావాల్సిన పథకాలు ఆపెస్తారనే భయంతో మిన్నకుండిపోతున్నారు.గత వైసిపి ప్రభుత్వ హయాంలో వితంతు పింఛన్ కోసం వెళితే సరిగ్గా స్పందించలేదని సిబ్బందిని గట్టిగా నిలదీస్తే వారిపై కక్ష కట్టి వారికి ఏడాది కాలం పింఛను రాకుండా చేశారనే ఆరోపణ ఉంది.ఎప్పుడూ ఖాళీగా కూర్చొని కహానీ చెప్పుకుంటారే కానీ పని మాత్రం చేయరనే విమర్శలు సచివాలయం -4 సిబ్బంది పై ఉన్నాయి.రేపో వెళ్ళుండో రండి ఈ రోజు చాలా పని ఉందంటూ వాయిదా వేయడం పరిపాటిగా ఈ సచివాలయంలో మారింది.అయితే శనివారం అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కొన్ని సచివాలయాలు, పంచాయతీల్లో ఆకస్మిక తనిఖీ నిర్వహించడం సచివాలయం -4 లో పనితీరు పై అసహనం వ్యక్తం చేయడంతో ఆ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఇదే విధంగా ఎమ్మెల్యే తరచూ ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని అప్పుడే పనితీరు మెరుగుపడుతుందని పలువురు కోరుకుంటున్నారు.ఆకస్మికతనిఖీ నిర్వహించిన ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డిని పలువురు అభినందిస్తున్నారు.

## ఏడు లక్షల 20 వేల విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి నియోజకవర్గం లోని వివిధ డివిజన్లకు సంబంధించిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 17 మంది లబ్ధిదారులకు సుమారు 7లక్షల 20 వేల రూపాయల విలువ గల చెక్కులను కూకట్పల్లి భాగ్యనగర్ కాలనీ లోని జివిఆర్ కార్యాలయం వద్ద లబ్ధిదారులకు ఆదివారం అందజేశా రూ. కూకట్పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, కూకట్పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు ఇంకా తిధిగా పాల్గొని పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కూకట్పల్లి డివిజన్ అధ్యక్షులు మేకల రమేష్, గోవింద్ గౌడ్, వాసు, మల్లేష్ యాదవ్, రాజు యాదవ్,రమణ, నరేందర్, బండి సుధ, జ్యోతి మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బండి రమేష్ కి , గొట్టుముక్కల వెంకటేశ్వర రావుకి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎర్రమట్టి తరలించే లారీల డ్రైవర్లకు కౌన్సెలింగ్...!

**- కురవి ఎఎస్సై వెంకన్న**

**కురవి, ఏప్రిల్ 25:** ఎర్ర మట్టి రవాణా చేస్తున్న లారీలపై పట్టాలు లేకుండా రవాణా చేస్తుండటంతో లారీ వెనుక నుండి వచ్చే ప్రయాణీకులకు కండ్లలో మట్టి పడి ప్రమాదాలు జరుగుతున్నాయని.లారీ డ్రైవర్ లపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎర్ర మట్టి తరలించే లారీలపై పట్టాలు లేకుండా నడపకూడదని కురవి ఎఎస్సై వెంకన్న కురవి జాతీయ రహదారిపై లారీ డ్రైవర్ లకు కౌన్సెలింగ్ ఇచ్చారు.. దాంతో తమ తప్పు తెలుసుకున్న లారీ డ్రైవర్ లు వెంటనే ఎర్రమట్టి తరలించే లారీలపై పట్టాలు కప్పి ముందుకు కదిలారు. దాంతో కురవి ఎఎస్సై వెంకన్న ను పలువురు ప్రయాణికులు అభినందించారు.





## బాలాజీ నగర్‌లో టిఆర్ఎస్ జండా ఆవిష్కరణ...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలాజీనగర్ డివిజన్ లో బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ పండుగ సంబరాలు ఆదివారం ఘనంగా జరిగాయి.భారత రాష్ట్ర సమితి 25 వసంతాల రజతోత్సవ వేడుకల్లో భాగంగా బాలాజీనగర్ ఆంజనేయనగర్, ప్రగతి నగర్ లలో డివిజన్ అధ్యక్షులు సిహెచ్ ప్రభాకర్ గౌడ్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డికి గ్రామ పంచాయతీ వర్కర్స్ సన్మానం



**కురవి, ఏప్రిల్ 27:** ఆత్మ మరిపెడ డివిజన్ చైర్మన్ గా ఎన్నికైన సందర్భంగా గ్రామపంచాయతీ వర్కర్ సీనియర్ ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు కురవి మండల కేంద్రంలో సింగ్ రమేష్ దడగల నరసయ్య ఇరుగు సుగుణల ఆధ్వర్యంలో కురవి గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ( ఏ ఐ టి యు సి అనుబంధం) ఘనంగా సన్మానించారు. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ హక్కుల కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ ప్రభుత్వ విప్పు రామచంద్రనాయక్ గారి సహకారంతో వారికి అన్ని విధాల ప్రభుత్వపరంగా సహాయం అందేటట్టు చూస్తానని అన్నారు. సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న, తురక రమేష్ లు పాల్గొన్నారు.

## గాంధిరోడ్డు వీక్లీ మార్కెట్‌లో బిఆర్ఎస్ పార్టి గద్దె నిర్మించి పార్టి జెండా ఆవిష్కరణ..



**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 27:** ఈ రోజు నగరంలోని 45వ డివిజన్ గాంధిరోడ్డు, వీక్లీ మార్కెట్ లో రజోత్సవ బహిరంగ సభకు బయలుదేరుతు బిఆర్ఎస్ పార్టి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా తెలంగాణ జెండా ఆవిష్కరణ చేసి, మొదటిసారిగా జెండా ఆవిష్కరణ చేసిన సందర్భంగా ఆనందం వ్యక్తం చేస్తూ బిఆర్ఎస్ పార్టి గద్దెను నిర్మించి పార్టి జెండాను ఎగురవేసిన బిఆర్ఎస్ పార్టీ లీడర్, మాజీ కార్పొరేటర్ బోయిన్‌పల్లి శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టి నాయకులు మొహమ్మద్ షబ్బీర్, సాయి తదితరులు పాల్గొన్నారు.



# పచ్చి తాగుబోతువి.. అడ్డంగా దోచుకున్న ఆంబోతువి..

- నువ్వా కాంగ్రెస్ ను విమర్శించేది..?
- మీ కుటుంబానికి ఉద్యోగాలు.. వాళ్ళవే అడ్డగోలు దోపిడీలు..
- నువ్వు ఆలీబాబా.. నీ ఎమ్మెల్యేలు 40 దొంగలు..
- దళితులకు మూడు ఎకరాలు ఇచ్చావా..?
- దళితుడిని ముఖ్యమంత్రి చేశావా..?
- అమరవీరులను కనీసం పలకరించావా..?
- రైతులు, విద్యార్థుల మరణాలకు కారణం నువ్వు కాదా..?
- పేద మహిళలు తిరిగే ఉచిత బస్సును హేళన చేస్తావా.. సిగ్గుందా..?
- నీ నిజ స్వరూపం ప్రజలకు తెలుసు కాబట్టే దించారు..
- ఏడాదిన్నర ఫామ్ హౌస్ లో పడుకున్న తెలంగాణ బకాసురుడివి
- నువ్వు రాహుల్ గాంధీ కాలి గోటికి సరిపోవు..
- సోనియాగాంధీ కాళ్లు పట్టుకున్న సంగతి మర్చిపోయావా..?
- మా సీఎంను విమర్శించేటంత గొప్పవాడివి కావు
- మాజీ సీఎం కేసీఆర్ పై నిప్పులు చెరిగిన షాద్ నగర్ "ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్"..
- కెసిఆర్ కు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఘాటైన కౌంటర్



పీకలదాకా తాగి ఇన్ని రోజులు ఫామ్ హౌస్ లో గురకలు పెట్టిన పచ్చి తాగుబోతువి.. 10 సంవత్సరాల పాటు రాష్ట్రాన్ని అడ్డంగా దోచుకున్న ఆంబోతువి.. నువ్వు కాంగ్రెస్ పాలన గురించి మాట్లాడుతున్నావా..? తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ ను విమర్శించే అర్హత ఉందా..? నీ కుటుంబానికి తప్ప రాష్ట్రానికి నువ్వు చేసింది ఏమిటి..? దేవుడి మీద ప్రమాణాలు చేసి అబద్ధాలు చెప్పింది ఎవరు.?. నీవు నీ కుటుంబ సభ్యులు మొత్తం కలిసి సోనియా గాంధీ కాళ్లు పట్టుకొని తెలంగాణ అడిగింది ఎవరు..?పదేళ్లపాటు తెలంగాణను అడ్డంగా దోచుకుని తెలంగాణ ఆస్తులను తెగనమ్మి రెపో మాపో జైలులో చిప్పకూడు తినబోతున్న నీకు నీ కుటుంబ సభ్యులకు కొంచెమైనా ఇంకిత జ్ఞానం ఉందా? అంటూ.. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ "వీర్లపల్లి శంకర్" బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ ను ప్రశ్నించారు. బీఆర్ఎస్ రజతోత్సవ ఉత్సవంలో భాగంగా వరంగల్ జిల్లాలో కేసిఆర్ ప్రసంగంపై ఆయన తీవ్రస్థాయిలో స్పందించారు. నాయకులు, ఎమ్మెల్యేలతో మొదలుకొని నీ కొడుకు, కూతురు, అల్లుడిని రాష్ట్రం మీద వదిలి అడ్డంగా దోచుకునేందుకు అనుమతులు ఇచ్చావు. ఫామ్ హౌస్ లో కూర్చుని మందు కొడుతూ కమిషన్ల సూట్ కేసులు అందుకున్నావు.. నువ్వు కాంగ్రెస్ పాలన గురించి మాట్లాడడం విచిత్రంగా ఉందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్ల కేసీఆర్ పాలన అడ్డగోలు దోపిడీకే సరిపోయిందని అన్నారు. ఉద్యమంలో ప్రాణాలకు తెగించి పోరాడిన అమరవీరుల కుటుంబానికి గాని, తెలంగాణ పోరాట యోధులకు గాని ఏం చేశాడో చెప్పాలని ప్రశ్నించారు. ఇంటికో ఉద్యోగం ఇస్తానని చెప్పి అధికారంలోకి వచ్చాక యువతను రోడ్డుపాలు చేసింది కేసీఆర్ కాదా ..అని ప్రశ్నించారు. దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానని, వారికి మూడు ఎకరాల భూమి ఇస్తానని వాగ్దానం చేసి వారిని ఎంత మోసం చేశాడో అందరికీ తెలుసు అన్నారు. రాష్ట్రానికి ఉద్యోగాలు ఇవ్వలేదు గాని తన కుటుంబానికి మాత్రం ఉద్యోగాలు ఇచ్చాడని, ఎంపీగా కవిత ఓటమిపాలు అయితే వెంటనే ఎమ్మెల్సీగా పోస్టు ఇచ్చి ప్రోత్సహించాడని ఎద్దేవా చేశారు. ఇక తండ్రి అధికారాన్ని చూసుకొని రెచ్చిపోయిన కొడుకు కేటీఆర్ డ్రగ్స్ మాఫియా కు లీడర్ గా మారారని ఆరోపించారు. ఫార్ములా రేసులో అడ్డగోలుగా సంపాదించాడన్నారు. ఎక్కడపడితే అక్కడ భూములు ఆక్రమించాడని, ఇంటర్మీడియట్ ప్రశ్నాపత్రాల లీకేజీ తో 20 మంది విద్యార్థులు మరణానికి కెసిఆర్ కుటుంబం కారణమయ్యారని ధ్వజమెత్తారు. నిరుద్యోగులను ఆగం చేసి, రేషన్ కార్డులు ఇవ్వకుండా నిరుపేదలను ఆగం చేసి ఇప్పుడు ఆరిందలా మాట్లాడడం హాస్యాస్పదమన్నారు. వరంగల్ ను ఇస్తాంబుల్ చేస్తానన్న కెసిఆర్ ఈరోజు సిగ్గు లేకుండా అక్కడ బహిరంగ సభ పెట్టడం ఆశ్చర్యంగా ఉందన్నారు. కాళేశ్వరం అవినీతి కేసులో త్వరలోనే జైలు ఊచలు లెక్కపెట్టేందుకు మామ అల్లుళ్లు సిద్ధంగా ఉండాలని హెచ్చరిక జారీ చేశారు. ఒక ఇంజనీరే 200 కోట్లకు పైగా అడ్డంగా దొరికిపోతే ఇంకా ఎన్ని వేలకోట్ల అవినీతి జరిగిందో వేరేగా చెప్పనక్కర్లేదని వీర్లపల్లి శంకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ఉచిత బస్సు అంత చులకనా..?** నిరుపేదల ప్రయాణ సాధనమైన ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయాన్ని కల్పించడం వల్ల గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణ ప్రాంతాలకు వచ్చి పనులు చేసుకుని కూలీలు, చిరు ఉద్యోగులు, చిరు వ్యాపారులకు ఎంతో మేలు జరుగుతుంటే ఆ పథకాన్ని కూడా కేసిఆర్ హేళన చేసి మాట్లాడడం మహిళలను అవమానించడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేద మహిళల రథమైన బస్సులను అవమానించిన కెసిఆర్ దిష్టిబొమ్మలను మహిళలు రాష్ట్ర వ్యాప్తంగా తగలబెట్టాలని పిలుపునిచ్చారు. దేవుడి మీద ఒట్టు వేసి సీఎం రేవంత్ రెడ్డి అబద్ధాలు చెబుతున్నాడు అంటూ మాట్లాడుతున్న కేసీఆర్ షాద్ నగర్ నియోజకవర్గంలోని జహంగీర్ పీర్ దర్గానీ అభివృద్ధి చేస్తానని, 100 కోట్ల నిధులు ఇస్తానని ప్రకటించి ఎందుకు మోసం చేశారో చెప్పాలని ప్రశ్నించారు. యాదాద్రి ఆలయం అభివృద్ధి పేరిట అడ్డగోలుగా దోపిడీ చేసి ఇప్పుడు దేవుడి పేరు చెప్పే అర్హత కేసిఆర్ కు ఎంత మాత్రం లేదన్నారు. ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్లు ఇస్తామన్న కెసిఆర్ 10 ఏళ్లలో ఎందుకు ఇవ్వలేకపోయారని ప్రశ్నించారు. నేరెళ్లలో దళిత యువకులను చిత్రహింస పెట్టడం, ఖమ్మంలో రైతులకు సంకెళ్లు వేసి జైలుకు పంపడం, అంగన్వాడీ మహిళల మీద దాడులు, ఇసుక దందాలో వేలకోట్ల సంపాదన, పంచాయతీ బిల్లులకు ఎగనామం, నిరుద్యోగుల పట్ల మోసం, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయలో అడ్డగోలు కమిషన్ల దోపిడీ, ధరణి పేరిట విలువైన భూముల ఆక్రమణ, సాక్షాత్తు ఆయన కూతురు కల్వకుంట్ల కవిత లిక్కర్ కుంభకోణంలో వందల కోట్ల దోపిడీ.. ఇవన్నీ పదేళ్ల పాలనలో కెసిఆర్ ఘనతలు అని ఎద్దేవా చేశారు. కెసిఆర్ పాలనలో ఏ వర్గం కూడా సంతోషంగా లేదని, నిరుద్యోగులతో పాటు ఉద్యోగులను కూడా మోసం చేశారని అన్నారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీల గురించి మాట్లాడే అర్హత కేసిఆర్ కు లేదని, కెసిఆర్ వారి కాలి ధూళితో సమానమని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రాన్ని వివిధ పథకాల ద్వారా అభివృద్ధి వైపు ముందుకు తీసుకొని పోతున్న సీఎం రేవంత్ రెడ్డిని ఏమైనా అంటే సహించేది లేదని, కెసిఆర్ కు తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు

## వివేకానంద నగర్ డివిజన్ నుండి వరంగల్ సభకు భారీగా తరలి వెళ్లిన బిఆర్ఎస్ శ్రేణులు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ నుంచి డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు ఆధ్వర్యంలో వరంగల్ బహిరంగ సభకు కార్యకర్తలు అభిమానులు భారీగా తరలి వెళ్లారు. వరంగల్ లో జరగబోయే బీఆర్ఎస్ పార్టీ 25 వసంతాలు రజతోత్సవ సభ సందర్భంగా మాధవరం నగర్ కాలనీ బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్ కార్యాలయం దగ్గర బీఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరించుకొని డివిజన్ లో డప్పు వాయిద్యాలతో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులతో కలిసి సభ ప్రాంగణానికి బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాధవరం రోజా దేవి మాట్లాడుతూ శేర్లింగంపల్లి నియోజకవర్గం ప్రజలకు భారత రాష్ట్ర సమితి 25 వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ పార్టీని స్థాపించి 14 సంవత్సరాలు రాష్ట్రంలో ఉన్న ప్రజలందరినీ కలుపుకొని పోరాటం చేసిన యోధుడు తెలంగాణ జాతిపిత రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. కేసీఆర్ గారు 14 ఏళ్లు పోరాడి తెలంగాణను తీసుకొచ్చి పది సంవత్సరంలో రాష్ట్రంలో అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలు చేసి దేశంలోనే రాష్ట్రాన్ని నంబర్ వన్ గా తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్ అని అన్నారు. అప్పుడు కాంగ్రెస్ పార్టీ ఇతర పార్టీలు రాష్ట్రాన్ని పాలించి అభివృద్ధి చేయలేకపోయారని ఇప్పుడు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 16 నెలల్లో ప్రజల వ్యతిరేకత తెచ్చుకున్నారని రాబోయే రోజుల్లో కేసీఆర్ కి ఓటు వేసి మళ్లీ ముఖ్యమంత్రి చేసి రాష్ట్రాన్ని నెంబర్ వన్ గా చేసుకోవాల్సిన బాధ్యత మన అందరి మీద ఉందని అన్నారు. తెలంగాణను తెచ్చిన కేసీఆర్ కి తెలంగాణ ప్రజలు అందరూ రుణపడి ఉంటారని అన్నారు. 25 వసంతాల రజతోత్సవ సభకు డివిజన్ నుంచి వందలాదిగా తరలి వెళ్లడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు,గొట్టిముక్కల పెద్ద భాస్కర్ రావు, టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, ఉద్యమకారులు మహిళా నాయకురాలు విద్యార్థి విభాగం నాయకులు కెసిఆర్ అభిమానులు బీఆర్ఎస్ పార్టీ అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.




## గృహ కార్మికులకు కేంద్ర కార్మిక చట్టాన్ని రూపొందించాలి

**ముంబై ఏప్రిల్ 27 :** శనివారం ముంబై దాదార్లోని అంబేద్కర్ భవనంలో మహారాష్ట్ర రాష్ట్ర సమన్వయ కమిటీచే దేశంలో గృహ కార్మికుల కోసం కేంద్ర చట్టం రూపొందించాలని 29 జనవరి 2025నాటి సుప్రీంకోర్టు ఆదేశాన్ని అమలు చేయాలంటూ రాష్ట్రస్థాయి సమావేశం జరిగింది. ఈ సదస్సుకు 28జిల్లాల నుంచి 2000 మంది గృహ కార్మికుల ప్రతినిధులు హాజరయ్యారు. సర్వ శ్రమిక్ సంఘటన కార్మిక నేత కామ్రేడ్ ఉదయ్ భట్ అధ్యక్షత వహించగా పలు జిల్లాల ప్రతినిధులు ప్రసంగించారు. సభకు శివసేన (యు.టి.బి) ఎమ్మెల్యే మహేష్ సావంత్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సమావేశంలో సుప్రీంకోర్టు ఆదేశం ప్రకారం ఏప్రిల్ 26 నుంచి జూలై 31 వరకు 3నెలల వ్యవధిలో దేశవ్యాప్తంగా గృహ మహిళ కార్మికుల కోసం "కేంద్ర కార్మిక చట్టాన్ని" రూపొందించడానికి కార్మిక మంత్రిత్వ శాఖ, మహిళా శిశు, మహిళా సాధికారత శాఖ, న్యాయ మంత్రిత్వ శాఖలతో కూడిన సంయుక్త కమిటీని ఏర్పాటు చేయాలి. 4కేంద్ర కార్మిక చట్టాలను వెంటనే రద్దు చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం తీసుకురానున్న "ప్రజా భద్రతా చట్టం" బిల్లును వెంటనే రద్దు చేయలాంటు 3తీర్మానాలు ఆమోదించారు. సామాజిక భద్రతలో భాగంగా రాష్ట్రంలోని 13జిల్లాల్లో 5000 మంది గృహ కార్మికులపై నిర్వహించిన సర్వే యొక్క "విశ్లేషణ నివేదిక"ను స్థానిక ఎమ్మెల్యే సావంత్ విడుదల చేశారు. నిర్వాహకులు సుప్రీంకోర్టు ఆదేశం ప్రకారం దేశవ్యాప్తంగా గృహ కార్మికుల కోసం కేంద్ర కార్మిక చట్టాన్ని తీసుకురావాలని తమతమ సంబంధిత నియోజకవర్గాల్లోని ఎంపీలను సంప్రదించాలని పిలుపునిచ్చారు. "మా ఎంపీ నిబద్ధత కలిగిన ఎంపీ" అంటూ రాబోయే 3నెలల్లో ఈ ప్రచారాన్ని ప్రారంభించాలని నిర్ణయించారు. ఇందులో జ్ఞానేష్ పాటిల్, రాజు వంజరే, సంతోష్ విభూతే, శాంతై ఖోట్, సుజాత భోంగాడే, కాశీనాథ్ నఖాటే, అనితా గోర్, విద్యా స్వామి, మీరా సక్పాలే, పుష్కరరాజ్ శిర్ధంకర్, సంతోష్ థోరట్ పాల్గొన్నారు.



## 'మేం సిద్ధం.. ఏ భూమి కాదు దూరం భారత సైన్యం రణ గర్జన



"దేనికీ భయపడం.. ఏ శక్తీ మమ్మల్ని ఆప లేదు.. ఏ భూభాగమూ మాకు దూరమైంది కా దు.. క్లిష్టమైనది కాదు.. మే సిద్ధం.. ఎప్పుడూ సిద్ధమే"భారత సైన్యం రణ గర్జన ఇది.. పెహల్గామ్ దారుణం తర్వాత ప్రత భారతీయుడి రక్తమూ మరుగుతోంది.. కులమత వర్గ ప్రాంతాలకు అతీతంగా అందరిదీ ఒకటే డిమాండ్.. ప్రతీకారం తీర్చుకోవాలని.సింధూ జలాల ఒప్పందం రద్దు.. నియంత్రణ రేఖ వెంట పహారా పటిష్ఠం.. మరోవైపు కశ్మీర్ లోనే ఉగ్రవాదుల గాలింపు ముమ్మరం.. పాక్ జాతీయులను గుర్తించి పంపించి వేయాలంటూ కేంద్ర ప్రభుత్వ ఆదేశాలు. పాకిస్థానీలకు జారీ చేసే 14 రకాల వీసాల రద్దు.. పారామిలిటరీ బలగాలకు సెలవులు రద్దు .. ఇలా ఒకటేమిటి...? ఒకదాని వెంట ఒకటి చర్యలు వేగంగా జరుగుతున్నాయి.అటు పాకిస్థాన్ లోనూ వణుకు పుడుతోంది. భారత్ ఎప్పుడు తమవైపు విరుచుకుపడుతుందోనన్న భయం ఉన్నప్పటికీ.. మేకపోతు గాంభీర్యం నటిస్తోంది. మరోవైపు పాక్ నేతలు రెచ్చగొట్టే ప్రకటనలు చేస్తుండగా.. వారి సైన్యానికి మాత్రం మనసులో భయం పట్టుకుంది.ఈ నేపథ్యంలోనే భారత ఆర్మీ పోస్ట్ చేసింది. ఇప్పటికే నేవీ తన సంసిద్ధతను తెలియజేయగా.. ఇప్పుడు ఆర్మీ కూడా కదన కుతూహలం వ్యక్తం చేసింది.అసలే పాకిస్థాన్ తో మూడు యుద్ధాలలో గెలిచిన ధైర్యం.. ప్రజల ప్రాణాలు కోల్పోవడంతో మరుగుతున్న రక్తం.. ఈ నేపథ్యంలో తాము ఎలాంటి పరిస్థితులకైనా భయపడేది లేదని.. ఎవరూ తమను ఆపలేరని పోస్ట్ చేసింది.అంతేకాకుండా ఏ భూభాగమూ తమకు దూరం కాదు అంటూ పరోక్షంగా పాకిస్థాన్ అంతకుమించి పాక్ ఆక్రమిత కశ్మీర్ ను కూడా టార్గెట్ చేస్తామనే పరోక్షహెచ్చరికను జారీచేసింది. ఏదీ క్లిష్టమైనది కాదు.. మేం ఎప్పుడూ సిద్ధమే అని ప్రకటించడం వెనుక పరిస్థితులు ఎంత క్లిష్టంగా ఉన్నా ముందుకే వెళ్తామని ప్రకటించింది.

## ఇక్కడ చనిపోయిన వారిని బంధువులే తింటారు



**కొరియా:**ఈ భూమి మీద పుట్టిన ప్రతి ఒక్కరూ మరణించక తప్పదు. మృత్యువు ఒక శాశ్వత సత్యం.. దానిని ఎవరూ తప్పించుకోలేరు. ఒక వ్యక్తి మరణించినప్పుడు అతనికి అంత్యక్రియలు నిర్వహిస్తారు. అయితే ప్రపంచంలోని వివిధ ప్రాంతాలలో అంత్యక్రియలకు సంబంధించిన రకరకాల ఆచారాలు ఉన్నాయి. కొన్ని ప్రాంతాల్లో ఈ ఆచారాలు వింతగా ఉంటాయి. వాటి గురించి ఈ కథనంలో వివరంగా తెలుసుకుందాం.టిబెట్‌లో బౌద్ధమతస్తుల అంత్యక్రియల పద్ధతి చాలా ప్రత్యేకంగా ఉంటుంది. ఇక్కడ ఎవరైనా చనిపోతే వారి అంత్యక్రియలను ఆకాశంలో నిర్వహిస్తారు. ఒక వ్యక్తి మృతదేహాన్ని ముక్కలుగా చేసి వాటిని రాబందులకు ఆహారంగా వేస్తారు. దక్షిణ కొరియాలో చనిపోయిన వారి అవశేషాలను కంప్రెస్ చేసి టెక్నాలజీ ద్వారా రంగురంగుల పూసలుగా తయారు చేస్తారు. ఇవి రత్నాల రాళ్లలా కనిపిస్తాయి.పూర్వకాలంలో పాపువా న్యూ గినియాలోని మెలనేషియన్లు, బ్రెజిల్‌లోని వారి తెగ ప్రజలు తమ తెగకు చెందిన చనిపోయిన బంధువుల అవశేషాలను తినేవారు. ఘానాలో ప్రజలు తమకు ఇష్టమైన వస్తువులతో కలిసి సమాధి చేయడానికి ఇష్టపడతారు. అందుకే అక్కడ చనిపోయిన వారిని వివిధ రకాల శవపేటికల్లో ఖననం చేస్తారు. న్యూ ఓర్లీన్స్‌లో ప్రజల సంగీత ప్రేమ ప్రత్యేకమైనది. ఇక్కడ ప్రజలు తమ బంధువులకు వీడ్కోలు పలికేటప్పుడు పెద్ద పెద్ద హార్న్‌లతో కూడిన బ్యాండ్‌ను వాయిస్తారు.

వాయవ్య ఫిలిప్పీన్స్‌లో చనిపోయిన వారి బంధువులు వారి కళ్లను దానం చేస్తారు లేదా వారి కళ్లకు గంతలు కట్టేస్తారు. బ్రిటిష్ కొలంబియా, పశ్చిమ యునైటెడ్ స్టేట్స్‌లోని హైడా తెగ ప్రజలు మృతదేహాన్ని గుజ్జుగా చేసి ఆ గుజ్జును సూట్‌కేస్‌లో లేదా పెట్టెలో పెట్టి చనిపోయిన వ్యక్తి ఇంటి బయట పాతిపెడతారు.

## ప్రపంచంలోనే తొలి ఎలక్ట్రిక్ రోడ్డు నడుస్తూనే ఛార్జింగ్




**హైదరాబాద్:**ప్రస్తుతం టెక్నాలజీ యుగం నడుస్తోంది. టెక్నాలజీ వచ్చిన తర్వాత ప్రపంచంలో చాలా పనులు ఈజీ అయిపోయాయి. ఇకపోతే ఏఐ వచ్చిన తర్వాత ఎన్నో రంగాల్లో మార్పులు వచ్చాయి. ఏఐ జీవితాన్ని సులభతరం చేయగా, ఇతర టెక్నాలజీలు కూడా ఇప్పుడు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయి. అలాగే మార్కెట్‌లోకి ఎలక్ట్రిక్ కార్లు వచ్చినప్పటి నుంచి కారు నడపడం మరింత ఈజీ అయిపోయింది. ఎలక్ట్రిక్ కార్లలో డీజిల్ లేదా పెట్రోల్ గురించి చింతించాల్సిన పనిలేదు. ఒక్కసారి ఛార్జ్ చేస్తే చాలు లాంగ్ డ్రైవ్‌కు వెళ్లిపోవచ్చు. అందుకే ఒక దేశం ఏకంగా తన రోడ్డునే ఎలక్ట్రిక్ మార్చింది. దాని గురించి తెలుసుకుందాం.ఇప్పటివరకు మీరు ఎలక్ట్రిక్ కార్ల గురించి విన్నాం.. కానీ ఇప్పుడు ఎలక్ట్రిక్ రోడ్డు కూడా వచ్చేసింది. స్వీడన్ ప్రపంచంలోనే మొదటిసారిగా ఈ సంవత్సరం పర్మనెంట్ ఎలక్ట్రిఫైడ్ రోడ్డును ఓపెన్ చేయబోతుంది. ఈ రోడ్డు ప్రత్యేకత ఏమిటంటే దీనిపై నడుస్తున్నప్పుడు ఎలక్ట్రిక్ వాహనాలను సులభంగా ఛార్జ్ చేయవచ్చు. ఈ యూరోపియన్ దేశం దాదాపు 3000 కిలోమీటర్ల మేర రోడ్డును ఎలక్ట్రిఫైడ్ చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇక్కడ ఎలక్ట్రిక్ వాహనాల కోసం బలమైన ఎకోసిస్టమ్‌ను సృష్టిస్తున్నారు.ఎలక్ట్రిక్ వాహనాల యజమానులకు ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఎందుకంటే వారు ఈ రోడ్డుపై నడుస్తూనే తమ వాహనాలను ఛార్జ్ చేసుకోగలరు. దీని కోసం ఛార్జ్ చేయాల్సిన వాహనానికి ఒక మూవబుల్ ఆర్మ్‌ను అమర్చాలి. దాని ద్వారానే కారు ఛార్జ్ అవుతుంది. మూవబుల్ ఆర్మ్ రోడ్డులో అమర్చిన ట్రాక్‌కు కనెక్ట్ అవుతుంది. దానిపై నుండి వెళ్ళే వాహనం బ్యాటరీని ఛార్జ్ చేస్తుంది. ఇలాంటి రోడ్డును నిర్మించడానికి ఒక కిలోమీటరుకు 1.2 మిలియన్ డాలర్లు ఖర్చవుతుంది. ఈ రోడ్డు ప్రత్యేకత ఏమిటంటే దీని పైభాగంలో విద్యుత్ ఉండదు. దానిపై చెప్పులు లేకుండా కూడా నడవవచ్చు.

## జీవీఎంసీపై కూటమి జెండా రెపరెప



**విశాఖ పట్నం:**గ్రేటర్ విశాఖ పట్నం మునిసిపల్ కార్పొరేషన్ పూర్తిగా కూటమి పార్టీలకు హస్తగతమైంది. ఇటీవల వైసీపీ నాయకురాలు, జీవీఎంసీ మేయర్ వెంకట హరి కుమారిపై అవిశ్వాసం పెట్టిన కూటమి పార్టీలు.. దీనిని నెగ్గించు కున్నాయి. దీంతో ఆమె పదవీచ్యుతురాలైంది. ఇక, మరో కీలక ఘట్టం మిగిలిన నేపథ్యంలో తాజాగా అది కూడా పూర్తి చేసుకుని.. జీవీఎంసీపై కూటమి జెండాను రెపరెపలాడించింది. మేయర్‌పై అవిశ్వాసం పెట్టిన దరిమిలా.. డిప్యూటీ మేయర్‌ను కూడా అదే పద్ధతిలో దింపేయాల్సి ఉంది.ఈ క్రమంలో వైసీపీ నాయకుడు, డిప్యూటీ మేయర్ జియాన్ని శ్రీధర్‌పై తాజాగా శనివారం.. ఉదయం సభ్యులు అవిశ్వాసం ప్రవేశపెట్టారు. కలెక్టర్ హరీందర్ ప్రసాద్ ప్రవేశ పెట్టిన తీర్మానానికి అనుకూలంగా 74 మంది సభ్యులు(కార్పొరేటర్లు, ఎక్స్ అఫిషియో సభ్యులు) అనుకూలంగా ఓటేశారు. కార్పొరేషన్‌లో మొత్తం 98 మంది కార్పొరేటర్లు ఉండగా.. వైసీపీ నుంచి 23 మంది బయటకు వచ్చారు. వీరు కూటమి పార్టీలకు జై కొట్టారు. మిగిలిన వారు..అసలు కౌన్సిల్‌కు కూడా రాలేదు.ఈ క్రమంలో వచ్చిన 74 మంది డిప్యూటీ మేయర్ జియాన్ని శ్రీధర్‌కు ఓటేశారు.

## కేసీఆర్‌కు థ్రెట్.. ఎంపీ అరవింద్ షాకింగ్ కామెంట్స్



**హైదరాబాద్:** మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుటుంబంపైన నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ సంచలన కామెంట్స్ చేశారు. కేసీఆర్‌కు ఆయన కుటుంబ సభ్యుల నుంచి ప్రమాదం ఉందని హెచ్చరించారు. అందుకే గత కొన్నేళ్లుగా కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో ఉంటున్నారని అన్నారు. అందరు ఒకే దగ్గర ఉంటే తనను కుటుంబ సభ్యులే చంపే అవకాశం ఉందనే భయంతో కేసీఆర్ దూరంగా ఉంటున్నారని ఎంపీ ధర్మపురి అరవింద్ షాకింగ్ కామెంట్స్ చేశారు. ఇవాళ(శనివారం) హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో ఎంపీ ధర్మపురి అరవింద్ మీడియాతో మాట్లాడారు.కన్నా బిడ్డలు ఆయనను కలవాలన్న ముందుగా అపాయింట్మెంట్ ఉండాల్సిందేనని ఎంపీ ధర్మపురి అరవింద్ చెప్పారు. మాజీ మంత్రి కేటీఆర్‌పై వ్యక్తం చేశారు.

# తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో 38 మంది మావోయిస్టులు హతం

**ఛత్తీస్‌గఢ్ :**మావోయిస్టు రహిత భారత్ లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు ఫలిస్తున్నట్లు కనిపిస్తున్నాయి. తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో 38 మంది మావోయిస్టులు హతమయ్యారు. పూర్తి వివరాల్లోకి వెళితే.. భారత్‌ను మావోయిస్టు రహిత దేశంగా మారుస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ప్రకటించిన సంగతి తెలిసిందే. అలా ప్రకటించిన కొద్ది రోజులకే భారీ ఎన్‌కౌంటర్ చోటుచేసుకోవడం సంచలనం రేపుతోంది. తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని కర్రెగుట్ట అటవీ ప్రాంతంలో మావోయిస్టుల ఏరివేతకు భద్రతా దళాలు చేపట్టిన విస్తృత ఆపరేషన్‌లో ఏకంగా 38 మంది మావోయిస్టులు హతమ య్యారు. లేటెస్ట్ టెక్నాలజీ ఉపయోగించి ఐదు రోజులపాటు సాగిన ఈ ప్రత్యేక ఆపరేషన్ మావోయిస్టులకు ఊహించని, కోలుకోలేని దెబ్బగా నిలిచింది.

గతంలో మావోయిస్టుల ప్రభావం ఎక్కువగా ఉన్నప్పటికీ, ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాల్లో వారి కార్యకలాపాలు



దాదాపుగా క్షీణించాయి. అయితే, ఒకప్పుడు తెలంగాణ నుంచి మావోయిస్టు ఉద్యమానికి ఆకర్షితులైన అనేకమంది ఛత్తీస్‌గఢ్‌లోని దట్టమైన అటవీ ప్రాంతాలకు తరలివెళ్లారు. అక్కడ భద్రంగా ఉండవచ్చనే ఉద్దేశంతో వారు ఆ ప్రాంతాన్ని తమ స్థావరంగా మార్చేసుకున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర హోంశాఖ ఛత్తీస్‌గఢ్‌పై ప్రత్యేక దృష్టి సారించింది. మావోయిస్టులను పూర్తిగా నిర్మూలించాలనే దృఢ సంకల్పంతో ఉన్న కేంద్ర ప్రభుత్వం.. ఈ దిశగా చర్యలు ముమ్మరం చేసింది.దీనిలో భాగంగానే గత ఐదు రోజులుగా కర్రెగుట్ట అటవీ ప్రాంతంలో భద్రతా దళాలు విస్తృతంగా కూంబింగ్ నిర్వహించాయి. గగనతలంలో హెలికాప్టర్లు, డ్రోన్ల సహాయంతో మావోయిస్టుల కదలికలను నిరంతరం పర్యవేక్షించారు. మరోవైపు, మావోయిస్టులు కూంబింగ్ చర్యలను నిలిపివేయాలని, శాంతి చర్చలకు రావాలని డిమాండ్ చేశారు. అయితే కేంద్ర ప్రభుత్వం ఈ డిమాండ్‌ను పట్టించుకోలేదు. మావోయిస్టుల ఆనవాళ్లను గుర్తించిన భద్రతా దళాలు వారిపై కాల్పులు జరిపాయి. ఈ కాల్పుల్లో 38 మంది మావోయిస్టులు మరణించినట్లు కేంద్ర హోంశాఖ వర్గాలు ధృవీకరిస్తున్నాయి. ఈ భారీ ఎన్‌కౌంటర్ మావోయిస్టుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది.

# ఏపీ లిక్కర్ స్కామ్ ఎవరీ సజ్జల శ్రీధర్ రెడ్డి



**అమరావతి :**ఆంధ్రప్రదేశ్‌లో తీవ్ర సంచలనం సృష్టిస్తున్న మద్యం కుంభకోణం కేసులో అరెస్టుల పర్వం కొనసాగుతోంది. ఈ కేసులో ఇప్పటికే ఏపీ ప్రభుత్వ మాజీ సలహాదారు కసిరెడ్డి రాజశేఖరరెడ్డి అలియాస్ రాజ్ కసిరెడ్డిని ప్రధాన నిందితుడిగా భావించి పోలీసులు అరెస్ట్ చేశారు. తాజాగా ఈ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఏపీ ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) శుక్రవారం రాత్రి హైదరాబాద్‌లో సజ్జల శ్రీధర్ రెడ్డిని అరెస్ట్ చేసింది.శుక్రవారం రాత్రి హైదరాబాద్‌కు వచ్చిన ఏపీ సిట్ అధికారులు, మద్యం కుంభకోణంలో ప్రమేయం ఉందని అనుమానిస్తున్న సజ్జల శ్రీధర్ రెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఆయనను హైదరాబాద్ నుంచి విజయవాడకు తరలించారు. శనివారం సాయంత్రానికి ఆయనను కోర్టులో ప్రవేశపెట్టే అవకాశాలున్నాయని సమాచారం. ఈ కేసులో ఇప్పటికే అరెస్టైన రాజ్ కసిరెడ్డికి తోడల్లుడు అయిన చాణక్య ఇచ్చిన సమాచారం ఆధారంగానే శ్రీధర్ రెడ్డిని అరెస్ట్ చేసినట్లు తెలుస్తోంది.-ఎవరీ సజ్జల శ్రీధర్ రెడ్డిరామకృష్ణారెడ్డితో సంబంధం ఏమిటిసజ్జల శ్రీధర్ రెడ్డి అనగానే చాలామందికి ఏపీ ప్రభుత్వ మాజీ సలహాదారు, వైసీపీ రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి కుమారుడు అని సందేహం రావొచ్చు. అయితే, ఈయన రామకృష్ణారెడ్డి కుమారుడు కాదు. కడప జిల్లా పులివెందుల పరిధిలోని తొండూరు మండలం తుమ్మలపల్లికి చెందిన శ్రీధర్ రెడ్డికి, రామకృష్ణారెడ్డికి బంధుత్వం ఉన్నప్పటికీ, అది దగ్గరి చుట్టరికం కాదు.-ఎస్పీవై రెడ్డి అల్లుడు.. వ్యాపారం, రాజకీయ నేపథ్యం:సజ్జల శ్రీధర్ రెడ్డి నంద్యాల నుంచి ఓ దఫా ఎంపీగా పనిచేసిన ప్రముఖ పారిశ్రామికవేత్త, నంది పైపుల అధినేత ఎస్పీవై రెడ్డి కుమార్తెను వివాహం చేసుకున్నారు. వివాహం అనంతరం ఆయన పులివెందుల నుంచి తన మకాంను నంద్యాలకు మార్చారు. నంద్యాల కేంద్రంగా మామగారి వ్యాపారాలను చూసుకుంటున్నారు. అంతేకాకుండా తన సతీమణి సుజలతో కలిసి ఎస్పీవై రెడ్డి రాజకీయ వారసత్వాన్ని కూడా అందుకున్నారు.శ్రీధర్ రెడ్డి 2012లో పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారు. ఆ తర్వాత 2019 ఎన్నికల్లో జనసేనలో చేరి నంద్యాల ఎమ్మెల్యేగా పోటీ చేసి పరాజయం పాలయ్యారు. 2019లో జగన్ అధికారంలోకి వచ్చాక ఆయన జనసేనను వీడి వైసీపీలో చేరారు. పులివెందుల నేటివిటీ, సజ్జల ఇంటిపేరుతో ఆయన తక్కువ కాలంలోనే జగన్‌కు దగ్గరయ్యారని సమాచారం.-లిక్కర్ స్కామ్‌లో కీలక పాత్రధారిగా ఆరోపణలు:

జగన్ ప్రభుత్వ హయాంలో 'జే బ్రాండ్స్'గా ముద్రపడిన మద్యం బ్రాండ్లు ఎక్కువగా నంద్యాల పరిధిలోని ఎస్పీవై ఆగ్రో ఇండస్ట్రీస్ కేంద్రంగానే తయారయ్యాయని ఆరోపణలున్నాయి. లిక్కర్ ముఠా ఇతర కంపెనీల నుంచి సేకరించిన మద్యాన్ని ఎస్పీవై ఆగ్రో ఇండస్ట్రీస్‌లోనే తమ ప్రమాణాల మేరకు నాణ్యతను మార్చి ప్యాక్ చేశాడని ఆరోపణలున్నాయి.. ఈ విధంగా మద్యం కుంభకోణంలో ఎస్పీవై ఆగ్రో ఇండస్ట్రీస్ కీలక కేంద్రంగా మారిపోయిందని సిట్ విచారణలో తేల్చిందని సమాచారం.మద్యం పాలసీ రూపకల్పన, ఆయా బ్రాండ్ల ఎంపిక, కంపెనీల నుంచి ముడుపుల ఖరారు, వాటిని స్వీకరించడం, గమ్యస్థానాలకు తరలించడం వంటి అనేక కార్యకలాపాల్లో సజ్జల శ్రీధర్ రెడ్డి కీలక పాత్ర పోషించారని సిట్ భావిస్తోంది. ఈ దందాలో రాజ్ కసిరెడ్డికి ఏ మేర పాత్ర ఉందో, శ్రీధర్ రెడ్డికి కూడా అంతే కీలక పాత్ర ఉందని సిట్ తమ దర్యాప్తులో అనుమానిస్తోంది. తాజా అరెస్ట్ ఏపీ రాజకీయాల్లో, ముఖ్యంగా మద్యం కుంభకోణం కేసు దర్యాప్తులో మరో కీలక మలుపుగా పరిగణిస్తున్నారు.

# 'సివిల్స్' ఎంత టఫ్ టాప్ 10 ర్యాంకర్ల మార్కులే నిదర్శనం




**హైదరాబాద్:** మూడు రోజుల క్రితం దేశంలోనే అత్యంత కఠినమైన సివిల్స్ ఎగ్జామ్స్ కు సంబంధించిన ఫలితాలు వెల్లడి కావటం తెలిసిందే. దేశంలోనే అత్యుత్తమ సర్వీసుకు సంబంధించిన ఈ పరీక్షను క్రాక్ చేయటం అంత మామూలు విషయం కాదు. ఏళ్లకు ఏళ్లు తపస్సు మాదిరి చేస్తుంటారు. అలాంటి పరీక్షను క్రాక్ చేయటమే కాదు.. అత్యుత్తమ ర్యాంక్ ను సాధించిన వారికి సంబంధించిన ఒక విషయం తెలిస్తే మీరు ఆశ్చర్యపోవటం ఖాయం.తాజాగా ప్రకటించిన సివిల్స్ 2024లో టాప్ 10 ర్యాంకర్లకు వచ్చిన మార్కులు బయటకు వెల్లడయ్యాయి. ఈ వివరాల్ని చూసినప్పుడు ఆశ్చర్యపోవాల్సిందే. సాధారణంగా టాప్ ర్యాంకర్లు అంటే.. వందకు 90 ప్లస్ మార్కులు ఖాయంగా వస్తుంటాయి. అందరికి తెలిసిన పది.. ఇంటర్.. ఐఐటీ.. నీట్ లాంటి పరీక్షల్లో 90 ప్లస్ శాతం ఖాయంగా ఉంటుంది. ఆ మాటకు వస్తే కొందరు వందకు వంద రావటం కనిపిస్తుంది.అయితే.. దేశంలోనే అత్యంత క్లిష్టమైన.. కష్టమైన సివిల్స్ ఎగ్జామ్ లో ఈ ఏడాది టాపర్ గా నిలిచారు శక్తి దూబే. ఆమెకు వచ్చిన మార్కులు ఎన్నో తెలుసా? ఆ విషయాన్ని తెలుసుకునే ముందు.. ఈ ఎగ్జామ్ కు ఎన్ని మార్కులకు ఉంటుంది? ఎగ్జామ్ ప్యాట్రన్ గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉంది.మొత్తం మూడు దశల్లో ఈ పరీక్ష నడుస్తుంది. ప్రిలిమ్స్.. అందులో పాస్ అయితే మెయిన్స్.. దాన్ని అధిగమిస్తే ఇంటర్వ్యూ. ఆ తర్వాతే ర్యాంకు. ఇంత ప్రాసెస్ ఉండటం.. మార్కులు అంత ఆషామాషీగా రాకపోవటం లాంటివి మామూలే. ఈ మూడు అంచెల్లో సాగే ఈ పరీక్షకు మొత్తం మార్కులు 2025.. ఇందులో మెయిన్ రాతపరీక్షకు 1750 మార్కులు ఉంటాయి. ఇంటర్వ్యూకు 275 మార్కులు ఉంటాయి. 2024 సివిల్స్ లో మొదటి ర్యాంకును సొంతం చేసుకున్న శక్తి దూబేకు వచ్చిన మారకులు అక్షరాల 1043 మాత్రమే. అంటే.. మొత్తం మార్కుల్లో 59.6 శాతం మార్కులే వచ్చాయి.ఇక్కడ చెప్పేదేమంటే.. సివిల్స్ లో స్కోర్ చేయటం అంత తేలికైన విషయం కాదన్నది. శక్తిదూబేకు వచ్చిన 1043 మార్కుల్లో కూడా.. రాతపరీక్షలో 851 మార్కులు (1750 మార్కులకు 50 శాతం కంటే తక్కువ) ఇంటర్వ్యూలో 200 మార్కులు (275 మార్కులకు అంటే 72.7 శాతం) వచ్చాయి. టాపర్ కు వచ్చిన మార్కులే ఇలా ఉంటే.. మిగిలిన వారికి వచ్చే మార్కులు ఎలా ఉంటాయో అర్థమవుతుందిరెండో ర్యాంకర్ హర్షిత గోయల్ 1038 మార్కులు రాగా.. మూడో ర్యాంకును సొంతం చేసుకున్న డోంగ్రే అర్చిత్ పరాగ్ కు సైతం రెండో ర్యాంకర్ కు వచ్చినట్లే 1038 మార్కులు వచ్చాయి, మరి.. ఇద్దరికి ఒకే మార్కులు వచ్చినప్పుడు దేని ఆధారంగా ఒకరికి సెకండ్ ర్యాంకు.. రెండో వారికి మూడో ర్యాంక్ అన్నది చూస్తే.. రాతపరీక్షలో ఎవరికి ఎక్కువ మార్కులు వస్తే వారికి మెరుగైన ర్యాంక్ ను కేటాయిస్తారు.నాలుగో ర్యాంకర్ షా మార్గి చిరాగ్ కు 1035 మార్కులు.. ఐదో ర్యాంకర్ ఆకాశ్ గార్గ్ కు 1032.. ఆరో ర్యాంకర్ కోమల్ పునియాకు 1032.. ఏడో ర్యాంకర్ ఆయుషీ బన్సల్ 1031.. ఎనిమిదో ర్యాంకర్ రాజ్ క్రిష్ణ ఝా 1031 మార్కులు.. తొమ్మిదో ర్యాంకర్ ఆదిత్య విక్రమ్ అగర్వాల్ కు1027.. పదో ర్యాంకర్ మయాంక్ త్రిపాఠికి 1027 మార్కులు వచ్చాయి. టాపర్ నుంచి టాప్ 10 ర్యాంకులు సాధించిన వారిని చూస్తే.. వారి మధ్య మార్కుల వ్యత్యాసం చాలా చాలా తక్కువగా కనిపిస్తుంది. ఒక్క టాపర్ కు సెకండ్ ర్యాంకర్ కు మధ్య మాత్రమే 5 మార్కులు తేడా ఉంది. మిగిలిన వారికి చూస్తే.. సమానంగా ఉండటం కనిపిస్తుంది.

# సరిహద్దుల్లో ఉత్కంఠ.. పోస్తున్న పాకిస్తాన్

**జమ్మూ కాశ్మీర్:**జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో ఇటీవల జరిగిన దారుణమైన ఉగ్రదాడి దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది. అయితే ఈ దాడికి ముందే పాకిస్థాన్‌కు దీని గురించి తెలుసా? ఒకవేళ భారత్ దీనికి ప్రతిస్పందనగా తమ మీద చర్యలు తీసుకుంటే ఎలా ఎదుర్కోవాలనే వ్యూహంతో పాకిస్థాన్ ఉందా? సరిహద్దుల్లోని తాజా పరిస్థితులను గమనిస్తున్న అమెరికా నిఘా వర్గాలు అవుననే సమాధానం ఇస్తున్నాయి. పాకిస్థాన్ ముందే యుద్ధానికి సన్నద్ధమవుతోందని, సరిహద్దుల్లో భారీగా సైన్యాన్ని మోహరించిందని స్పష్టం చేస్తున్నాయి. అమెరికాలోని పెంటగాన్ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం, భారత్ తమపై దాడి చేయవచ్చని పాక్ ముందుగానే ఊహించింది. ఒకవేళ అలా జరిగితే వెంటనే స్పందించడానికి, ప్రతిఘటించడానికి పక్కా ప్రణాళికలు రెడీ చేసుకుంది. నియంత్రణ రేఖ వెంబడి ఎత్తైన ప్రాంతాల్లో పాకిస్థాన్ సైన్యం గతంలో ఎన్నడూ లేనంత భారీగా మోహరించి ఉండటమే దీనికి నిదర్శనం. సాధారణంగా అక్కడ ఒకటి లేదా ఇద్దరు సైనికులు మాత్రమే ఉంటారని, ఇప్పుడు పెద్ద సంఖ్యలో దళాలు ఉండడం వారి వ్యూహంలో భాగమేనని



అమెరికా నిఘా వర్గాలు భావిస్తున్నాయి.గతంలో భారత్ జరిపిన సర్జికల్ స్ట్రైక్స్‌ను దృష్టిలో ఉంచుకుని అలాంటి చర్యలకు అవకాశం ఉందని పాకిస్తాన్ ముందే అంచనా వేసింది. అందుకే సరిహద్దుల్లో లెటెస్ట్ నిఘా వ్యవస్థలను ఏర్పాటు చేయడంతో పాటు శక్తివంతమైన దళాలను మోహరించింది. భారత్ ఒకవేళ సర్జికల్ స్ట్రైక్స్కు పాల్పడినా దీటుగా తిప్పికొట్టేందుకు పాకిస్థాన్ సిద్ధంగా ఉందని పెంటగాన్ అధికారులు చెబుతున్నారు. అంతేకాదు, భారీ శతఘ్నులు, స్నైపర్ గన్స్‌తో భారత సైన్యం తమ స్థావరాలపై కాల్పులు జరిపే అవకాశం ఉందని గ్రహించిన పాకిస్థాన్, రాత్రికి రాత్రే కొన్ని ముఖ్యమైన స్థావరాలను ఖాళీ చేసిందని కూడా వారు తెలిపారు.మొత్తం మీద చూస్తే పాకిస్థాన్ చాలా వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నట్లు స్పష్టమవుతోంది. పహల్గాం ఉగ్రదాడి నుంచి భారత్ తేరుకుని తమపై చర్యలు తీసుకునేలోపే పాకిస్థాన్ ఈ స్థాయిలో సన్నద్ధం కావడం చూస్తుంటే,

ఇది కేవలం యాదృచ్ఛికంగా జరుగుతున్న పరిణామం కాదని భారతీయ రక్షణ నిపుణులు కూడా అభిప్రాయపడుతున్నారు. ఈ పరిస్థితుల్లో భారత్ ఎలాంటి వ్యూహంతో ముందుకు వెళ్తుందనేది ఇప్పుడు కీలకంగా మారింది.

మరోవైపు, భారత సైన్యానికి చెందిన మాజీ అధికారులు పాకిస్థాన్‌పై 24 గంటల్లోనే చర్యలు తీసుకునే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

ఏం జరుగుతుందో వేచి చూడాలి.

## మాజీలు జాతీయ జెండా వాడితే కర్ణాటక హైకోర్టు కీలక ఆదేశాలు



**కర్ణాటక:**పదవి పోయిన తర్వాత కూడా ఆ రాజసాన్ని కంటిన్యూ చేయాలని భావించే నేతలు కొందరు ఉంటారు. అలాంటి వారికి నిబంధనలు అస్సలు పట్టవు. అలాంటి వారి విషయంలో కఠినంగా వ్యవహరించాలంటూ స్పష్టం చేసింది కర్ణాటక హైకోర్టు. మాజీ ఎంపీలు.. ఎమ్మెల్యేలు.. జాతీయ జెండా.. చిహ్నం వాడే అంశంపై కర్ణాటక హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ తరహా ఉదంతాలకు సంబంధించి కేంద్ర.. రాష్ట్ర ప్రభుత్వాలకు కీలక సూచన చేసింది. ఈ తరహా అంశాలపై కఠిన మార్గదర్శకాల్ని రూపొందించాలని పేర్కొంది. దీనికి సంబంధించిన ఉత్తర్వుల్ని జారీ చేసింది.మాజీ ఎంపీలు.. ఎమ్మెల్యేలు జాతీయ జెండాను.. చిహ్నాన్ని అనధికారికంగా ఉపయోగించే తీరును ఆపాలని కోరుతూ కర్ణాటక హైకోర్టు లీగల్ సర్వీసెస్ కమిటీ ఒక ప్రజాహిత వ్యాజ్యాన్ని దాఖలు చేసింది. దీనిపై విచారణ చేపట్టారు కర్ణాటక హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్ వీ అంజరియా.. జస్టిస్ ఎం.ఐ. అరుణ్ సభ్యులతో కూడిన ద్వి సభ్య ధర్మాసనం.పదవిలో లేని నేతలు తమ లెటర్ హెడ్ మీద కానీ.. వాహనాల మీద కానీ జాతీయ చిహ్నాలను ప్రదర్శించటం దురద్రష్టకరమని.. తప్పుదారి పట్టించే చర్యగా స్పష్టం చేసింది. ఈ తరహా చర్యలు ప్రజలకు తప్పుడు సందేశాన్ని పంపుతాయని పేర్కొంది.

# కొత్త ఫ్రెండ్స్ తో ఇందిరమ్మ ఐడియా రిపీట్



**అమరావతి** :వైసీపీ ఎంపీ పదవికీ, రాజకీయాలకు గుడ్ బై చెప్పేసిన విజయసాయిరెడ్డి ఇప్పుడు రోజుకో రకంగా వార్తల్లో నిలుస్తున్నారు. నిన్న మొన్నటి వరకూ వైసీపీ హయాంలో జరిగిన మద్యం స్కాంపై సంచలన విషయాలు బయటపెట్టిన సాయిరెడ్డి.. ఇప్పుడు కాశ్మీర్ లో జరిగిన ఉగ్రదాడిపై స్పందించారు. ప్రధాని మోడీకి, కేంద్ర ప్రభుత్వానికి ఓ కీలక సలహా ఇచ్చారు. పాకిస్తాన్ పీచమణచాలంటే కేంద్రం ఏం చేయాలో సాయిరెడ్డి చెప్పేశారు.భారత్ లో సరిహద్దు ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్తాన్ తీరును తప్పుబడుతూ వైసీపీ మాజీ ఎంపీ సాయిరెడ్డి ఇవాళ ఓ ట్వీట్ చేశారు. ఇందులో ఆయన.. ఒసామా బిన్ లాడెన్ ఎక్కడ దొరికాడు? దావూద్ ఇబ్రహీం ఎక్కడ నివసిస్తున్నాడు? మసూద్ అజార్ ఎక్కడ దాక్కున్నాడు? ఒకే సమాధానం పాకిస్తాన్ అని సాయిరెడ్డి తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఉగ్రవాద ఎగుమతిదారు పాకిస్తాన్ అన్నారు.దీనికి విరుగుడుగా భారత్ ఏం చేయాలో సాయిరెడ్డి సలహా ఇచ్చారు. భారతదేశం పష్టున్ మరియు బలూచ్ ఉద్యమాలకు మద్దతు ఇవ్వాలని సాయిరెడ్డి కోరారు. అలాగే పాకిస్తాన్ నుండి పుట్టిన కొత్త దేశాలతో 1971ని పునరావృతం చేయాలంటూ కేంద్రానికి సూచించారు. పహల్గాంలో ఉగ్రవాద దాడి తర్వాత పాకిస్తాన్ పై 1971 తరహాలోనే మరోసారి యుద్ధం చేయాలంటూ దేశంలో డిమాండ్లు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో సాయిరెడ్డి కూడా అదే డిమాండ్ వినిపించారు.1971లో పాకిస్తాన్ పై వీరోచితంగా యుద్ధం చేసిన భారత సేనలు..
ఆ దేశంలోని తూర్పు భాగాన్ని వేరు చేసి బంగ్లాదేశ్ గా ఏర్పాటు చేశాయి. అప్పట్లో ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు జరిగిన ఈ యుద్ధం చరిత్రలో నిలిచిపోయింది. ఇప్పుడు దాన్నేకొత్త మిత్రులైన పష్తూన్ ( పాక్-ఆఫ్ఘన్ సరిహద్దుల్లో ఉన్న గిరిజనులు), బలోచ్ (పాకిస్తాన్ గిరిజన ప్రాంతాల్లో ఉన్న గిరిజనులు)తో కలిసి రిపీట్ చేయాలని సాయిరెడ్డి కోరుతున్నారు. సాయిరెడ్డి డిమాండ్ పై కేంద్రం ఎలా స్పందిస్తుందో చూడాలి.

## బోరుగడ్డ అనిల్ కు సుప్రీంకోర్టు షాక్ బెయిల్ పై కీలక ఆదేశం




**అమరావతి** :ఏపీలో వైసీపీ సానుభూతిపరుడు, ఆ పార్టీ అధికారంలో ఉండగా కూటమి పార్టీల నేతలపై తీవ్ర స్థాయిలో రెచ్చిపోయిన బోరుగడ్డ అనిల్ కుమార్ కు ఇప్పుడు వరుస ఎదురుదెబ్బలు తప్పడం లేదు. గతంలో తన తల్లికి అనారోగ్యం పేరుతో బెయిల్ తీసుకున్న బోరుగడ్డ అనిల్ కుమార్ దాని పొడిగింపు కోసం కోర్టుకు సమర్పించిన సర్టిఫికెట్ అంటూ పోలీసులు ఆరోపిస్తున్న నేపథ్యంలో ఆయన పెట్టుకున్న కొత్త బెయిల్ పిటిషన్ పై ఏపీ హైకోర్టు ఎటూ తేల్చడం లేదు. దీనిపై బోరుగడ్డ సుప్రీంను ఆశ్రయించారు.తన బెయిల్ పిటిషన్ పై విచారణ జరిపేలా ఏపీ హైకోర్టుకు ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ బోరుగడ్డ అనిల్ కుమార్ దాఖలు చేసిన పిటిషన్ పై సుప్రీంకోర్టు ఇవాళ విచారణ జరిపింది. అయితే ఈ వ్యవహారంలో హైకోర్టుకు ఆదేశాలు ఇవ్వలేమని సుప్రీంకోర్టు బోరుగడ్డకు తేల్చిచెప్పేసింది. నకిలీ మెడికల్ సర్టిఫికెట్ పెట్టి బెయిల్ పొడిగించుకున్న వ్యవహారం తేలే వరకూ రెగ్యులర్ బెయిల్ పిటిషన్ పై విచారణ జరిపేలా ఆదేశాలు ఇవ్వలేమని సుప్రీంకోర్టు తెలిపింది. దీంతో బోరుగడ్డకు షాక్ తప్పలేదు.బోరుగడ్డ అనిల్ సమర్పించిన నకిలీ ధృవపత్రాల ఆధారంగా బెయిల్ ఇచ్చారా లేదా అన్న విషయం తేలకుండా రెగ్యులర్ బెయిల్ పిటిషన్ పై విచారణ జరిపితే ఆ ప్రభావం దీని మీద పడుతుందని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కేవీ విశ్వనాథన్ తెలిపారు. అందుకే ఆ ధృవపత్రాలపై హైకోర్టు నివేదిక కోరినట్లు వెల్లడించారు. అయితే చివరిగా బోరుగడ్డ బెయిల్ పిటిషన్ పై సాధ్యమైనంత త్వరగా విచారణ జరిపి నిర్ణయం ప్రకటించాలని మాత్రం మరో జడ్జి జస్టిస్ నాగరత్న ఏపీ హైకోర్టును ఆదేశించారు. దీంతో త్వరలో బోరుగడ్డ బెయిల్ వ్యవహారంపై ఏపీ హైకోర్టు నిర్ణయం తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## వైసీపీ మాజీ ఎంపీకి బిగ్ షాక్.. ఆస్తుల వేలం



**అమరావతి** :వైసీపీ మాజీ ఎంపీ బుట్టా రేణుకకు బిగ్ షాక్ తగిలింది. ప్రభుత్వ రంగ జీవిత బీమా సంస్థ ఎల్ఐసీకి అనుబంధ విభాగమైన ఎల్ఐసీ హెచ్ఎఫ్ఎల్ నుంచి రేణుక, ఆమె భర్త నీలకంఠం రూ.310 కోట్లు అప్పు తీసుకున్నారు. అయితే ఇప్పుడు ఆ లోన్ తిరిగి చెల్లించకపోవడంతో వారి ఆస్తులను వేలం వేసేందుకు ఎల్ఐసీ సిద్ధమైంది. ఇప్పటికే రెండు సార్లు వేలం వేయగా.. ఇప్పుడు మూడోసారి కూడా వేలం వేయబోతుండడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ప్రజాప్రతినిధి అయ్యి ఉండి ఈ తరహా ఘటనలో ఆమె పేరు వినిపిస్తుండడం రాష్ట్ర వ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది.లోన్ వివరాలు..2018లో 15 ఏళ్ల కాలానికి గాను.. మాజీ ఎంపీ రేణుక, ఆమె భర్త నీలకంఠం కలిసి రూ.310 కోట్ల రుణం తీసుకున్నారు. ఈ రుణాన్ని బుట్టా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్, బుట్టా కన్వెన్షన్ సర్వీసెస్ లిమిటెడ్, మెరిడియన్ ఎడ్యుటెక్ సర్వీసెస్ కార్యకలాపాలకు వినియోగించారు. ఐదేళ్ల క్రితం వరకు క్రమం తప్పకుండా వాయిదాలు చెల్లించారు. మొత్తం రూ. 40 కోట్ల వరకు తిరిగి చెల్లించారు.

## తిరుమల శ్రీవారి సేవకుల వ్యవస్థలో భారీ మార్పులు



**తిరుమల:**తిరుమల శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తులకు సేవలు అందిస్తోన్న సేవకులకు మరింత మెరుగైన శిక్షణ ఇచ్చేందుకు చర్యలు చేపట్టాలని తిరుమల తిరుపతి దేవస్థానం నిర్ణయించింది. శ్రీవారి సేవలకు వ్యవస్థ, వారి పనితీరుపై టీటీడీ కార్యనిర్వహణాధికారి జే శ్యామల రావు సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ దేశంలోని వివిధ ప్రాంతాలు- ప్రత్యేకించి దక్షిణాది రాష్ట్రాల నుంచి శ్రీవారి సేవ చేయడానికి సేవకులు స్వచ్ఛందంగా అధిక సంఖ్యలో తిరుమల వస్తున్నారని, వారందరికి ప్రణాళికా బద్ధంగా శిక్షణ ఇవ్వాలని అన్నారు. దీనికి అవసరమైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు.మెడికల్, ఇంజినీరింగ్, ఐటీ, క్యాటరింగ్, కల్చరల్, గోసేవ తదితర రంగాల నుండి నిపుణులను శ్రీవారి సేవలో భాగస్వామ్యం చేసేందుకు పటిష్ట చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రవాసాంధ్రులు కూడా శ్రీవారి సేవ చేసేందుకు వీలుగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. దీనికి అనుగుణంగా ఐటీ అప్లికేషన్‌లో అవసరమైన మార్పులు చేయాలని ఈవో ఆదేశించారు.శ్రీవారి సేవపై శిక్షణ కోసం పుట్టపర్తి, ఈశా పౌండేషన్, ఆర్ట్ ఆఫ్ లివింగ్ తదితర సంస్థల నుండి ఇప్పటికే అభిప్రాయాలను సేకరించామని, సదరు నిపుణుల అభిప్రాయాలను క్రోడీకరించాలని సూచించారు.

## ప్రయాణికుడికి అస్వస్థత.. విమానం ఎమర్జెన్సీ ల్యాండింగ్

**హైదరాబాద్, ఏప్రిల్ 26:** రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో (శంషాబాద్ ఎయిర్‌పోర్టు) విమానం అత్యవసరంగా ల్యాండ్ అయ్యింది. వారణాసి నుంచి బెంగళూరు వెళు_న్న ఇండిగో విమానంశంషాబాద్ ఎయిర్‌ోర్టులో ఎమర్జెన్సీగా ల్యాండ్ అయ్యింది. వారణాసి నుంచి విమానం బయలుదేరిన కొద్దిసేపటికి అందులో ఓ ప్రయాణికుడు తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. వెంటనే ఈ విషయాన్ని విమాన సిబ్బంది పైలెట్‌కు సమాచారం అందించారు. దీంతో పైలెట్ హుటాహుటిన విమానాన్ని శంషాబాద్ విమానాశ్రయానికి దారి మళ్లించారు. విమానాన్ని శంషాబాద్ ఎయిర్‌పోర్టులో అత్యవసరంగా ల్యాండింగ్ చేశాడు పైలెట్. అయితే ముందుగానే ఎయిర్‌పోర్టు సిబ్బందికి ప్రయాణికుడి గురించి సమాచారం అందించడంతో అంబులెన్స్‌తో సిద్ధంగా ఉన్నారు.



# భార్యను కలవడానికి వచ్చి హైదరాబాద్ లో పాకిస్తానీ అరెస్ట్



**హైదరాబాద్** :హైదరాబాద్లో ఒక ఆసక్తికరమైన సంఘటన చోటు చేసుకుంది. పాకిస్తాన్ కు చెందిన మహమ్మద్ ఫయాజ్ అనే వ్యక్తి తన భార్యను కలవడానికి నగరానికి వచ్చి అరెస్ట్ అయ్యాడు. ప్రస్తుత ఇండియా, పాకిస్తాన్ మధ్య ఉన్న సున్నితమైన పరిస్థితుల నేపథ్యంలో ఈ సంఘటన ప్రాధాన్యతను సంతరిం చుకుంది.తాజా నివేదికల ప్రకారం.., మహమ్మద్ ఫయాజ్ దుబాయ్ లో ఉద్యోగం చేస్తున్నాడు. అతడి భార్య హైదరాబాద్ లో ఆమె తన తల్లిదండ్రుల వద్ద ఉంది. ఆ యువతికి ప్రెగ్నెన్సీ కావడంతో ఆమెను కలవడానికి ఫయాజ్ చట్టవిరుద్ధంగా నేపాల్ మీదుగా భారతదేశంలోకి ప్రవేశించాడు. అతడి వద్ద ఎటువంటి సరైన వీసా లేదా పత్రాలు లేవు. హైదరాబాద్ కు వచ్చిన ఫయాజ్ ఇక్కడి మహిళను వివాహం చేసుకున్నట్లు సమాచారం. అయితే కేంద్ర హోం మంత్రిత్వ శాఖ , తెలంగాణ డీజీపీ ఆదేశాల మేరకు భారతదేశంలో అక్రమంగా నివసిస్తున్న విదేశీయులను గుర్తించి, వారిని వెనక్కి పంపే ప్రక్రియ కొనసాగుతోంది.ఈ నేపథ్యంలో హైదరాబాద్ పోలీసులు మహమ్మద్ ఫయాజ్ ను అదుపులోకి తీసుకున్నారు. వీసా లేకుండా చట్టవిరుద్ధంగా దేశంలోకి ప్రవేశించినందుకు అతడిని అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. ఫయాజ్ దుబాయ్ లో పని చేస్తున్నట్లుగా ప్రాథమిక విచారణలో వెల్లడైంది.కాగా హైదరాబాద్ లో దాదాపు 208 మంది పాకిస్తానీయులు ఉన్నట్లు గతంలోనే గుర్తించారు. సరైన పత్రాలు లేని వారందరూ వెంటనే దేశం విడిచి వెళ్లాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఈ ఆదేశాల నేపథ్యంలోనే మహమ్మద్ ఫయాజ్ అరెస్ట్ ప్రాధాన్యతను సంతరించుకుంది.దేశంలో భద్రతాపరమైన పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని అక్రమ వలసలపై అధికారులు కఠిన చర్యలు తీసుకుంటున్నారు.ఈ సంఘటన రెండు దేశాల మధ్య సంబంధాల ప్రస్తుత స్థితిని, భద్రతాపరమైన ఆందోళనలను మరోసారి హైలైట్ చేసింది. హైదరాబాద్ లో అధికారులు తెలిపారు.

# తెలంగాణకు చల్లని కబురు ఈ జిల్లాలకు హెచ్చరిక



**హైదరాబాద్** :తెలంగాణలో ఎండలు మండిపోతున్నాయి. హైదరాబాద్ తోపాటు రాష్ట్ర వ్యాప్తంగా అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవు తున్నాయి. అయితే, తాజాగా, వాతావరణ శాఖ మరోసారి చల్లని కబురు చెప్పింది. రానున్న రెండు రోజులు ఎండలతోపాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. బంగాళాఖాతంలో కొనసాగుతున్న ఉపరితల ద్రోణి కారణంగా తెలంగాణలోని పలు ప్రాంతాల్లో శని, ఆదివారా(ఏప్రిల్ 26, 27)ల్లో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది.శనివారంనాడు తెలంగాణలోని పలు జిల్లాల్లో ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ఈదురు గాలులు కూడా వీస్తాయని, పిడుగులు పడే అవకాశం ఉందని హెచ్చరించింది. గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది. దీంతో ఆయా జిల్లాలకు హెచ్చరికలు జారీ చేసింది.జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి, ములుగు, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. బయటకు వెళ్లే సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఈ జిల్లాల్లో ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలతోపాటు పిడుగులు పడే అవకాశం ఉన్నట్లు హెచ్చరించింది.ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, మంచిర్యాల, కామారెడ్డి, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, యాదాద్రి భువనగిరి, మహబూబ్ నగర్ జిల్లాలకు కూడా వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఈ జిల్లాల్లో వర్షాలతోపాటు గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని అప్రమత్తం చేసింది.మరోవైపు, హైదరాబాద్ నగరంతోపాటు దాని పరిసర ప్రాంతాల్లో కూడా రెండు రోజులు వర్షాలు కురుస్తాయని తెలిపింది. హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, వికారాబాద్, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని తెలిపింది. 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉండటంతో ప్రజలు అప్రతమత్తంగా ఉండాలని సూచించింది.అయితే, శనివార ంనాడు సంగారెడ్డి, వికారాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి, యా దాద్రి భువనగిరి, సిద్ధిపేట, జనగాం, వరంగల్ జిల్లాలు మినహా ఇతర జిల్లాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని పేర్కొ ంది.40 నుంచి 44 డిగ్రీల ఉష్ణోగ్రతలు ఆయా జిల్లాల్లో నమో దవుతాయని తెలిపింది. ఇక, శనివారం సాయంత్రం ఈదురుగాలులతో కూడిన వర్షాలు శాఖ పేర్కొంది.

# కాళేశ్వరం ఈఎన్సీ హరిరామ్ ఇంట్లో ఏసీబీ సోదాలు..



**కాళేశ్వరం** :కాళేశ్వరం ఈఎన్సీ హరిరామ్ కి ఏసీబీ అధికారులు ఊహించని షాక్ ఇచ్చారు. హైదరాబాద్ లోని షేక్‌పేట ఆదిత్య టవర్స్‌లోని ఆయన నివాసంలో.. తెల్లవారుజాము నుంచి ఏసీబీ సోదాలు చేపట్టింది. ఎన్‌డీఎస్ఏ ఇచ్చిన రిపోర్ట్ ఆధారంగా ఈ మెరుపు సోదాలు చేపట్టినట్టు సమాచారం. హరిరామ్ నివాసంతో పాటు మొత్తం 14 చోట్ల రెయిడ్స్ కొనసాగుతోన్నాయి. దీంతో ఈ వ్యవహారం రాష్ట్ర వ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది.ఏసీబీ సోదాల్లో భాగంగా హరిరామ్ పేరిట భారీగా ఆస్తుల ఉన్నట్లుగా ఏసీబీ అధికారులు గుర్తించారు. గజ్వేల్‌లో 30 ఎకరాల భూమి పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా 3 బ్యాంక్ లాకర్లు ఉన్నట్లుగా అధికారులు తేల్చారు. ప్రస్తుతం హరిరామ్ కాళేశ్వరం కార్పొరేషన్ ఎండీగా, గజ్వేల్ ప్రాంత ఈఎన్సీగా పనిచేస్తున్నారు. గతంలో కాళేశ్వరం అనుమతులు, డిజైన్లు, రుణాల సమీకరణలోనూ ఆయన అత్యంత కీలకంగా వ్యవహరించారు.మరోవైపు కాళేశ్వరం కమిషన్ విచారణ తుది దశకు చేరుకున్న తరుణంలో ఈ ఘటన చోటుచేసుకోవడం చర్చనీయాంశంగా మారింది. అంతకు ముందు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ అవకతవకలపై గతేడాది సెప్టెంబర్ 27న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ హరిరామ్‌ను విచారించింది. ఆయనకు 90కి పైగా ప్రశ్నలను సంధించగా, కాళేశ్వరం కార్పొరేషన్ ఆర్థిక అంశాలపై సైతం కమిషన్ ఆరా తీసింది. కార్పొరేషన్ ద్వారా బ్యాంకులకు రూ.29,737 కోట్లు వరకు తిరిగి చెల్లించినట్లుగా ఆయన విచారణలో తెలిపారు.అంతే కాకుండా బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాల్లో రూ.64 వేల కోట్లు కాంట్రాక్టర్లకు చెల్లించామని పేర్కొన్నారు. ఇక కార్పొరేషన్ ఫైనాన్షియల్ స్టేట్‌మెంట్లను కొత్తగా ఏర్పడిన ప్రభుత్వానికి అందజేశామని తెలిపారు. ఇక హరిరామ్ భార్య అనిత సైతం నీటిపారుదల శాఖలో డిప్యూటీ ఈఎన్సీగా ఉన్నారు. ప్రస్తుతం ఆమె ప్రస్తుతం వాలంటరీ డైరెక్టర్ జనరల్ బాధ్యతల్లో కొనసాగుతున్నారు.

# మీ పెత్తనం ఏంటి గంటా విష్ణు కుమార్ రాజు మధ్య మాటల యుద్ధం



**అమరావతి** :ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కూటమి పార్టీల మధ్య విభేదాలు బహిరంగంగా బయటపడుతుండడం సర్వత్రా హాట్ టాపిక్ గా మారుతోంది. ఇప్పటివరకు టీడీపీ-జనసేన మధ్య స్థానిక స్థాయిలో కొన్ని విభేదాలు నమోదవ్వగా.. ఇప్పుడు బీజేపీ నేతలతో కూడా టీడీపీ నేతల మధ్య కలహాలు తెరపైకి వచ్చాయి. బహిరంగంగా కార్యకర్తల ముందే.. మీడియా సాక్షిగా ఇరు పార్టీలకు చెందిన నేతలు మాటల యుద్ధానికి దిగడం కూటమిలో కలవరం పుట్టిస్తోంది.శనివారం జరిగిన ఓ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నేత, ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు... బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు బహిరంగ వేదికపైనే ఘర్షణకు దిగారు. గంటా కారులో కూర్చొని సీరియస్ గా మాట్లాడుతుంటే.. విష్ణు కుమార్ రాజు కారు పక్కనే నిలబడి సమాధానం చెబుతూ ఉన్నారు. ఈ తతంగం అంతా మీడియా కంటికి చిక్కడం, పలువురు సోషల్ మీడియాలో సైతం షేర్ చేయడంతో ఏపీ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.
గంటా శ్రీనివాసరావు ఫైర్ అవుతూ.. "నా నియోజకవర్గమైన భీమిలిలో నాకు తెలియకుండా ఫిలిం నగర్ క్లబ్ లీజ్ వ్యవహారాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడమేమిటి? ఇలా ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తే సహించేది లేదు" అంటూ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. అయితే అందుకు విష్ణు కుమార్ రాజు స్పందిస్తూ.. "మీరు అందుబాటులో లేరు కాబట్టి కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చాం" అంటూ వివరణ ఇచ్చేందుకు ప్రయత్నించారు.అయితే గంటా శ్రీనివాసరావు మాత్రం వినకుండా కేకలు వేస్తూ వాహనంలో కూర్చొని మరింత ఆగ్రహంతో స్పందించారు. ఈ క్రమంలో తోటి నేతలు సర్ది చెప్పే ప్రయత్నం చేయగా.. గంటా అదేం పట్టించుకోకుండా అక్కడి నుంచి వెళ్లిపోయారు. ప్రస్తుతం ఈ పరిణామం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.పదిహేనేళ్ళు కలిసే ఉంటాం అని చెబుతున్న అధినేతల మాటలకు ప్రస్తుతం జరుగుతున్న వివాదాలు బ్రేక్ వేస్తున్నాయని కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఈ తరహా సంఘటనలతో కార్యకర్తల మధ్య గందరగోళం నెలకొంటుందని అంటున్నారు. దీంతో కూటమి నేతల మధ్య ఐక్యత వ్యవహారంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ముఖ్యనేతల మధ్యే సమన్వయం లేకపోతే భవిష్యత్తులో పరిస్థితి ఏంటని చర్చ జరుగుతోంది.
సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఏపీ బీజేపీ చీఫ్ పురందేశ్వరి ఈ తరహా ఘటనలపై ఫోకస్ పెట్టాలని రాజకీయ విశ్లేషకులు సూచిస్తున్నారు.

# ఒక్క ట్వీట్ తో బాంబ్ పేల్చిన వర్మ అంత చిన్నచూపా..



**పిఠాపురం:**గతేడాది జరిగిన ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఘన విజయం సాధించింది. మొత్తం 175 స్థానాల్లో.. 164 చోట్ల కూటమి అభ్యర్థులు విజయం సాధించారు. దీంతో తిరుగులేని మెజారిటీతో టీడీపీ కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఇక పిఠాపురంలో పవన్ కల్యాణ్ రికార్డు విజయం సాధించారు. ఏకంగా 51 వేల మెజారిటీతో విజయం సాధించారు. పిఠాపురం ప్రజల ఆశీస్సులతో తొలిసారి అసెంబ్లీలో అడుగుపెట్టారు పవన్ కల్యాణ్.అయితే ఎన్నికల ప్రచార సభల్లో పవన్ కల్యాణ్ పిఠాపురంలో 100 పడకల ఆస్పత్రి నిర్మిస్తానని మాటిచ్చారు. అన్న మాటకు కట్టుబడి తాజాగా పిఠాపురంలో 100 పడకల ఆస్పత్రికి శంకుస్థాపన చేశారు. అయితే ఈ కార్యక్రమంలో పవన్ వెంట మాజీ ఎమ్మెల్యే, టీడీపీ నేత ఎస్వీఎస్ఎన్ వర్మ కూడా ఉన్నారు. పవన్ కల్యాణ్ కోసమే వర్మ.. తన పిఠాపురం సీటును త్యాగం చేసిన విషయం తెలిసిందే. అయితే కూటమి అధికారంలోకి వస్తే ఎమ్మెల్సీ పదవి ఇస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. కానీ ఆ హామీ నెరవేరలేదన్న విషయం తెలిసిందే.ఇక పిఠాపురం పర్యటనలో పవన్‌తో కలిసి అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు వర్మ. అయితే ఈ కార్యక్రమంలో వర్మకు అవమానం జరిగిందని.. అతడిపై పోలీసులు దురుసుగా ప్రవర్తించారని ఒక వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. పవన్ కళ్యాణ్ అంబేద్కర్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో మహిళలకు కుట్టు మెషీన్లు, రైతులకు వ్యవసాయ సామాగ్రి పంపిణీ చేశారు. అయితే టీడీపీ నేత వర్మ అక్కడకు వస్తున్న క్రమంలో పోలీసులు వీఐపీలకు అనుమతి లేదంటూ ఆయన్ను అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు, వర్మ మధ్య స్వల్పంగా వాగ్వాదం జరిగింది. ప్రస్తుతం ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది.అయితే ఇదే వర్మ.. తన ఎక్స్ (ట్విట్టర్) ఖాతాలో స్పందించారు. 'రాష్ట్రంలో ఇంకా అధికారంలోనే ఉందన్న భ్రమలో ఓ జిల్లా పోలీస్ అధికారి.. తెలుగుదేశం పార్టీ జెండా అంటే అంత చిన్న చూపా.. అయినా క్రమశిక్షణతో భరిస్తున్నాం' అంటూ వర్మ ట్వీట్ చేశారు. ఈ మేరకు పోలీసులపై వర్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే ఈ వీడియోపై నెట్టింట ట్రోల్స్ నడుస్తున్నాయి. పవన్ కల్యాణ్ కావాలనే వర్మను అవారని కామెంట్స్ చేస్తున్నారు.నువ్వు ఎమ్మెల్యే కాదు, వార్డ్ మెంబర్ కాదు, సర్పంచ్ కాదు, వచ్చే ఎలక్షన్స్ లో పవన్ కల్యాణ్ కు ఎలా క్యాంపెయిన్ చేయాలో ప్లాన్ చేసుకో అని ఒకతను కామెంట్ చేశాడు. ఇంత అవమానిస్తున్నా ఎలా బ్రో అని మరొకరు కామెంట్స్ పెడుతున్నారు. మీ పార్టీలో అన్నాడు.

# తగ్గిన ఉగ్రసంస్థ.. తగ్గని పాక్ ప్రధాని




**జమ్మూకశ్మీర్:** జమ్మూకశ్మీర్‌పై పాకిస్థాన్ ప్రధానమంత్రి షహబాజ్ షరీఫ్ చేసిన తాజా వ్యాఖ్యలు.. పహల్గామ్ ఉగ్రదాడికి సంబంధించి ఉగ్రసంస్థ ది రెసిస్టెన్స్ ఫ్రంట్ వైఖరిలో వచ్చిన మార్పు ప్రస్తుత పరిస్థితులను మరింత ఆసక్తికరంగా మార్చాయి. ఒకవైపు పాకిస్థాన్ ప్రధాని కశ్మీర్‌ను తమ జీవనాడితో పోల్చుతూ, దాడిపై స్వతంత్ర విచారణకు సిద్ధమని ప్రకటించడం, మరోవైపు దాడికి బాధ్యత వహించినట్లు ప్రకటించుకున్న ఇప్పుడు మాట మార్చడం భిన్నమైన సంకేతాలను పంపుతున్నాయి.- పాకిస్థాన్ ప్రధాని వ్యాఖ్యలు: రెచ్చగొట్టే ప్రయత్నమా?

పాకిస్థాన్ ప్రధానమంత్రి షహబాజ్ షరీఫ్ కశ్మీర్‌పై చేసిన వ్యాఖ్యలు భారతదేశ అంతర్గత వ్యవహారాల్లో తలదూర్చడమే కాకుండా, ఉద్రిక్తతలను పెంచే విధంగా ఉన్నాయి. కశ్మీర్‌ను తమ జీవనాడితో పోల్చడం, సింధు నదిపై హక్కులను ప్రస్తావించడం, సైన్యాన్ని అప్రమత్తం చేయడం వంటివి భారతదేశ సార్వభౌమత్వాన్ని సవాలు చేసే చర్యలుగా విశ్లేషకులు భావిస్తున్నారు. పహల్గామ్ దాడి తర్వాత తమపై నిందలు వేస్తున్నారని ఆరోపిస్తూ, స్వతంత్ర విచారణకు పిలుపునివ్వడం ఒక వ్యూహాత్మక ఎత్తుగడగా కనిపిస్తోంది. దీని ద్వారా ప్రపంచ దేశాల దృష్టిని ఆకర్షించి, కశ్మీర్ అంశాన్ని తిరిగి అంతర్జాతీయ వేదికలపైకి తీసుకురావాలనేది వారి ప్రయత్నంగా ఉండవచ్చు. అయితే, ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్ నుండి ఇలాంటి వ్యాఖ్యలు రావడం విస్మయానికి గురిచేస్తోంది. వైఖరిలో మార్పు: వెనుక ఉన్న కారణాలు?పహల్గామ్ దాడి జరిగిన వెంటనే తామే బాధ్యులమని ప్రకటించుకున్న ఆ తర్వాత కొద్ది వ్యవధిలోనే తమ ప్రకటనను వెనక్కి తీసుకోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. మొదట బాధ్యత వహించి, ఆ తర్వాత భారత్ తమ వ్యవస్థలను హ్యాక్ చేసిందని ఆరోపించడం విరుద్ధంగా ఉంది. ఇది ఉగ్రవాదుల మధ్య సమన్వయ లోపాన్ని సూచిస్తుందా? లేక అంతర్జాతీయ ఒత్తిడి లేదా ఇతర కారణాల వల్ల వారు తమ వైఖరిని మార్చుకున్నారా? అనేది స్పష్టంగా తెలియదు. భారత్ రాజకీయ ప్రయోజనాల కోసం ఇలాంటివి చేస్తుందని ఆరోపించడం వారి అసలు ఉద్దేశాన్ని కప్పిపుచ్చడానికే అనిపిస్తోంది. ఈ వైఖరి మార్పు ఉగ్రవాదుల బలం తగ్గిందా లేక వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారా అనే ప్రశ్నలను లేవనెత్తుతోంది.-భిన్న స్వరాలు - సంక్లిష్ట పరిస్థితులుఒకవైపు పాకిస్థాన్ ప్రధాని కశ్మీర్‌పై దూకుడుగా వ్యాఖ్యానిస్తూ ఉద్రిక్తతలను పెంచే ప్రయత్నం చేస్తుంటే, మరోవైపు దాడికి బాధ్యత వహించిన ఉగ్రసంస్థ తమ ప్రకటనను వెనక్కి తీసుకోవడం ఈ ప్రాంతంలో నెలకొన్న సంక్లిష్ట పరిస్థితిని తెలియజేస్తుంది. పాకిస్థాన్ ప్రభుత్వం ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూనే, బాధ్యతాయుతమైన ప్రకటనలు చేయడం లేదు. వంటి ఉగ్రసంస్థల వైఖరిలో అస్థిరత్వం వారి విశ్వసనీయతను ప్రశ్నించడమే కాకుండా, వారి కార్యకలాపాల వెనుక ఎవరున్నారనే దానిపై మరింత లోతైన విశ్లేషణ అవసరాన్ని సూచిస్తుంది.మొత్తంగా, పాకిస్థాన్ ప్రధాని ,నుండి వచ్చిన ఈ భిన్న స్వరాలు జమ్మూకశ్మీర్ ప్రాంతంలో శాంతి .. స్థిరత్వానికి ఉన్న సవాళ్లను స్పష్టం చేస్తున్నాయి. భారతదేశం ఈ పరిణామాలను నిశితంగా తీసుకోవాల్సిన అవసరం ఉంది.

## టెక్ మహామహులకు సవాల్ ర్యాంకింగ్స్‌లో కనిపించని ఐటీ దిగ్గజాలు

**హైదరాబాద్:** 2025 బ్లైండ్ రిపోర్ట్ ర్యాంకింగ్స్ వచ్చేశాయ్. కొన్ని కంపెనీల్లో పనిచేసేవాళ్ల అభిప్రాయాలు, వాళ్ల అనుభవాలు ఆసక్తికరంగా ఉన్నాయి. ఇండియాలో పనిచేయడానికి మంచి కంపెనీలేవో, బాగాలేని కంపెనీలేవో ర్యాంకులు ఇచ్చారు. కానీ అసలు విషయం ఏంటంటే.. మన పెద్ద నాలుగు ఐటీ కంపెనీలు - టీసీఎస్, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్, విప్రో ఈ లిస్టుల్లో ఎక్కడా కనిపించట్లేదు. టీసీఎస్, ఇన్ఫోసిస్ అంటే ఒక స్టెబిలిటీ, జాబ్ సెక్యూరిటీ, కెరీర్ బాగా ఎదుగుతుంది అని పేరుంది. కానీ ఎక్కువ గంటలు పనిచేయాల్సి వస్తది, ఏదన్నా పని తొందరగా అవ్వాలంటే చాలా ప్రాసెస్ ఉంటది. పెద్ద పెద్ద ఆఫీసర్లు ఉంటారు.. ఇవన్నీ కొత్తగా ఆలోచించేవాళ్లకు నచ్చకపోవచ్చు. అందుకేమో ఈ కంపెనీలు మంచి లిస్టులోనూ లేవు, చెడ్డ లిస్టులోనూ లేవు. ఈ రెండు కంపెనీల్లో ట్రైనింగ్ ఇస్తారు. స్కిల్స్ పెంచుకోవడానికి హెల్ప్ చేస్తారు. కానీ క్లయింట్లతో డైరెక్ట్‌గా పనిచేసేవాళ్లకు




మాత్రం బాగా ఒత్తిడి ఉంటది. అలాగే హెచ్‌సీఎల్, విప్రో కూడా టెక్నాలజీలో బాగానే ముందుకెళ్తున్నాయి కానీ పాతకాలం నాటి మేనేజ్‌మెంట్ స్టైల్ ఇంకా వదలట్లేదు. హెచ్‌సీఎల్‌లో అయితే ఆఫీస్ కల్చర్ పెద్దగా మారదు అని అంటారు. విప్రోలో మేనేజ్‌మెంట్ సరిగ్గా ఉండదని కొంత మంది అంటారు. ఈ కంపెనీల్లో జీతాలు మాత్రం బాగానే ఇస్తారు. కెరీర్లో ఎదిగేందుకు అవకాశాలు కూడా బాగుంటాయ్. కానీ పనిచేసేవాళ్లు అంత హ్యాపీగా లేరు అనిపిస్తుంది. అందుకేమో ఈ కంపెనీలు ర్యాంకింగ్స్‌లో కనిపించలేదు. ఈ కంపెనీల్లో చాలామంది పనిచేస్తారు కదా. బహుశా చాలామందికి యావరేజ్‌గా అనిపిస్తుందేమో. అదే అమెజాన్, అట్లాసియన్, ఐబీఎం లాంటి కంపెనీల్లో పని చేసేవాళ్లకి అయితే బాగా మంచిగానో లేకపోతే బాగా బాగా లేదనో అనిపిస్తది కాబట్టి వాళ్లు ర్యాంకింగ్స్‌లో ముం దున్నారు. ఇంకా ముందుకెళ్లాలంటే టీసీఎస్, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్, విప్రో వాళ్ల ఆఫీస్ కల్చర్‌ని, మేనేజ్‌మెంట్ స్టైల్‌ని మార్చుకోవాలి. టెక్ ఇండస్ట్రీలో పోటీ బాగా పెరిగిపోతుంది. పనిచేసేవాళ్లకి మంచి లైఫ్ బ్యాలెన్స్ ఉండాలి. ఇప్పుడున్న ట్రెం డ్‌కి తగ్గట్టుగా ఆఫీసులు ఉండాలి. అప్పుడే మంచి టాలెంట్‌ని పట్టుకోగలుగుతారు.

## సింధూలో భారతీయుల రక్తం పారుతుంది భుట్టో వ్యాఖ్యలు



**పాకిస్థాన్ :** పహల్గాం దాడిపై భారత్ తీవ్ర ఆగ్రహంగా ఉన్న సంగతి తెలిసిందే. నిరాయుధులైన పర్యాటకులపై ఉగ్రమూకలు కాల్పులు జరిపి 26 మందిని చంపిన ఘటన వెనుక పాకిస్థాన్ హస్తం ఉందని భారత్ బలంగా నమ్ముతుంది. ఈ సమయంలో.. పాకిస్థాన్ కు దౌత్యపరమైన షాకులిచ్చింది. అందులో ఒకటి.. సింధూ నదీజలాల ఒప్పందం సస్పెండ్ చేయడం! ఇలా సింధూ నదీ జలాల ఒప్పందం నిలిపివేయడంపై పాక్ రగిలిపోతుంది. సింధూ నదీ జలాలు లేకపోతే పాక్ లో చాలా మంది ప్రజలకు తాగు నీరు ఉండదు, మెజారిటీ రైతులకు సాగు నీరు ఉండదు, సుమారు 24% జల విద్యుత్ ఉత్పత్తికి షాక్ తప్పదు. దీంతో... పాక్ పిచ్చెక్కిపోతుంది. ఈ సమయంలో బిలావల్ భుట్టో జర్దారీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అవును... పహల్గాం దాడి వెనుక పాకిస్థాన్ హస్తం ఉందని బలంగా భావిస్తున్న భారత్.. త్వరలో ఊహించని రీతిలో బుద్ధి చెబుతామని హెచ్చరించింది. ఈ సమయంలో ప్రపంచ దేశాల మద్దతు కూడగడుతోంది. మరోపక్క దౌత్యపరమైన షాకిస్తూ.. సింధూ నదీ జలాల ఒప్పందన్ని రద్దు చెసింది. దీనిపై పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ చీఫ్ బిలావల్ భుట్టో తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇందులో భాగంగా... పహల్గాం దుర్ఘటనకు పాకిస్థాన్ ను దోషిని చేస్తున్నారని.. వారి నిస్సహాయను కప్పిపుచ్చుకోవడానికి పాకిస్థాన్ ను నిందిస్తున్నారని అన్నారు. అందువల్లే.. సింధూ నదీ జలాలను నిలిపేశారని తెలిపారు. ఈ నేపథ్యంలోనే.. సింధు నాగరికతకు పాక్ నిజమైన సంరక్షకుడని.. “మా నీరు లేదా వారి రక్తం దాని గుండా ప్రవహిస్తుంది” అని అన్నారు. ఈ సందర్భంగా... సింధూ నది తమదని.. అది తమదే అవుతుందని.. తమ నీరు దాని గుండా ప్రవహిస్తుందని.. లేదంటే, వారి రక్తం ప్రవహిస్తుందని భుట్టో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో అన్నారు. మరోపక్క జమ్మూకశ్మీర్ లోని పహల్గాంలో జరిగిన పాశవిక ఉగ్రదాడి వెనుక తమ హస్తం ఉందంటూ భారత ప్రభుత్వం చేస్తోన్న ఆరోపణలను పాకిస్థాన్ తోసిపుచ్చింది. ఈ ఉగ్ర ఘటనను తమ దేశానికి ముడిపెట్టడం ఆమోదించింది.

## అతడు ఒక ఉగ్రవాదియే ఆసిఫ్ ఫౌజీ నేపథ్యం ఇదీ

**జమ్మూకశ్మీర్ :** జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో ఇటీవల జరిగిన ఉగ్ర దాడి, దాని అనంతర పరిణామాలు సంచలనం సృష్టిస్తున్నాయి. ఈ దాడిలో పాల్గొన్నట్లు అనుమానిస్తున్న ముగ్గురు ఉగ్రవాదుల ఊహాచిత్రాలను భద్రతా దళాలు విడుదల చేయడంతో దర్యాప్తు వేగవంతమైంది. వారిలో ఒకరైన ఆసిఫ్ ఫౌజీ అలియాస్ ఆసిఫ్ షేక్ సోదరి ఇచ్చిన వాంగ్మూలం, భద్రతా దళాల తదుపరి చర్యలు ఈ ఘటనకు సంబంధించిన పలు కోణాలను వెలుగులోకి తెస్తున్నాయి.-ఉగ్రవాది సోదరి వాంగ్మూలం - మానవీయ కోణం:ఆసిఫ్ ఫౌజీ సోదరి బయటపెట్టిన వివరాలు ఈ ఘర్షణలో ఇరుక్కున్న కుటుంబాల దయనీయ పరిస్థితిని కళ్ళకు కడుతున్నాయి. తన సోదరుడు ‘ముజాహిద్దీన్’ అని ఆమె పేర్కొనడం గమనార్హం. ఈ పదాన్ని కొందరు మతపరమైన పోరాట యోధుడిగా భావిస్తే, భద్రతా దళాలు అతన్ని ఉగ్రవాదిగా గుర్తించాయి. ఈ రెండు విభిన్న కోణాల మధ్య చిక్కుకున్న కుటుంబం పరిస్థితి ఆమె మాటల్లో స్పష్టమైంది. తన మరో సోదరుడు జైలులో ఉన్నాడని, త్రాల్‌లోని తమ ఇల్లు పేల్చివేయడంతో బంధువుల ఇంట్లో ఆశ్రయం పొందుతున్నామని ఆమె తెలపడం వారి నిస్సహాయతను తెలియజేస్తుంది. దాడి గురించి తెలిశాక స్వగ్రామానికి తిరిగి వచ్చానని, అయితే అప్పటికే తల్లిదండ్రులు, ఇద్దరు చెల్లెళ్లు కనిపించకుండా పోయారని, భద్రతా దళాలు వారిని అదుపులోకి తీసుకొని ఉంటాయని అనుమానం వ్యక్తం



చేసింది. ఇది ఉగ్రవాదుల చర్యలకు వారి కుటుంబాలు ఎలా మూల్యం చెల్లిస్తున్నాయో చూపిస్తుంది. తన సోదరుడు ఇంతటి దారుణానికి పాల్పడతాడని ఊహించలేదని, తమ కుటుంబానికి ఈ దాడి గురించి తెలియదని ఆమె గట్టిగా చెప్పడం, ఉగ్రవాదుల కార్యకలాపాలు కుటుంబ సభ్యులకు కూడా గుప్తంగా ఉండవచ్చనే లేదా వారు భయం వల్ల నిజం చెప్పలేని పరిస్థితిలో ఉండవచ్చనే సందేహాలకు తావిస్తుంది.

- భద్రతా దళాల చర్యలు - దర్యాప్తు వేగం:పహల్గాం దాడి తర్వాత భద్రతా దళాలు విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టాయి. లష్కరే తోయిబా అనుబంధ సంస్థ అయిన ‘ది రెసిస్టెన్స్ ఫ్రంట్’సంబంధం ఉన్నట్లు అనుమానిస్తున్న ఆసిఫ్ ఫౌజీ, సులేమాన్ షా, అబు తాలా వంటి ఉగ్రవాదుల కోసం గాలింపు ముమ్మరం చేశారు. ఈ క్రమంలోనే త్రాల్‌లోని ఆసిఫ్ ఫౌజీ (ఆసిఫ్ షేక్), ఆదిల్ థోకర్ (ఆదిల్ గురి) ఇళ్లల్లో సోదాలు జరుపుతున్నప్పుడు అమర్చిన ఐఈడీలు పేలడం తీవ్రతను సూచిస్తుంది. ఉగ్రవాదులు తమ నివాసాలను సైతం పేలుడు పదార్థాలతో మారుస్తున్నారని, ఇది భద్రతా సిబ్బందికి ఎంత ప్రమాదకరమో తెలియజేస్తుంది. అదృష్టవశాత్తు ఈ ఘటనలో భద్రతా సిబ్బంది క్షేమంగా తప్పించుకున్నారు. అనంతరం భద్రతా కారణాల దృష్ట్యా లేదా ఉగ్రవాదుల సాక్ష్యాలను నిర్మూలించడంలో భాగంగా శుక్రవారం రాత్రి ఐదుగురు ఉగ్రవాదుల నివాసాలను పేల్చివేయడం దర్యాప్తులో కఠినమైన చర్యలకు నిదర్శనం. వంటి సంస్థలు స్థానిక యువతను రిక్రూట్ చేసుకుని, వారి ఇళ్లను ఆశ్రయం కోసం, పేలుడు పదార్థాల నిల్వ కోసం ఉపయోగిస్తున్నట్లు తెలుస్తోంది. ఇది స్థానిక ప్రజలను కూడా ఈ సంఘర్షణలోకి లాగుతోంది. ఉగ్రవాదుల ఆచూకీ గురించి కుటుంబ సభ్యులను ప్రశ్నించడం అనివార్యం అయినప్పటికీ, వారు నిజం చెప్పే పరిస్థితిలో ఉన్నారా లేదా భయం వల్ల దాచిపెడుతున్నారా అనేది దర్యాప్తు సంస్థలకు సవాలు. జమ్మూకశ్మీర్‌లో నెలకొన్న క్లిష్టమైన భద్రతా పరిస్థితులను, ఉగ్రవాదం సమాజంపై చూపుతున్న ప్రభావాన్ని, భద్రతా దళాలు ఎదుర్కొంటున్న సవాళ్లను స్పష్టంగా తెలియజేస్తున్నాయి. దర్యాప్తు కొనసాగుతున్న నేపథ్యంలో మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

## మహీంద్రా సంస్థకు హైదరాబాద్ కమిషన్ ఫైన్



**హైదరాబాద్:** వాహనాల్ని అమ్మే వేళలో షోరూంకు చెందిన వారు చెప్పే మాటలకు.. వాస్తవ పరిస్థితులకు మధ్య వ్యత్యాసం అప్పుడప్పుడు ఉంటూ ఉంటుంది. అయితే.. ఈ తేడా కొద్ది మొత్తంలో అయితే ఫర్లేదు. అందుకు భిన్నంగా పరిస్థితులు చోటు చేసుకుంటే.. వినియోగదారుల కమిషన్ అండగా నిలుస్తుందన్న విషయం తాజాగా మరోసారి నిరూపితమైంది. మైలేజీ విషయంలో వినియోగదారుడికి సదరు కార్ల షోరూం.. కార్ల సంస్థ చెప్పిన దానికి.. వాస్తవానికి మధ్య వ్యత్యాసం భారీగా ఉండటంపై హైదరాబాద్ వినియోగదారుల హక్కుల కమిషన్ స్పందించటమే కాదు.. ఫైన్ షాకిచ్చింది. అసలేం జరిగిందంటే.. బల్కంపేటకు చెందిన సతీష్ కుమార్ తాడ్ బండ్ లోని నియాన్ మోటార్స్ లో 2023 మార్చిలో ఎక్స్ యూవీ 400 ఎలక్ట్రిక్ కారును రూ.19.63 లక్షలకు కొనుగోలు చేశారు. సంప్రదింపుల సమయంలో 100 శాతం ఛార్జింగ్ తో 456 కిలోమీటర్లు తిరుగుతుందని.. 80 శాతం ఛార్జింగ్ తో 364కి.మీ. తిరుగుతుందని తెలిపారు. అయితే.. షోరూంలో చెప్పిన దానికి భిన్నంగా 240కిలోమీటర్లు కూడా మైలేజీ రాకపోవటంతో నియాన్ మోటార్స్ ను సంప్రదించారు. దీంతో షోరూంను సంప్రదించగా.. వారు సర్వీసుకు పంపారు. అయినా కూడా మైలేజీ కిలోమీటర్ కూడా పెరగలేదు. దీంతో.. తనకు ఎక్స్ఛేంజ్ లో మరో వాహనాన్ని ఇవ్వాలని కోరారు. అందుకు షోరూం ససేమిరా అంది. దీంతో.. బాధితుడు వినియోగదారుల కమిషన్ ను ఆశ్రయించారు. ప్రతివాద సంస్థలు కంప్లైంట్ చేసిన వినియోగదారుడి ఆరోపణల్ని ఖండించింది. దీంతో టెస్ట్ డ్రైవ్ లో 11 శాతం బ్యాటరీ ఖర్చుతో 23.7కి.మీ. వచ్చినట్లుగా రిపోర్టు వెల్లడించింది. దీంతో.. ఫిర్యాదుదారుడి కంప్లైంట్ పై స్పందించిన కమిషన్ కార్ల తయారీ సంస్థను.. షోరూంకు ఫైన్ విధిస్తూ ఆదేశాలు జారీ చేసింది. కంప్లైంట్ చేసిన వ్యక్తి మానసిక వేదనను పరిగణలోకి తీసుకొని రూ.5 లక్షల పరిహారం.. కేసు ఖర్చుల కోసం రూ.10 వేలు చెల్లించాలని స్పష్టం చేసింది. తీర్పు వెలువడిన నాటి నుంచి ఇవ్వాల్సి ఉంటుందని హెచ్చరించింది.

## పాక్ డీఎన్‌ఏ లో టెర్రరిజం ఈ ఆర్మీ అధికారి సంజ్ఞ నిజం



**పాకిస్థాన్ :** పహల్గాం ఉగ్రదాడిలో పర్యాటకులను దారుణంగా చంపడంపై ప్రపంచ వ్యాప్తంగా పాకిస్థాన్ పై ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఇప్పటికే పలు దేశాధినేతలు భారత్ కు మద్దతుగా నిలిచారు. ఈ క్రమంలో.. లండన్ లో పాక్ హైకమిషన్ వెలుపల భారతీయ సమాజం తీవ్ర నిరసన చేపట్టింది. ఈ సమయంలో ఓ పాక్ ఆర్మీ అధికారి సంజ్ఞ పై తీవ్ర విమర్శలు వెల్లివెత్తుతున్నాయి. అవును... పహల్గాం ఉగ్రదాడిలో పర్యాటకులను చంపిన ఘటన విషయంలో పాక్ పై ప్రపంచవ్యాప్తంగా ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో లండన్ లోని పాకిస్థాన్ హైకమిషన్ వెలువపల భారతీయ సమాజ సభ్యులు తీవ్ర నిరసన చేపట్టారు. ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన పాశవిక దాడిని నిరసనకారులు ఖండించారు. ఈ సమయంలో అక్కడ ఉద్రిక్తత సృష్టించింది. ఈ సందర్భంగా అక్కడున్న భారతీయులు జాతీయ జెండాలు, బ్యానర్లు, ప్లకార్డులతో పాక్ హైకమిషన్ వద్దకు వచ్చారు. అమాయకుల మరణం పట్ల నిరసనకారులు విచారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా... ‘నేను హిందువుని’ అని రాసిన కార్డులు పట్టుకుని.. ‘భారత్ మాతా కీ జై’, ‘పాకిస్థాన్ డౌన్ డౌన్’ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా స్పందించిన నిరసనకారులు.. పాకిస్థాన్ ఒక ఉగ్రవాద కర్మాగారాన్ని నడుపుతోందని.. అందుకే పహల్గాంలో 26 మంది మరణించారని అన్నారు. ఈ సమయంలో అక్కడకు చేరుకున్న పాకిస్తానీయులు..

నిరసనకారుల ముందుకు వచ్చి భారత్ కు వ్యతిరేకంగా రెచ్చగొట్టే నినాదాలు చేశారు. దీంతో.. లండన్ పోలీసులు జోక్యం చేసుకున్నారు. ఈ సమయంలోనే పాకిస్థాన్ ఆర్మీ అధికారి తైమూర్ రహత్ రెచ్చిపోయారు. పాక్ హైకమిషన్ ముందు నిరసన తెలుపుతున్న భారతీయులవైపు చూస్తూ “మీ గొంతు కోస్తా” అని సంజ్ఞలు చేస్తూ వార్నింగ్ ఇచ్చారు. ఓ అధికారి ఇలా రెచ్చిపోవడంపై తీవ్ర విమర్శలు వెల్లివెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలోనే... పాకిస్థాన్ డీ.ఎన్.ఏ లోనే టెర్రరిజం ఉందనే కామెంట్లు వినిపిస్తున్నాయి.

## వణికిపోతున్న పాక్ మీడియా



**పాకిస్థాన్ :** భారత యుద్ధ సన్నద్ధతపై సోషల్ మీడియాలో వస్తున్న పలు కథనాలను హైలైట్ చేస్తూ పాకిస్థాన్ టెలివిజన్ ఛానెళ్లు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ముఖ్యంగా కశ్మీర్ లోయలో భారత్ అత్యాధునిక ఆయుధ సాంకేతికతపై పనిచేస్తోందని, ఇజ్రాయెల్ నిఘా సంస్థ మొసాద్ కు చెందిన 25 మంది నిపుణులతో కలిసి భారత్ ఈ కార్యక్రమాలు చేపడుతోందని పాక్ మీడియాలో కథనాలు వస్తున్నాయి. ఇవి దేశవ్యాప్తంగా కలకలం రేపుతున్నాయి. సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారంలో ఉన్న వీడియోలను ఉటంకిస్తూ భారత్ పాకిస్థాన్‌లో భారీ విధ్వంసం సృష్టించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసిందని పాక్ టీవీ ఛానెళ్లు పేర్కొంటున్నాయి. ఇందులో భాగంగానే కశ్మీర్‌లో ‘ఐరన్ డోమ్’ రక్షణ వ్యవస్థను కూడా క్రియాశీలం చేసిందని కథనాలను ప్రసారం చేస్తున్నాయి. ఈ వార్తల వీడియోలు పాకిస్థాన్‌లో వైరల్ అవుతున్నాయి. ఈ కథనాల ప్రకారం.. భారత్ - ఇజ్రాయెల్ మధ్య పెరుగుతున్న రక్షణ సహకారం పాకిస్థాన్‌కు ఆందోళన కలిగించే అంశంగా మారింది. మొసాద్ ఏజెంట్ల కశ్మీర్ పర్యటన.. అత్యాధునిక ఆయుధాల అభివృద్ధి గురించిన ప్రస్తావనలు పాక్ భద్రతా వర్గాలలోనూ, ప్రజలలోనూ భయాందోళనలు సృష్టిస్తున్నట్లు తెలుస్తోంది. కశ్మీర్ నుంచి పాక్‌పై దాడికి భారత్ సిద్ధమవుతోందన్న ప్రచారాన్ని ఈ కథనాలు బలప రుస్తు న్నాయి. అయితే పాక్ మీడియాలో వస్తున్న ఈ నిర్దిష్ట కథనాల ప్రామాణికతపై స్వతంత్రంగా ధృవీ కరణ లభించలేదు. ఇవి ఎక్కువగా సోషల్ మీడియా ఆధారిత వార్తలుగా కనిపిస్తున్నాయి. అయి నప్పటికీ భారత్ వైపు నుంచి ఏదైనా సైనిక చర్య ఉండవచ్చన్న పాకిస్థాన్‌లోని ఆం దోళనను, ముఖ్యంగా కశ్మీర్‌లోని పరిణామాలపై వారి సున్నితత్వాన్ని ఈ వార్తలు ప్రతి బింబి స్తున్నాయి. భారత్ తన రక్షణ సామర్థ్యాలను పెంచుకుంటున్న నేపథ్యంలో పాకిస్థాన్ మీ డియాలో ఇలాంటి కథనాలు రావడం సరిహద్దుల్లో నెలకొన్న అద్దం పడుతోంది.

## పాక్ పౌరులకు జారీ చేసిన 3 వీసాలు మినహా మిగిలినవి రద్దు



**పాకిస్థాన్ :** ఉగ్రదాడి నేపథ్యంలో.. దీనికి మూలాలు దాయాది పాకిస్థాన్ తో ఉన్నట్లుగా స్పష్టమైన ఆధారాలు లభిస్తున్నవ వేళలో.. ఆ దేశంతో ఉన్న సంబంధాలు తెంచుకునేందుకు భారత్ సిద్ధమైంది. అంతేకాదు.. ఉగ్రదాడికి పాల్పడిన వారికి అండగా నిలుస్తున్న పాక్ కు దిమ్మ తిరిగే షాకులు ఇచ్చే ప్రక్రియను భారత సర్కారు మొదలు పెట్టిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా పాకిస్థాన్ జాతీయులకు ఇచ్చిన 14 రకాలు కేటగిరీల వీసాల్ని రద్దు చేసినట్లుగా కేంద్ర హోంశాఖ వెల్లడించిన సంగతి తెలిసిందే. అయితే.. పాక్ జాతీయులకు జారీ చేసే వీసాల్ని రద్దు చేసినప్పటికి.. మూడు కేటగిరీల వీసాలను మాత్రం రద్దు చేయలేదు. దీంతో.. ఈ మూడు వీసా విభాగాలకు చెందిన వారు మాత్రం భారత్ లో ఉండొచ్చు. ఇంతకూ ఈ మూడు కేటగిరీలు ఏమంటే.. దీర్ఘకాలిక వీసా.. దౌత్య వీసా.. అధికారిక వీసాలు ఉన్న వారికి మాత్రం మినహాయింపులు ఇచ్చారు. సార్క్ వీసాలు ఉన్న వారంతా ఈ రోజు(శనివారం)తో పాకిస్థాన్ కు తిరిగి వెళ్లిపోవాల్సి ఉంటుంది. ఇందులో బిజినెస్.. ఫిలిం.. జర్నలిస్టు.. ట్రాన్సిట్.. విద్యార్థి.. గ్రూపు టూరిస్టు లాంటి వీసాలు పొందిన వారంతా భారత్ ను విడిచి పెట్టి వెళ్లిపోవాల్సి ఉంటుంది. అంతేకాదు పాకిస్థాన్ లోని మైనార్టీలకు జారీ చేసిన గ్రూపు టూరిస్టు వీసాల్ని సైతం రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. మెడికల్ వీసాలపై భారత్ కు వచ్చిన వారు మాత్రం ఈనెల 29న తిరిగి వారి దేశానికి వెళ్లిపోవాల్సి ఉంటుంది. దీనికి సంబంధించి నిఘా వర్గాలు ఇప్పటికే దేశంలో ఉన్న పాకిస్థానీయులకు సంబంధించిన వివరాల్ని సేకరిస్తున్నారు.

## ఏపీ మద్యం స్కాంలో అనూహ్య పరిణామం

**అమరావతి :** ఏపీ మద్యం కుంభకోణం దర్యాప్తులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఏ6గా ఉన్న సజ్జల శ్రీధర్ రెడ్డి అరెస్ట్ అయ్యారు. ఆయనను విజయవాడలోని అవినీతి నిరోధక విభాగం ప్రత్యేక న్యాయస్థానం సమక్షానికి ప్రవేశపెట్టగా మే 6వ తేది వరకు అంటే 14 రోజుల పాటు రిమాండ్ పడింది. ఈ కేసులో కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి అలియాస్ రాజ్ కసిరెడ్డి ఏ1గా ఉన్న విషయం తెలిసిందే. ఆయన ఇదివరకే అరెస్ట్ అయ్యారు. అలాగే ఏ8గా



ఉన్న రాజ్ కసిరెడ్డి తోడల్లుడు చాణక్య కూడా అరెస్ట్ అయ్యారు. ఇదే కేసులో తాజాగా ఏ6 గా ఉన్న సజ్జల శ్రీధర్‌రెడ్డిని ప్రత్యేక దర్యాప్తు బృందం అధికారులు శుక్రవారం రాత్రి హైదరాబాద్‌లో అరెస్ట్ చేశారు. విజయవాడకు తీసుకొచ్చారు. ప్రొసీజర్ ప్రకారం ఆయనకు వైద్య పరీక్షలను నిర్వహించారు. అనంతరం ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానం ముందు ప్రవేశపెట్టారు. వాదోపవాదాలను విన్న తరువాత న్యాయమూర్తి సిట్ అరెస్ట్‌ను సమర్థించారు. సజ్జల శ్రీధర్ రెడ్డికి 14 రోజుల పాటు రిమాండ్ విధించారు. దీనితో సిట్ అధికారులు ఆయనను జిల్లా జైలుకు తరలించారు.

## హైదరాబాద్ విడిచి వెళ్లాల్సిందే.. పాకిస్థానీలకు నోటీసులు



**హైదరాబాద్, ఏప్రిల్ 26:** నగరంలో ఉన్న నలుగురు పాకిస్థానీలకు పోలీసులు నోటీసులు జారీ చేశారు. రేపటి (ఆదివారం)లోగా హైదరాబాద్‌ను విడిచి వెళ్లాలని నోటీసుల్లో పోలీసులు పేర్కొన్నారు. ఈ నలుగురు షార్ట్ టర్మ్ వీసా (ఎస్‌టీవీ) హోల్డర్స్‌గా ఉన్నట్లు గుర్తించారు. అలాగే హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ మూడు కమిషనరేట్‌లో కలిపి మొత్తం 213 మంది పాకిస్థానీలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. వీరిలో నలుగురు షార్ట్ టర్మ్ వీసా మినహాయిస్తే మిగతా అందరికీ లాంగ్ టర్మ్ వీసాలు ఉన్నట్టు తెలుస్తోంది. లాంగ్ టర్మ్ వీసాలు కలిగిన పాకిస్తానీలకు కేంద్రం మినహాయింపు ఇచ్చిన విషయం తెలిసిందే. దీంతో షార్ట్ టర్మ్ వీసా కలిగిన నలుగురు పాకిస్థానీలకు హైదరాబాద్ పోలీసులు నోటీసులు జారీ చేశారు.

# ఐపీఎల్ ప్లేఆఫ్ రేసు నిలిచేదెవరు తొలిగేదెవరు

ఐపీఎల్ 2025 సీజన్ చివరి దశకు చేరుకుంటోంది. ఈ తరుణంలో నాలుగు ప్లేఆఫ్ స్థానాల కోసం పోరు ఉత్కంఠగా మారింది. లీగ్ దశ మరికొన్ని వారాల్లో ముగి ˘సనున్న నేపథ్యంలో ప్రతీ జట్టు తమ స్థానాన్ని పదిలం చేసుకోవడానికి లేదా ఆశలను సజీవంగా ఉంచుకోవడానికి తీవ్రంగా ప్రయత్ని స్తోంది. తాజా పాయింట్ల పట్టిక , మిగిలిన మ్యాచ్‌ల ఆధారంగా, పది ఫ్రాంచైజీల ప్లేఆఫ్ అవకాశాలను విశ్లేషిద్దాం.– బలమైన స్థితిలో ఉన్న జట్లు:గుజరాత్ టైటాన్స్ 8 మ్యాచ్‌లలో 12 పాయింట్లతో అద్భుతమైన ం1.104 నెట్ రన్ రేట్ తో అగ్రస్థానంలో పటిష్టంగా ఉంది. మిగిలిన ఆరు మ్యాచ్‌లలో మరో రెండు విజయాలు సాధిస్తే దాదాపుగా ప్లేఆఫ్ బెర్త్ ఖాయం అవుతుంది. టాప్–టూ ఫినిష్‌కు గట్టి పోటీదారుగా ఉంది.ఢిల్లీ క్యాపిటల్స్ 8 మ్యాచ్‌లలో 12 పాయింట్లతో మెరుగైన ం0.657 రన్ రేట్ తో పటిష్టంగా ఉంది. %+ు% మాదిరిగానే, మిగిలిన ఆరు



మ్యాచ్‌లలో రెండు విజయాలు సాధిస్తే అర్హత సాధించే అవకాశం ఉంది.రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఒక మ్యాచ్ ఎక్కువగా ఆడి 9 మ్యాచ్‌లలో 12 పాయింట్లుతో ఉంది. బెంగళూరు కూడా మంచి స్థితిలో ఉంది. వారి రన్ రేట్ ం0.482 పర్వాలేదు. ప్లేఆఫ్స్‌లో స్థానం సంపాదించడానికి మిగిలిన ఐదు మ్యాచ్‌లలో కనీసం రెండు విజయాలు సాధించి తమ ఫామ్‌ను కొనసాగించాలి.– పోరాడుతున్న జట్లు ఇవీ:ముంబై ఇండియన్స్ 9 మ్యాచ్‌లలో 10 పాయింట్లు సాధించి బలమైన ం0.673 రన్ రేట్ తో రేసులో గట్టిగా ఉంది. మిగిలిన ఐదు మ్యాచ్‌లలో నిలకడగా ఆడాల్సిన అవసరం ఉంది. తమ స్థానాన్ని పదిలం చేసుకోవడానికి కనీసం మూడు విజయాలను, పూర్తిగా సురక్షిత ˘ంగా ఉండటానికి లక్ష్యంగా చేసుకోవాలి.

# మార్కెట్‌ను షేక్ చేయడానికి ఆ బైకులు మళ్లీ వస్తున్నాయి..

యమహా 100 మళ్లీ భారత్‌లో విడుదల అయ్యేందుకు అనేక కారణాలు అనుకూలంగా ఉన్నాయి. 1985 నుండి 1996 వరకు ఈ బైక్ భారత రోడ్లపై రాజ్యమేలింది. దీని –స్ట్రోక్ ఇంజిన్ 11 శక్తిని ఉత్పత్తి చేసేది, ఇది అప్పటి 100 బైక్‌లలో అత్యుత్తమ పనితీరును అందించింది. కేవలం 103 కిలోల బరువు, అద్భుతమైన పవర్–టు–వెయిట్ రేషియో దీనిని యువతలో అత్యంత ప్రజాదరణ పొందిన బైక్‌గా మార్చాయి. ఈ బైక్‌లు ఇప్పటికీ సెకండ్–హ్యాండ్ మార్కెట్‌లో గొప్ప ధరలకు అమ్ముడవుతున్నాయి, ఇది దీని శాశ్వత డిమాండ్ ను చాటుతుంది. 2022లో ఎయిషిన్ చిహానా బ్రాండ్‌ను తిరిగి తీసుకొచ్చే ఆలోచనలో ఉన్నట్లు ప్రకటించడం అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపింది. రాయల్ ఎన్‌ఫీల్డ్, జావా వంటి రెట్రో బైక్‌ల విజయాన్ని దృష్టిలో ఉంచుకుంటే, రెట్రో డిజైన్‌తో నవీన



సాంకేతికతను కలిపిన మార్కెట్‌లో భారీ ఆదరణ లభించే అవకాశం ఉంది.ఇవే ముందున్న సవాళ్లుయమహా మళ్లీ విడుదల చేయడం అనేక సవాళ్లతో కూడుకున్నది. అతిపెద్ద సవాలు ఉద్గార నిబంధనలు. అసలైన టూ–స్ట్రోక్ ఇంజిన్‌ను ఉపయోగిం చింది, ఇది ప్రస్తుత నిబంధనలకు అనుగుణంగా లేదు. కాబట్టి, కొత్త ఫోర్–స్ట్రోక్ ఇంజిన్‌తో రావాల్సి ఉంటుంది, ఇది బైక్ ఒరిజినల్ సౌండ్, పనితీరును పునరా వృతం చేయడం కష్టతరం చేస్తుంది. చిహానా ప్రకారం, దీనికి కనీసం లేదా అంతకంటే ఎక్కువ సామర్థ్యం గల ఇంజిన్ అవసరం, కానీ ఇది బైక్ బరువును పెంచి, అసలైన తేలి¯కైన స్వభావాన్ని దెబ్బతీస్తుంది. అదనంగా, ఐకానిక్ ఇమేజ్‌ను కాపాడుతూనే, నవీన డిజైన్, పనితీరు, మరియు ఇంధన సామ ర్థ్యాన్ని సమతుల్యం చేయడం సవాలుగా ఉంది. యమహా ఈ బ్రాండ్‌ను సాధారణ కమ్యూటర్ బైక్‌గా కాకుండా, ప్రీమియం ఉత్పత్తిగా తిరిగి విడుదల చేయాలని భావిస్తోంది. దీనికి సుదీర్ఘ పరిశోధన అభివృద్ధి అవసరం, కాబట్టి చిహానా ప్రకారం 2026 లేదా ఆ తర్వాత మాత్రమే విడుదల సాధ్యమ వుతుంది.ఫీచర్లు, ధర ఎలా ఉండబో తున్నాయి..?కొత్త యమహా అసలైన బైక్ రెట్రో డిజైన్ లక్షణాలైన రౌండ్ హెడ్‌లైట్, కర్వ్ ఫ్యూయల్ ట్యాంక్, క్రోమ్ ఫినిష్‌ను కలిగి ఉంటుందని భావిస్తున్నారు.

# చెన్నై సూపర్ కింగ్స్ కు పెద్ద విలన్లు వీరే కోట్ల రూపాయలు కొట్టేశారు

ఐపీఎల్ 2025లో చెన్నై సూపర్ కింగ్స్ మరో దారుణ ఓటమిని చవిచూసింది. వారి సొంత గ్రౌండ్ లో జరిగిన మ్యాచ్ లో సన్‌రైజర్స్ హైదరాబాద్ చేతిలో ఓడిపోయింది. శుక్రవారం (ఏప్రిల్ 25) చెపాక్ స్టేడియంలో జరిగిన ఐపీఎల్ 2025 43వ మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ జట్టు ఈ సీజన్‌లో ఏడో ఓటమిని



చవిచూసింది. ఈ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ ఓటమి తర్వాత, చెన్నై ప్లేఆఫ్స్‌కు చేరుకోవాలనే ఆశలు సన్నగిల్లాయి. ఏదైనా అద్భుతం జరిగితేనే చెన్నై ప్లేఆఫ్స్ చేరుకుంటుంది.

చెన్నై జట్టు 9 మ్యాచ్‌ల్లో కేవలం 2 విజయాలతో 10వ స్థానంలో పాయింట్ల పట్టికలో అట్టడుగు స్థానంలో ఉంది. ప్లేఆఫ్స్ చేరాలంటే ఇప్పుడు సీఎస్కే మిగిలిన ఐదు మ్యాచ్‌లను ఎలాగైనా గెలవాలి. దీనితో పాటు, చెన్నై ఇతర జట్ల ఫలితాలపై కూడా ఆధారపడుతుంది.

ఈ సీజన్‌లో చెన్నై జట్టు ముంబై ఇండియన్స్, లక్నో సూపర్ జెయింట్స్‌పై మాత్రమే గెలిచింది.

ఇక సన్‌రైజర్స్ హైదరాబాద్ చేతిలో సీఎస్కే ఓటమిలో ముగ్గురు ప్లేయర్లు విలన్లుగా మారారు. వారి కోసం ఐపీఎల్ 2025లో సీఎస్కే కోట్ల రూపాయలు ఖర్చుచేసింది. ఆ ప్లేయర్లు ఎవరో ఇప్పుడు తెలుసుకుందాం. చెన్నై సూపర్ కింగ్స్ ప్లేయర్ సామ్ కరాన్ గత ఐపీఎల్ సీజన్‌లో పంజాబ్ కింగ్స్‌లో ఉన్నాడు. అప్పట్లో అతన్ని పంజాబ్ టీమ్ రూ.18.50 కోట్లకు దక్కించుకుంది. అయితే, ఈ సీజన్ కోసం మెగా వేలంలో చెన్నై టీమ్ అతన్ని రూ.2.4 కోట్లకు కొనుగోలు చేసింది. తొలి మ్యాచ్ నుంచే సామ్ కరాన్ కు ప్లేయింగ్ ఎలెవన్‌లో చోటుదక్కింది. కానీ, మెరుగైన ప్రదర్శన ఇవ్వకపోవడంతో బెంచ్ కు పరిమితం చేశారు. అయితే, ఇప్పుడు సన్‌రైజర్స్ మ్యాచ్ లో ప్లేయింగ్ 11లో చోటుదక్కింది. కానీ, అతను బ్యాటింగ్‌లో గానీ, బౌలింగ్‌లో గానీ రాణించలేదు. మూడవ స్థానంలో బ్యాటింగ్ చేయడానికి వచ్చాడు. కేవలం 10 బంతుల్లో 9 పరుగులు చేశాడు. బౌలింగ్ లో 2 ఓవర్లలో 25 పరుగులు ఇచ్చాడు. ఈ సీజన్‌లో ఇప్పటివరకు సామ్ కరాన్ 3 మ్యాచ్‌లు ఆడి 21 పరుగులు మాత్రమే చేశాడు.

# ఇందులో ఇన్వెస్ట్‌మెంట్ చేస్తే చేతికి కోటి రూపాయలు..



మధ్యతరగతి యువత తమ కుటుంబ భారాలన్నింటినీ వదిలించుకుని స్థిరపడటానికి కనీసం 30 సంవత్సరాలు పడుతుంది. అప్పుడే మీరు పొదుపు, పెట్టుబడుల ద్వారా భవిష్యత్తు కోసం ప్రణాళికలు వేసుకోవచ్చు. కానీ ఆ వయసులో పెట్టుబడి పెట్టడం ప్రారంభిస్తే భవిష్యత్తులో తాము కోరుకున్న మొత్తాన్ని పొందగలమా లేదా అని చాలా మంది అయోమయంలో ఉంటారు. ఒక వ్యక్తి ముప్పై సంవత్సరాల వయసులో పెట్టుబడి పెట్టడం ప్రారంభించినా, అతను రూ.1 కోటి కంటే ఎక్కువ లాభం పొందవచ్చు. కానీ దానికి సరైన ప్రణాళిక, ఓపిక అవసరం అవసమని గుర్తించుకోవాలి. చాలామంది ఆర్థిక స్వేచ్ఛ, సురక్షితమైన భవిష్యత్తును కోరుకుంటారు. కానీ దాన్ని సాధించడానికి, మన జీవితంలో సరైన దశలో పెట్టుబడి పెట్టడం చాలా ముఖ్యం. ఇందులో ఒకరు నెలకు రూ.1000 ఎలా సంపాదించవచ్చో చూద్దాం. ఆలస్యంగా పెట్టుబడి పెట్టడం ప్రారంభించినా భవిష్యత్తులో 1 కోటి రూపా యలు సంపాదించవచ్చు.అది ఎలా సాధ్యం?మీరు నెలకు రూ.1 0,000 పెట్టుబడి పెట్టారని అనుకుందాం. అతను 21 సంవత్సరాలు నిరంతరం పెట్టుబడి పెట్టాలి. వారికి వార్షిక ఆదాయం 12 శాతం. దీని తరువాత 21 సంవత్సరాల ముగింపులో రూ.1 కోటి కంటే ఎక్కువ సంపాదించవచ్చు. 30 సంవత్సరాల వయ స్సులో పెట్టుబడి పెట్టడం ప్రారంభించడం చాలా ఆలస్యమనే చెప్పాలి. ఇంకా ముందు నుంచి ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్స్ చేసుకుంటే మంచి బెనిఫిట్స్ పొందవచ్చు. నెలకు 10,000 రూపాయలు ఇన్వెస్ట్ చేస్తే 21 సంవత్సరాలలో లక్ష్యాన్ని సాధించవచ్చు. అందుకే ఆలస్యం చేయ ుకుండా వెంటనే ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్‌ను ప్రారంభించడం మంచిది.ఉత్తమ పెట్టుబడి అవకాశాన్ని అందించే ప్రాజెక్టులు:

మీరు వడ్డీ రేట్లను తనిఖీ చేసి సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ ఈక్విటీ మ్యూచువల్ ఫండ్, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, నేషనల్ పెన్షన్ స్కీమ్ వంటి ఏవైనా పథకాలలో పెట్టుబడి పెట్టవచ్చు. మొదట మీరు మీ పెట్టుబడి వయస్సు ఆధారంగా సరిగ్గా ప్లాన్ చేసుకోవాలి. ఎవరైనా 30 సంవత్సరాల వయస్సులో పెట్టుబడి పెట్టడం ప్రారంభిస్తే అది సరైన వయస్సుగా పరిగణిస్తారు. మనం వయసు పెరిగే కొద్దీ నెలకు చెల్లించాల్సిన మొత్తం కూడా పెరుగుతుంది. ఉదాహరణకు ఎవరైనా 35 సంవత్సరాల వయస్సులో ఆలస్యంగా పెట్టుబడి పెట్టడం ప్రారంభిస్తే కోటి రూపాయల ఉంటుంది.

# చెన్నై సూపర్ కింగ్స్ అవుట్ సన్‌రైజర్స్ హైదరాబాద్ ప్లేఆఫ్స్ ఆశలు సజీవం

ఐపీఎల్ 2025లో సన్‌రైజర్స్ హైదరాబాద్ వరుస ఓటములతో పాయింట్ల పట్టికలో చివరి స్థానంలో నిలిచింది. ప్లేఆఫ్స్ చేరాలంటే ఇకపై ఆడాల్సిన అన్ని మ్యాచ్ లను గెలవాల్సిందే. అలాంటి సమయంలోనే మ్యాచ్ ను గెలుచుకుని మళ్లీ విన్నింగ్ ట్రాక్ లోకి వచ్చింది ప్యాట్ కమ్మిన్స్ కెప్టెన్సీలోని సన్ రైజర్స్ హైదరాబాద్.ఈ ఐపీఎల్ సీజన్ లో ప్యాట్ కమ్మిన్స్ నేతృత్వంలోని హైదరాబాద్ జట్టు ఎనిమిది మ్యాచ్‌ల్లో ఆరు ఓడిపోయింది. దీంతో చిదంబరం స్టేడియంలో చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌ను డూ–ఆర్–డై మ్యాచ్‌గా మార్చింది. కీలకమైన ఈ మ్యాచ్ లో ధోని కెప్టెన్సీలోని చెన్నై టీమ్ ను 5 వికెట్ల తేడాతో ఓడించింది. అలాగే, ఈ గెలుపు చెన్నైలో



హైదరాబాద్ టీమ్ సాధించిన తొలి విజయం. అది కూడా సరైన సమయంలో రావడం విశేషం. ఈ గెలుపుతో ఎస్ఆర్హెచ్ ప్లేఆఫ్ రేసులో సజీవంగా ఉండగా, చెన్నై టీమ్ అవుట్ అయింది. మొదట బ్యాటింగ్ చేసిన చెన్నై సూపర్ కింగ్స్ కు మరోసారి మంచి ఆరంభం లభించలేదు. రషీద్ గోల్డెన్ డక్ గా వెనుదిరిగాడు. మొహమ్మద్ షమీ మొదటి దెబ్బ కొట్టిన తర్వాత వెంటనే సామ్ కుర్రాన్ కూడా అదే బాట పట్టాడు. 17 ఏళ్ల ఆయుష్ మాత్రే 19 బంతుల్లో 30 పరుగులకు ఔటయ్యాడు.అయితే, డెవాల్డ్ బ్రెవిస్ అద్భుతమైన ఆటతో తన అరంగేట్రాన్ని ఎప్పటికీ గుర్తుండిపోయేలా మార్చాడు. 21 ఏళ్ల యంగ్ ప్లేయర్ తరపున అరంగేట్రం చేసి 25 బంతుల్లో 42 పరుగుల సూపర్ ఇన్నింగ్స్ ఆడాడు. అతని ఇన్నింగ్స్ తో చెన్నై టీమ్ 154 పరుగులు చేసింది. హర్షల్ పటేల్ అద్భుతమైన బౌలింగ్ తో 4 వికెట్లు పడగొట్టగా, పాట్ కమ్మిన్స్, జయదేవ్ ఉనద్కట్ తలా రెండు వికెట్లు పడగొట్టారు. ఈజీ టార్గెట్ తో బరిలోకి దిగిన హైదరాబాద్ టీమ్ కు చెన్నై సూపర్ కింగ్స్ గట్టగానే పోటీనిచ్చింది.

# చేతిలో డబ్బు లేకపోయినా రైలు ప్రయాణం సాధ్యమే..

భారతీయ రైల్వేలు అత్యంత సరసమైన, సౌకర్యవంతమైన ప్రయాణ మార్గంగా ప్రజలు భావిస్తూ ఉంటారు. మీరు రైలులో ప్రయాణించాలనుకుంటే కానీ సకాలంలో డబ్బును సర్దుబాటు చేసుకోలేకపోతే ఇకపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని నిపుణులు చెబుతున్నారు. ఈ సారి ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ (ఐఆర్‌సీటీసీ) ప్రయాణికుల సౌలభ్యం కోసం 'ఈ–పే లేటర్ ' సౌకర్యాన్ని ప్రవేశపెట్టింది. దీని ద్వారా ప్రయాణికులు తక్షణ చెల్లింపు లేకుండానే తమ రైలు టిక్కెట్లను బుక్ చేసుకుని 14 రోజుల్లోపు చెల్లింపును సౌకర్యవంతంగా చేసుకోవచ్చని పేర్కొంది. డిజిటల్ ఇండియాతో పాటు నగదు రహిత ఆర్థిక వ్యవస్థను ప్రోత్సహించడానికి ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ (ఐఆర్‌సీటీసీ) ఈ సౌకర్యాన్ని




ప్రవేశపెట్టింది.

ఐఆర్‌సీటీసీ ఈ–పే లేటర్ సౌకర్యాన్ని అందించడం కోసం ఫిన్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్‌తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. దీని ద్వారా ప్రయాణీకులు క్రెడిట్/డెబిట్ కార్డ్ లేదా నెట్ బ్యాంకింగ్ అవసరం లేకుండా టిక్కెట్లు బుక్ చేసుకోవడానికి వీలు అవుతుంది. మీ దగ్గర ఒక్క రూపాయి లేకపోయినా మీరు భారతీయ రైల్వేలో ప్రయాణించవచ్చు. ఐఆర్‌సీటీసీ ఈ–పే లేటర్ అనేది ఇండియన్ రైల్వే క్యాట రింగ్ అండ్ టూరిజం కార్పొ రేషన్ వెబ్ సైట్, మొబైల్ అప్లికే షన్‌లో అందుబాటులో ఉంద నుంది. ముఖ్య ంగా రైలు టిక్కెట్ బుకింగ్ సవ ుయంలో ఎలాంటి కార్డు నంబర్‌ను నమోదు చేయాల్సిన అవసరం ఉండదు. అలాగే వారి వాలెట్ బ్యాలెన్స్‌ను రీఛార్జ్ చేయాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా తత్కాల్ టికెట్ బుక్ చేసుకునే వారికి ఐఆర్‌సీటీసీ ఈ–పే లేటర్ చాలా సౌకర్యంగా ఉంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. పలు నివేదికల ప్రకారం ఐఆర్‌సీటీసీ ద్వారా ప్రతిరోజూ 1 లక్షకు పైగా తత్కాల్ టిక్కెట్లను బుక్ చేసుకుంటున్నారు. అలాగే దేశీయ లేదా అంతర్జాతీయ ప్రయాణాలు ఇకపై ఈ–పే లేటర్ ఉపయోగించి చేసుకోవచ్చు.

# 2 బంతుల్లో 21 పరుగులు ఈ రాక్షసుడు బరిలోకి దిగితే ఊహకందని ఊచకోతే


క్రిస్ గేల్, ఏబీ డివిలియర్స్, యువరాజ్ సింగ్, గిల్‌క్రిస్ట్.. ఇలా క్రికెట్ చరిత్రలో విధ్వంసకర బ్యాటర్లు చాలానే ఉన్నారు. అయితే భారత ప్లేయర్స్ విషయానికొస్తే.. ఈ లిస్టులో ఫస్ట్ వచ్చేది వీరేంద్ర సెహ్వాగ్.. బౌలర్ ఎవరైనా.. ఓవర్ ఏదైనా.. మొదటి బంతికే సిక్స్ బాదడం సెహ్వాగ్ స్టైల్. ఇలా దూకుడైనా ఆటతో ప్రత్యర్థి బౌలర్లను భయపెడతాడు. ఇక 2000



పాకిస్తాన్ బౌలర్ రాణా నవీద్ ఉల్ హుస్సేన్‌కు చుక్కలు చూపించాడు సెహ్వాగ్. దెబ్బకు రెండు బంతుల్లో 21 పరుగులు సమర్పించుకున్నాడు. ఆ ఓవర్ ఏంటి.? ఆ మ్యాచ్ విశేషాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందామా..ఈ మ్యాచ్ సరిగ్గా 17 ఏళ్ల క్రితం జరిగింది. మార్చి 13, 2004న భారత్, పాకిస్తాన్ మధ్య ద్వైపాక్షిక సిరీస్‌లో భాగంగా వన్డే మ్యాచ్ జరిగింది. ఆ మ్యాచ్ ఇన్నింగ్స్ 11వ ఓవర్‌లో రాణా బౌలింగ్ వేశాడు. అప్పటికే ఊపు మీదున్న సెహ్వాగ్.. బౌలర్ ఎవరైనా భరతం పట్టేలా ఉన్నాడు. దీనితో ఒత్తిడికి గురైన రాణా.. మొదటి బంతికే నో బాల్ వేశాడు. దాన్ని బౌండరీగా మలిచాడు సెహ్వాగ్. రెండో బంతి కూడా నోబాల్.. మళ్లీ ఫోర్.. మూడో బంతి కూడా నో బాల్.. ఇక నాలుగో బంతి లీగల్ డెలివరీ కాగా.. ఎలాంటి పరుగు రాలేదు. మళ్లీ ఐదో బంతిని రాణా నో బాల్ విసరగా.. సెహ్వాగ్ దాన్ని బౌండరీకి తరలించాడు. ఆరు బంతి కూడా నో బాల్ విసిరితే..


పరుగులేమి రాలేదు. చివరికి రెండో లీగల్ డెలివరీ వేయగా.. ఆ బంతిని కూడా సెహ్వాగ్ బౌండరీ కొట్టాడు.

# ప్రయాణ బీమా అంటే ఏమిటి ఎలాంటి బెనిఫిట్స్ ఉంటాయి




పాఠశాలలకు సెలవులు వచ్చేశాయి. పిల్లలకు వేసవి సెలవులు వచ్చినప్పుడు ఎక్కడికైనా టూర్ వెళ్లాలని ప్లాన్ చేసుకుంటారు. చాలా మంది ఇప్పుడు తమ కుటుంబాలతో కలిసి ట్రిప్ వెళ్లాలని ప్లాన్ చేసుకుంటున్నారు. కానీ ట్రిప్‌కు వెళ్లే ముందు మీరు ట్రావెల్ ఇన్సూరెన్స్ తీసుకోవాలి. చాలా మందికి ప్రయాణ బీమా ప్రాముఖ్యత తెలియదు. కానీ ఎక్కడికైనా వెళ్లే ముందు ప్రయాణ బీమా తీసుకోవడం చాలా ముఖ్యం.ప్రయాణ బీమా అంటే ఏమిటి?ప్రయాణ బీమా తీసుకోవడం ద్వారా మీ పర్యటనలో జరిగిన నష్టాలను మీరు భర్తీ చేసుకోవచ్చు. ప్రయాణ బీమా తీసుకోవడం వల్ల మీ ప్రయాణం సురక్షితంగా ఉంటుంది. ప్రయాణ సమయంలో లగేజీ దొంగతనం, లగేజీ పోగొట్టుకోవడం లేదా వైద్యపరమైన అత్యవసర పరిస్థితులు వంటి ఏదైనా రకమైన నష్టం. ఇవన్నీ ప్రయాణ బీమా పరిధిలోకి వస్తాయి. ప్రయాణ బీమాలో అనేక రకాలు ఉన్నాయి. మీ అవసరాలకు అనుగుణంగా ప్రయాణించే ముందు మీరు ప్రయాణ బీమాను కొనుగోలు చేయవచ్చు. ప్రయాణ బీమాలో ప్రీమియంప్రయాణ బీమా కోసం మీరు ఎంత ప్రీమియం చెల్లించాలి? ఇది పూర్తిగా మీ ట్రిప్, మీరు కలిగి ఉన్న బీమా రకాన్ని బట్టి ఉంటుంది. మీ ప్రయాణం ఎంతసేపు ఉంటుంది. ఎంత మంది ప్రయాణిస్తున్నారు. ఇవన్నీ ప్రయాణ బీమా ప్రీమియంను నిర్ణయిస్తాయి.ఈ నష్టం ప్ర యాణ బీమా కింద కవర్ అవుతుందిప్రయాణ బీమా కింద మీరు ఎంత నష్టాన్ని చవిచూశారు? ఇది ఒక ప్రయాణ బీమా నుండి మరొక ప్రయాణ బీమాకు మారుతుంది. ప్రయాణ బీమాను కొనుగోలు చేసే ముందు కవర్ చేయబడిన ప్రతిదాని గురించి మీకు మంచి అవగాహన ఉండాలి. ప్రయాణ బీమా ప్రధానంగా సామాను దొంగతనం, పోగొట్టుకున్న సామాను, గాయం లేదా వైద్య అత్యవసర పరిస్థితులను కవర్ చేస్తుంది. బీమా క్లెయిమ్ ఎలా చేయాలి? మీకు దీని గురించి తెలియకపోతే, మరింత తెలుసుకోండి.బీమా క్లెయిమ్ ఎలా చేయాలి?మీ కారు ప్రమాదానికి గురైతే ముందుగా మీ బీమా కంపెనీకి తెలియజేయండి. మీరు ఈ పనిని ఆన్‌లైన్ పోర్టల్‌లు, యాప్‌లు లేదా కాల్‌ల ద్వారా కూడా చేయవచ్చు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలను బీమా ఏజెంట్‌కు అందించండి. ప్రమేయం ఉంటే చేయండి.

# పోస్ట్ ఆఫీస్‌లో ఈ ప్రత్యేక అకౌంట్ గురించి మీకు తెలుసా




**రూ.50 కూడా విత్‌డ్రా చేసుకోవచ్చు**

రిస్క్ లేకుండా చిన్న పొదుపులను డిపాజిట్ చేయడానికి, హామీ ఇచ్చే ఆదాయం కోసం పోస్ట్ ఆఫీస్‌లలో పొదుపు పథకాలు ఎన్నో ఉన్నాయి. బ్యాంకుల మాదిరిగానే పోస్టాఫీసులో కూడా పొదుపు ఖాతాను తెరవవచ్చు. సమీపంలోని ఏదైనా పోస్టాఫీసులో ఈ ఖాతాను తెరవడానికి సౌకర్యం ఉంది. ఖాతాదారుడు పోస్ట్ ఆఫీస్ పొదుపు ఖాతాపై 4 శాతం వార్షిక వడ్డీని పొందుతున్నారు. ఈ ఖాతాను ఒంటరిగా లేదా సంయుక్తంగా తెరవవచ్చు.రూ.500తో ఖాతా తెరవవచ్చు:పోస్టాఫీసు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం.. కనీసం రూ.500తో పొదుపు ఖాతాను తెరవవచ్చు. ఖాతా తెరిచేటప్పుడు నామినేషన్ వేయడం అవసరం. ఈ ఖాతాలో గరిష్ట డిపాజిట్ పరిమితి లేదు. ఈ ఖాతాపై వడ్డీని ప్రతి నెల 10వ తేదీ వరకు, నెల చివరి తేదీ వరకు ఖాతాలో ఉన్న బ్యాలెన్స్ ఆధారంగా లెక్కిస్తారు. వడ్డీ రేటు ప్రతి ఆర్థిక సంవత్సరం చివరిలో చెల్లింపు ఉంటుంది. వడ్డీ రేట్లను ఆర్థిక మంత్రిత్వ శాఖ నిర్ణయిస్తుంది. మీరు ఖాతాను మూసివేస్తే మీరు ఖాతాను మూసివేస్తున్న మునుపటి నెలలో మీ ఖాతాలోని బ్యాలెన్స్‌పై వడ్డీ చెల్లింపును పొందుతారు. ఆదాయపు పన్ను చట్టం 80%టూా% ప్రకారం.. ఒక ఆర్థిక సంవత్సరంలో పొదుపు ఖాతాపై రూ. 10,000 వరకు వడ్డీ పన్ను రహితంగా ఉంటుంది.

మీరు రూ.50 విత్‌డ్రా చేసుకోవచ్చు:పోస్టాఫీసు పొదుపు ఖాతాలో కనీసం రూ. 500 జమ చేయవచ్చు. ఈ ఖాతా రూ. 10 గుణిజాలలో ఉండాలి. ఈ ఖాతా ప్రత్యేకత ఏమిటంటే మీరు దీని నుండి కనీసం రూ. 50 విత్‌డ్రా చేసుకోవచ్చు. అయితే, మీ ఖాతాలో రూ. 500 కంటే తక్కువ ఉంటే మీరు విత్‌డ్రా చేసుకోలేరని గుర్తుంచుకోండి.

# ముఖేష్ అంబానీ చిన్న కొడుకు అనంత అంబానీకి కీలక బాధ్యతలు

రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ చైర్మన్ ముఖేష్ అంబానీ 2022 లోనే కంపెనీలోని వివిధ వ్యాపారాల బాధ్యతను తన ముగ్గురు పిల్లలకు విభజించారు. కుమార్తె ఇషా అంబానీకి రిటైల్ బాధ్యత, పెద్ద కుమారుడు ఆకాష్ అంబానీకి టెలికాం బాధ్యత, చిన్న కుమారుడు అనంత్ అంబానీకి ఇంధన రంగ బాధ్యత అప్పగించారు. కానీ ఇటీవల ముఖేష్ అంబానీ తన చిన్న కొడుకుకు కొత్త బాధ్యతను అప్పగించారు.అనంత అంబానీకి కొత్త బాధ్యత:ఇప్పుడు ఆ కంపెనీ మరో పెద్ద అడుగు వేసింది. రిలయన్స్ ఇండస్ట్రీస్ డైరెక్టర్ల బోర్డు మే 1, 2025 నుండి ఐదు సంవత్సరాల కాలానికి అనంత్ అంబానీని కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా నియవి ుంచడానికి ఆమోదం తెలిపింది. ఇప్పటివరకు ఆయన కంపెనీతో నాన్–ఎగ్జిక్యూటివ్ డైరెక్ట ర్‌గా అనుబంధంగా ఉన్నారు. అనంత్ అంబానీ మార్చి 2020 నుండి జియో ప్లాట్‌ఫామ్ లిమిటెడ్ బోర్డులో ఉన్నారు. మే 2022 నుండి ఆయన రిలయన్స్



రిటైల్ వెంచర్స్ లిమిటెడ్ బోర్డుకు కూడా తోడ్పడటం ప్రారంభించారు. దీనితో పాటు అతను జూన్ 2021 నుండి రిలయన్స్ న్యూ ఎనర్జీ లిమి టెడ్, రిలయన్స్ న్యూ సోలార్ ఎనర్జీ లిమిటెడ్ బోర్డులో కూడా ఉన్నాడు. సెప్టెంబర్ 2022 నుండి అతను గ్రూప్ దాతృత్వ విభాగమైన రిలయన్స్ ఫౌండేషన్ బోర్డులో కూడా ఉన్నాడు. బ్రౌన్ విశ్వవిద్యాలయం నుండి పట్టభద్రుడైన అనంత్, కంపెనీలోని అనేక కీలక రంగాలలో నాయకత్వ అనుభ వాన్ని పొందాడు.ఈ నిర్ణయం అంబానీ కుటుంబం వారసత్వ ప్రణాళికలో భాగం. దీని కింద వ్యూహాత్మక బాధ్యతలను అప్పగిస్తున్నారు.

# కోలోవోయిన శ్రీనిధి శెట్టి



కర్ణాటకకు చెందిన నటి శ్రీనిధి శెట్టి. 2018లో విడుదలైన కెజిఎఫ్సి నిమా ద్వారా హీరోయిన్‌గా పరిచయమయ్యారు. ఈ సినిమా విమర్శకుల ప్రశంసలు అందుకోవడంతో పాటు భారీ కలెక్షన్లు కూడా సాధించింది. ధనిక కుటుంబానికి చెందిన అమ్మాయి పాత్రలో నటించి తన నటనా ప్రతిభను చూపించారు. ఈ సినిమాలో యష్, శ్రీనిధి శెట్టిల కెమిస్ట్రీ ప్రేక్షకులను ఆకట్టుకుంది. కెజిఎఫ్ చాప్టర్ 2లో వీళ్లిద్దరు మళ్ళీ కలిసి నటించారు. ఈ సినిమా కూడా వసూళ్ల పరంగా, విమర్శకుల ప్రశంసలు పొందింది. ఈ సినిమా తర్వాత, 'కోబ్రా' సినిమా ద్వారా తమిళంలో పరిచయమయ్యారు శ్రీనిధి శెట్టి. . విక్రమ్‌కు జంటగా నటించారు. ఈ సినిమా పెద్దగా ప్రభావం చూపలేదు. అయినప్పటికీ ఆమెకు ఆదరణ తగ్గలేదు. ప్రస్తుతం తెలుగులో హిట్: ది థర్డ్ కేస్ సినిమాలో నానికి జంటగా నటిస్తున్నారు. ఈ సినిమా మే 1న విడుదల కానుంది. అలాగే తెలుసు కథా అనే సినిమాలో కూడా నటిస్తున్నారు. కిచ్చా 47 సినిమాలో కూడా నటిస్తున్నారు. నాని సినిమా ప్రమోషన్ ఈవెంట్స్‌లో పాల్గొంటున్నారు. ఈ ఈవెంట్‌లో శ్రీనిధి శెట్టి మాట్లాడిన మాటలు చాలా మంది దృష్టిని ఆకర్షించాయి. రామాయణం' సినిమాలో తాను నటించలేకపోవడానికి యష్ కారణమని చెప్పారు. 'రామాయణం' సినిమాలో సీత పాత్ర కోసం జరిగిన ఆడిషన్‌లో శ్రీనిధి కూడా పాల్గొన్నారట. ఈ ఆడిషన్‌లో తన నటన నిర్మాతలకు నచ్చిందట. కానీ, కెజిఎఫ్ సినిమాలో హీరోగా నటించిన యష్ 'రామాయణం' సినిమాలో రావణుడిగా నటిస్తున్నారు.

# అల్లు అర్జున్ సినిమాలో హాలీవుడ్ స్టార్ హీరో, అట్లీ ఏం చేయబోతున్నాడు

అల్లు అర్జున్ సినిమాను అట్లీ ఏం చేస్తాడా అని ఫ్యాన్స్ లో కాస్త భయం ఉంది. రాజమౌళిని మించిపోవాలని, హాలీవుడ్ రేంజ్ కు వెళ్లిపోవాలని చూస్తున్నాడు అట్లీ. అందుకు తగ్గట్టు ఏర్పాట్లు కూడా చేసుకుంటున్నాడు. బన్నీ సినిమాకు సబంధించి అంతా గ్రాండ్ గా ఉండేలా ప్లాన్ చేస్తున్నాడు అట్లీ, హీరోయిన్లు, ఇతర నటీనటులు, యాక్షన్ సీక్వెన్స్ లు, అంతా అంతకు మించి ఉంటుందట. ఈక్రమంలో ఈ సినిమాలో హాలీవుడ్ స్టార్స్ ను కూడా తీసుకునే ప్రయత్నం చేస్తున్నాడు.అల్లు అర్జున్ తో అట్లీ సినిమా అనౌన్స్ అయిన రోజు నుంచి హడావిడి మొదలయ్యింది. ఈసినిమాకు సబంధించి రకరకాల వార్తలు వైరల్ అవుతూ వస్తున్నాయి. మరీ ముఖ్యంగా ఈమూవీతో అట్లీ హాలీవుడ్ రేంజ్ కు వెళ్ళిపోవాలని ప్లాన్ తో ఉన్నాడు. అందుకే సాహసం చేసి 800 కోట్ల బడ్జెట్ తో భారీ స్థాయిలో ఈసినిమాను తెరెక్కిస్తున్నట్టు




తెలుస్తోంది. యాక్షన్ అడ్వెంచర్ మూవీగా ఈసినిమా రూపొందుతోంది. బన్నీ బర్త్ డే సందర్భంగా రిలీజ్ చేసిన వీడియో చూస్తే ఈ విషయం అర్థం అవుతుంది. ఈ సినిమా ఎంత భారీగా ఉండబోతుందో స్పెషల్ వీడియోతో చెప్పకనే చెప్పారు. హాలీవుడ్ రేంజ్ లో ఈమూవీని నిర్మించడానికి ప్లాన్ చేస్తున్నట్టు ఈ వీడియో చూస్తే అర్థం అవుతుంది. అయితే ఈ విషయంలో ఫ్యాన్స్ సంతోషంగానే ఉన్నా.. ఓ పక్క అట్లీని ఇంతలా నమ్మి.. అనవసరంగా రిస్క్ చేస్తున్నాడా అని ఆందోళన కూడా ఉంది అభిమానుల్లో. అసలు ఇంతకీ ఇది తెలుగు సినిమానేనా అని సందేహం కూడా వస్తుంది ఆడియన్స్ కు. మరి అట్లీ ఈసినిమాను ఏంచేస్తాడో చూడాలి.

అల్లు అర్జున్ అట్లీ సినిమాలో హాలీవుడ్ నటుడు విల్ స్మిత్ఇక ఈసినిమాకు సబంధించి అంచనాలు ఎప్పటికప్పుడు పెరుగుతూనే ఉన్నాయి. రోజుకో వార్త ఈ మూవీ నుంచి వినిపిస్తుంది. హీరోయిన్ల బయటకు వస్తుంది.

## రాత్రికి రాత్రే స్టార్ హీరో మూవీ నుంచి ఐశ్వర్యారాయ్ అవుట్, షూటింగ్ లో అంత పెద్ద గొడవ జరిగిందా



ఆ సినిమా 'చల్తే చల్తే'. అజీజ్ మీర్జా దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో షారుఖ్ ఖాన్, రాణీ ముఖర్జీ ప్రధాన పాత్రలు పోషించారు. ఈ సినిమాలో మొదట ఐశ్వర్య రాయ్‌ను ఎంపిక చేశారని చాలా తక్కువ మందికి తెలుసు. ఆమె షూటింగ్ కూడా మొదలుపెట్టారు. కానీ మొదటి రోజు షూటింగ్ తర్వాత ఆమెను తీసేశారు.ఇప్పుడు దర్శక నిర్మాత అజీజ్ మీర్జా 'చల్తే చల్తే' నుంచి ఐశ్వర్యను తొలగించడానికి గల కారణాన్ని వెల్లడించారు. రేడియో నాషాతో మాట్లాడుతూ, "మేము ఆమెతో (ఐశ్వర్య) 'ప్రేమ్ నగరియా' పాటను మాత్రమే చిత్రీకరించాం. ఒక్క రోజు షూటింగ్ మాత్రమే." అయితే, ఆ తర్వాత ఐశ్వర్య స్థానంలో రాణీ ముఖర్జీని తీసుకున్నారు.ఐశ్వర్యను ఎందుకు తీసేశారని అజీజ్ మీర్జాను అడిగినప్పుడు, ఆయన సరైన సమాధానం చెప్పలేదు. "నాకు తెలియదు... ఇది దురదృష్టకరమైన రంగం..." అని ఆయన అన్నారు. ఆ తర్వాత ఆయన ఆగిపోయారు. మళ్ళీ అడిగినప్పుడు, ఆయన ఐశ్వర్య, సల్మాన్ ఖాన్ సంబంధం గురించి ప్రస్తావించారు. సల్మాన్ 'చల్తే చల్తే' సెట్‌లో గొడవ చేశాడని, దాని వల్ల ఐశ్వర్యను తీసేశారని ప్రచారం జరిగింది.

ఐశ్వర్యను తొలగించాలనే నిర్ణయం అందరూ కలిసి తీసుకున్నదని అజీజ్ మీర్జా చెప్పారు. "నిర్మాతగా నా చేతులు కట్టుకుని ఉన్నాయి. నేను ఒక్కడినే నిర్మాత కాదు. ఇది 10-11 మంది కలిసి తీసుకున్న నిర్ణయం. ఐశ్వర్య చాలా ప్రొఫెషనల్. కానీ మేము ఈ విషయంలో కాస్త బాధపడ్డాం." అని ఆయన అన్నారు.ఈ ఇంటర్వ్యూలోనే 'చల్తే చల్తే'లో జూహీ చావ్లాను ఎందుకు తీసుకోలేదని కూడా అజీజ్ మీర్జాను అడిగారు. ఆయన నిర్మాతల్లో ఒకరు కాబట్టి, "ప్రేక్షకులు వేరే హీరోయిన్‌ను చూడాలనుకుంటున్నారని నాకు అనిపించింది.

# బంపర్ ఆఫర్ కొట్టేసిన ప్రేమలు బ్యూటీ.. 'ఎన్టీఆర్ నీల్' సినిమాలో ఛాన్స్

మలయాళీ ముద్దుగుమ్మ 'మమిత బైజు' గురించి తెలుగు ప్రేక్షకులకు కొత్తగా పరిచయం అక్కర్లేదు. గత కొంతకాలంగా మలయాళం సినిమాలు తెలుగు బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని అందుకుంటున్నాయి. ఈ క్రమంలోనే నసీన్, మమితా కలిసి నటించిన "ప్రేమలు" చిత్రం యూత్ కి బాగా కనెక్ట్ అయ్యి మంచి హిట్ కొట్టింది. దీంతో చేసింది ఒక్క సినిమానే అయిన ఓవర్ నైట్ లో స్టార్ హీరోయిన్ గా మారిపోయింది ఈ భామ. అయితే ఈ హీరోయిన్ గురించి ఇప్పుడు ఓ వార్త సినీ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది.





యంగ్ టైగర్ ఎన్టీఆర్ ప్రస్తుతం ఫుల్ జోష్ లో దూసుకుపోతున్నారు. గత ఏడాది ఎన్టీఆర్ 'దేవర' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చి భారీ హిట్ తన ఖాతాలో వేసుకున్నారు. ప్రస్తుతం ఎన్టీఆర్ - ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో సినిమా తెరకెక్కుతుంది. మైత్రి మూవీ మేకర్స్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్న ఈ సినిమాను 2026 చివర్లో విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తోంది. గత ఏడాదిలో సినిమా పూజా కార్యక్రమాలు జరగగా.. గత నెలలోనే సినిమా షూటింగ్ ప్రారంభించారు. రీసెంట్ గానే ఎన్టీఆర్ కూడా ఈ మూవీ షూటింగ్ లో పాల్గొన్నారు. దీంతో ఈ సినిమా కూడా కేజీఎఫ్, సలార్ సినిమాల కంటే కూడా భారీ హిట్ అవుతుందని అంచనా వేస్తున్నారు.

ఇప్పుడు ఈ సినిమాలోనే మమిత ఛాన్స్ కొట్టేసిందని సోషల్ మీడియా కోడై కూస్తుంది. మూవీలో ఓ కీలక పాత్ర కోసం మమితను తీసుకున్నారని టాక్ నడుస్తోంది. దీంతో ప్రశాంత్ నీల్ – తారక్ ప్రాజెక్టులో మమిత నటించడం అంటే పెద్ద ఆఫర్ ఏ అని.. ఆమె ఫ్యాన్స్ తెగ మురిసిపోతున్నారు. అయితే దీని గురించి అధికారికంగా ఎలాంటి అనౌన్స్ మెంట్ రాకపోయినప్పటికీ.. త్వరలోనే రావొచ్చు అని భావిస్తున్నారు. ప్రస్తుతం మమిత దళపతి విజయ్ నటిస్తున్న జన నాయగన్ సినిమాలో నటిస్తోంది. అలానే పలు సినిమాల్లో సైతం నటిస్తూ బిజీగా ఉంది ఈ ముద్దుగుమ్మ.ఇక ఈ సినిమా కోసమే దాదాపు ఐదు నెలల్లోనే ఎన్టీఆర్ సుమారుగా 18 కేజీల బరువు తగ్గారని అంటున్నారు. రోజుకు మూడు గంటల పాటు వర్కౌట్ చేసి, ఫ్యాట్ ఎంకరేజ్ చేయకుండా హై ప్రోటీన్స్ తో ఎన్టీఆర్ డైట్ ను పాటించారని చెబుతున్నారు. దీంతో ఎన్టీఆర్ బాగా బరువు తగ్గి పోయారని తెలిపారు.

# 13 ఏళ్లలో 3 ఫ్లాపులు మాత్రమే, ఈ స్టార్ కూతురు బాక్సాఫీస్ హిట్ మెషీన్.. తెలుగులో ఒకే ఒక్క మూవీతో సంచలనం

మేము మాట్లాడుతున్న స్టార్ కూతురు చాలా మంది సూపర్‌స్టార్‌లను మించిపోయింది. ఈ స్టార్ కూతురు చిత్రనిర్మాతల మొదటి ఎంపికలలో ఒకరు. హీరో లేకుండానే సినిమాను హిట్ చేయగల సత్తా ఉంది. ఈ నటి ప్రముఖ చిత్రనిర్మాత కుమార్తె, దిగ్గజ నటుడి కోడలు, నేటి తరం యొక్క అత్యంత ప్రజాదరణ పొందిన స్టార్ భార్య.మేము ఎవరి గురించి మాట్లాడుతున్నామో మీరు అర్థం చేసుకున్నారు. అవును, ఈ స్టార్ కూతురు మరెవరో కాదు ఆలియా భట్. ఆలియా మహేష్ భట్ కుమార్తె, దివంగత ఋషి కపూర్ కోడలు మరియు సూపర్‌స్టార్ రణ్‌బీర్ కపూర్ భార్య. ఆలియా 2012 నుండి సినిమాల్లో నటిస్తోంది. తన మొదటి సినిమా నుండే ప్రజలకు ఇష్టమైన నటి.2012లో ఆలియా భట్ 'స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్'తో బాలీవుడ్‌లో అరంగేట్రం చేసింది, ఇది బాక్సాఫీస్ వద్ద 70 కోట్ల రూపాయలు వసూలు చేసి సెమీ హిట్‌గా నిలిచింది. 2014లో ఆమె 'హైవే', '2 స్టేట్స్' మరియు 'హంప్టీ శర్మ కి దుల్హనియా' చిత్రాలలో నటించింది. ఈ మూడు చిత్రాలు వరుసగా 30.61 కోట్లు, 102.13 కోట్లు మరియు 76.81 కోట్ల రూపాయలు వసూలు చేశాయి.

2015 ఆలియా భట్‌కు దురదృష్టకరమైన సంవత్సరం, ఆమెకు



తన కెరీర్‌లో మొదటి ఫ్లాప్ 'షాందార్' వచ్చింది, ఇది కేవలం 43.13 కోట్ల రూపాయలు వసూలు చేసింది. 2016లో ఆలియా 'కపూర్ అండ్ సన్స్', 'ఉడ్తా పంజాబ్' మరియు 'డియర్ జిందగీ' చిత్రాలలో నటించింది. ఈ మూడు చిత్రాలు బాక్సాఫీస్ వద్ద వరుసగా 73.29 కోట్లు, 60.33 కోట్లు మరియు 68.19 కోట్ల రూపాయలు వసూలు చేశాయి.

2017లో ఆలియా భట్ 'బద్రీనాథ్ కి దుల్హనియా'లో నటించింది, ఇది 116.68 కోట్ల రూపాయలు వసూలు చేసింది. 2018లో ఆమె 123.84 కోట్ల రూపాయలు వసూలు చేసిన 'రాజీ'లో నటించింది. 2019లో ఆలియా భట్ రెండు చిత్రాలలో నటించింది. 'గల్లీ బాయ్' 140.25 కోట్ల రూపాయలు వసూలు చేసి హిట్‌గా నిలిచింది, 'కలంక్' 80.35 కోట్ల రూపాయలు వసూలు చేసి డిజాస్టర్ మరియు ఆలియా కెరీర్‌లో రెండవ ఫ్లాప్‌గా నిలిచింది.2022 ఆలియా భట్‌కు అత్యంత అదృష్టవంతమైన సంవత్సరం. ఆమె 'గంగూబాయి కాఠియావాడి' 129.10 కోట్ల రూపాయలు వసూలు చేసి హిట్‌గా నిలిచింది. 'బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది, దీని హిందీ వెర్షన్ మాత్రమే 274.31 కోట్ల రూపాయలు వసూలు చేసింది.అలియా భట్ తెలుగులో నటించిన ఒకే ఒక్క చిత్రం ఆర్ఆర్ఆర్. ఇండియా బాక్సాఫీస్ దద్దరిల్లే విజయాన్ని ఈ చిత్రం సొంతం చేసుకుంది. 'బ్రహ్మాస్త్ర పార్ట్ 1: శివ' 257.44 కోట్ల రూపాయలు వసూలు చేసింది.ఆలియా భట్ 2023లో 'రాకీ ఔర్ రాణీ కి ప్రేమ్ కహానీ'లో నటించింది, ఇది హిట్‌గా నిలిచింది. ఈ చిత్రం 153.60 కోట్ల రూపాయలు వసూలు చేసింది. 2024లో ఆలియా 'జిగరా' డిజాస్టర్‌గా నిలిచింది. ఇది ఆలియాకు ఇప్పటివరకు మూడవ ఫ్లాప్, ఇది 30.69 కోట్ల రూపాయలు వసూలు చేసింది.

## ఆ సినిమా వదులుకున్నందుకు ఇప్పటికీ బాధపడుతున్న చిరంజీవి




మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం వశిష్ట దర్శకత్వంలో విశ్వంభర సినిమా చేస్తున్నారు. త్రిష కథానాయిక. యూవీ క్రియేషన్స్ బ్యానరుపై దాదాపు రూ.250 కోట్ల భారీ బడ్జెట్ తో ఈ సినిమా నిర్మిస్తున్నారు. గ్రాఫిక్స్ నాణ్యంగా లేవనే ఉద్దేశంతో విడుదల ఆలస్యమవుతోంది. గ్రాఫిక్స్ పై తీవ్రస్థాయిలో విమర్శలు వచ్చాయి. దీని తర్వాత అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఓ సినిమా చేయబోతున్నారు. వచ్చే ఏడాది సంక్రాంతికి దీన్ని విడుదల చేయాలని యోచిస్తున్నారు. ఇంకా షూటింగ్ ప్రారంభం కాలేదు. రెండురోజుల క్రితమే విజయవాడలో మంత్రి నారాయణ కూతురు రచించిన మైండ్ సెట్ షిఫ్ట్ పుస్తకావిష్కరణలో పాల్గొని చంద్రబాబును కొనియాడారు.ఈ సినిమా కథ ముందుగా చిరు దగ్గరకే వచ్చిందిసినీ పరిశ్రమలో ఒక హీరోను దృష్టిలో ఉంచుకొని రచయితలు, దర్శకులు కథలు రాసుకుంటారు. తీరా హీరో దగ్గరకు వెళ్లిన తర్వాత ఆయనకు నచ్చకపోవచ్చు. లేదంటే డేట్లు ఖాళీ లేకపోవడం, మరికొన్ని ఇతర కారణాలవల్ల సినిమా చేయడం కుదరదు. దీంతో వేరే హీరోకు కథ వినిపిస్తారు. ఆ హీరోకు నచ్చిన వెంటనే సినిమా పట్టాలెక్కుతుంది. ఈ కోవలోనే కోడి రామకృష్ణ దర్శకత్వంలో భార్గవ్ ఆర్ట్స్ పతాకంపై ఎస్.గోపాల్ రెడ్డి నిర్మించిన మంగమ్మగారి మనవడు సినిమా ఎంత సంచలన విజయాన్ని సాధించిందో మనందరికీ తెలిసిందే. బాలకృష్ణ ఈ సినిమాతో స్టార్ హీరోగా ఒక్కసారిగా దూసుకుపోయారు. అయితే దర్శకుడు, నిర్మాత ముందుగా ఈ కథను చిరంజీవికి వినిపించారు.చిరంజీవికి కథ నచ్చకపోవడంతో తిరస్కరించారు.

# పెళ్లి పత్రిక పై మహేష్ బాబు ఫోటో హద్దులు దాటిన అభిమానం





ఈమధ్య అభిమానులు చేసే పనులు అంతుపట్టకుండా ఉన్నాయి. తమ ఫేవరేట్ స్టార్ కోసం ఏదో ఒకటి వెరైటీగా చేయాలన్న ఆరాటంలో వింత వింతగా చేస్తున్నారు ఫ్యాన్స్. అయితే కొంత మంది మాత్రమే ఇలా ఆలోచిస్తున్నారు. డైహార్ట్ ఫ్యాన్స్ అయితే పచ్చబొట్టు పొడిపించుకోవడం, ఫ్యాషన్ ఫాలో అవ్వడం, పాదయాత్రలు చేయడం, విగ్రహాలు పెట్టి గుడి కట్టి పూజించడంలాంటివి చేస్తుంటారు. ఇప్పటికే రజినీకాంత్, సోనూసూద్, ఖుష్బు, నమిత, ఇలా స్టార్స్ చాలామందికి గుడి కట్టి పూజించడం చూశాం.అంతే కాదు రామ్ చరణ్ అభిమాని అయితే తన పంట పొలంలో చరణ్ ముఖం ఆకారంలో వరి పంట పండించి ఆ ధాన్యాన్ని చరణ్ కు ఇచ్చాడు. ఆఫోటోకు ఫ్రేమ్ చేయించడంతో పాటు ఆ పండించిన వడ్లతో కూడా రామ్ చరణ్ ఫోటో వచ్చేలా డిజైన్ చేయించి పెట్టాడు. ఇలా తమ అభిమానాన్ని రకరకాల రూపాల్లో చూపించుకుంటుంటారు ఫ్యాన్స్. ఇక తాజాగా ఓ అభిమాని అయితే ఏకంగా తన పెళ్లి పత్రికపై మహేష్ బాబు ఫోటో వేయించి షాక్ ఇచ్చాడు.కర్నూలు లో ఒక మహేష్ బాబు అభిమాని తన పెళ్లి శుభలేఖ పై మహేష్ బాబు ఫోటోని ముద్రించాడు. దానికి సంబంధించిన ఫోటో ని సోషల్ మీడియా లో అప్లోడ్ చేయగా అది ప్రస్తుతం వైరల్ అయ్యింది. జీవితంలో అతి ముఖ్యమైన సందర్భాలలో ఒకటైన పెళ్లి వేడుకలో అభిమాన హీరో ఫోటో వేసుకోవడం గతంలో కూడా కొంత మంది చేశారు. ఇక ఈ జాబితాలో మహేష్ కూడా చేశారు. అయితే ఈ విషయంలో రకరకాల కామెంట్లు వస్తున్నాయి. ఇదేం పైత్యం అతని కొందరు అంటుంటే.. అభిమానం అంటే ఇలా ఉండాలి అని కొంత మంది కామెంట్స్ చేస్తున్నారు. అయితే ఒక పెళ్లి పత్రిక మాత్రం ఫిబ్రవరిలో జరిగిన పెళ్లికి సబంధించింది. ప్రస్తుతం వైరల్ అవుతోంది. ప్రస్తుతం మహేష్ బాబు రాజమౌళి సినిమాతో ఫుల్ బిజీగా ఉన్నాడు.

## అమ్మ బాబోయ్.. పవన్ కళ్యాణ్ ఆ మూవీ రెమ్యూనరేషన్ 170 కోట్లా




ఏపీ డిప్యూటీ సీఎం, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఓ వైపు రాజకీయాలు, మరోవైపు సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నారు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తున్న చిత్రాల్లో 'ఉస్తాద్ భగత్ సింగ్', 'హరిహర వీరమల్లు' ఉన్నాయి. ఎలక్షన్స్ లోపు ఆ సినిమాలు కంప్లీట్ కాకపోవడం.. ఆ తర్వాత కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం చకచకా జరిగిపోయాయి. అయితే ఇప్పుడు రాజకీయాల్లో తలమునకలై ఉండటంతో .. ఆ మూవీస్ రిలీజ్ లేట్ అవుతూ వస్తుంది.అయితే రీసెంట్ గానే 'హరిహర వీరమల్లు' సినిమాలకు సంబంధించి షూటింగ్ లో పాల్గొన్నారు. అయితే మధ్యలో పవన్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ కి సింగపూర్ లో అగ్నిప్రమాదం జరగడంతో హుటాహుటిన అక్కడికి బయలుదేరి వెళ్ళడం.. రెండు రోజులు అక్కడే ఉండడం.. ఇండియాకి తిరిగి రావడం జరిగింది. దీంతో ఆ చిత్రాల షూటింగ్ కి బ్రేక్ పడింది. అయితే మళ్లీ త్వరలోనే షూటింగ్ లో పాల్గొంటారని సమాచారం.ఇక ఈ రెండు సినిమాల సంగతి పక్కన పడితే గబ్బర్ సింగ్‌తో ఇండస్ట్రీ హిట్ కొట్టిన పవన్ కళ్యాణ్, హరీష్ శంకర్ కాంబోలో మళ్లీ ఒక సినిమా అనౌన్స్ చేశారు. పవన్ కళ్యాణ్ సరసన శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తుండగా.. రాక్ స్టార్ దేవిశ్రీప్రసాద్ ఈ చిత్రానికి సంగీతాన్ని అందిస్తున్నారు.

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656